నవతెలంగాణ
వరంగల్, హనుమకొండ, జనగామ
మహబూబాబాద్, ములుగు, భూపాలపల్లి
శుక్రవారం 18 ఆగస్టు 2023 1

గ్రంథాలయంలో సౌకర్యాలు విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-కాజీపేట

గ్రంథాలయంలో ఉన్న సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని జాతీయ సాంకేతిక విద్యాలయం నిట్ వరంగల్ డైరెక్టర్ బిధ్యధర్ సబుధి అన్నారు. జాతీయ సాంకేతిక విద్యాలయం నిట్ వరంగల్ సెంట్రల్ లైబ్రరీ ఆధ్వర్యంలో రీసెర్చ్ ఎథిక్స్ అండ్ లైబ్రరీ రిసోర్సెస్ అనే అంశంపై ఒక రోజు వర్క్ షాప్ కార్యక్రమాన్ని శుక్రవారం బోస్ సెమినార్ హాల్ నందు నిర్వహించగా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నిట్ డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యాధర్ సుబుధి హాజరై ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రీసెర్చ్ ఎథిక్స్ అండ్ లైబ్రరీ రిసోర్స్ అంశంపై గ్రంథాలయ సంస్థ వర్క్ షాప్ నిర్వహించడం అభినందనీయం అన్నారు. గ్రంథాలయంలోని సౌకర్యాలను విద్యార్థులు, రీసెర్చ్ స్కాలర్లు సద్వినియోగం చేసుకోవాలన్నారు.విద్యార్థులు సమాజానికి సంబంధించిన సమస్యలను పరిశోధించి పరిష్కరించాలన్నారు.ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ కె. ఆనంద్ కిషోర్, డాక్టర్ వీరజనేయులు, ఈరన్న, బాలకష్ణ తదితరులు పాల్గొన్నారు.

రైల్వే కార్మికులకు బహుమతుల పంపిణీ

నవతెలంగాణ-కాజీపేట

సౌత్ సెంట్రల్ రైల్వే కాజీపేట జనరల్ ఇన్స్టిట్యూట్ కమిటి అధ్వర్యంలో శుక్రవారం ఎలక్ట్రికల్ లోకో షెడ్, డీజిల్ లోకో షెడ్ కార్మికులకు బహుమతులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఇన్స్టిట్యూట్ సెక్రటరీ దేవులపల్లి రాఘవేందర్ మాటాడుతూ ప్రతి సంవత్సరం ఇనిస్టిట్యూట్ ఆధ్వర్యంలో ఇనిస్ట్యూట్ సభ్యులందరికీ ప్రతి సంవత్సరం బహుమతులు అందించడం జరుగుతుందని, కాజీపేట ఎలక్ట్రికల్ లోకో షెడ్, డిజిల్ లోకో షెడ్ కార్మికులకు బహుమతుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎలక్ట్రికల్ లోకోషెడ్ సీనియర్ డిఈఈ ప్రశాంత్ కష్ణ సాయి, డీజిల్ లోకో షెడ్ ఎడిఎంఈ భాను ప్రసాద్, రాజశేఖర్ హాజరై బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ జోనల్ అధ్యక్షుడు కాలువ శ్రీనివాస్, ఇనిస్టిట్యూట్ జాయింట్ సెక్రటరీ రాజయ్య, ట్రెజరర్ రాజేశ్వరరావు, మాధవరావు, ప్రశాంత్ కుమార్, ప్రవీణ్, ప్రశాంత్, రవికిరణ్, మహేష్, ప్రవీణ్, సాయి రాజ్, పాక వేదప్రకాష్, సదానందం, తదితరులు పాల్గొన్నారు.

జనగామ బీఆర్ఎస్‌లో రోజుకో మలుపు

ఎత్తులు 'పల్లా' పైఎత్తులు..

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి వరంగల్‌జిల్లా జనగామ నియోజకవర్గ బిఆర్ఎస్‌లో రాజకీయం రోజుకో మలుపు తిరుగుతుంది. సిట్టింగ్ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డికి ఇప్పటి వరకు ప్రత్యామ్నాయంగా పార్టీ టికెట్‌కు తీవ్రంగా ప్రయత్నించిన స్థానిక సంస్థల ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డికి రైతుబంధు రాష్ట్ర అధ్యక్షులు పల్లా రాజేశ్వర్‌రెడ్డి షాకిచ్చారు. వచ్చే శాసనసభ ఎన్నికల్లో 'పోచంపల్లికే పార్టీ టికెట్ అన్న ప్రచారాన్ని చేధిస్తూ చివరి నిమిషంలో 'పల్లా' వేసిన ఎత్తులకు సిట్టింగ్ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డిలు అయోమయంలో పడిపోయారు. గత రెండ్రోజులుగా జనగామ నియోజకవర్గంలో జరిగిన పరిణామాలు బిఆర్ఎస్ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగామారాయి. 'పల్లా' వ్యూహాత్మకంగా 46 మంది ప్రజాప్రతినిధులను ప్రగతిభవన్‌లో సీఎంను కలిసేలా ప్లాన్ చేశారు. ఇది తెలిసి 'ముత్తిరెడ్డి' హైద్రాబాద్‌లో వారిని కలిసినా ప్రయోజనం లేకపోయింది. అక్కడున్నవారంతా తనతోవున్నవాళ్లే వుండడంతో 'ముత్తిరెడ్డి'కి మైండ్ బ్లాంక్‌అయ్యింది. ఇదిలావుంటే 'ముత్తిరెడ్డి' సైతం తనవర్గాన్ని తనకు మద్దతుగా ప్రగతిభవన్‌కు తీసుకువెళ్లే ప్రయత్నం చేస్తున్నారు. ఇదిలావుంటే ఇటీవలి వరకు బిఆర్ఎస్ టికెట్‌కు తీవ్రంగా ప్రయత్నించిన 'పోచంపల్లి'కి ఈ ఎత్తులు, పైఎత్తులతో అయోమయంలో పడ్డారు. జనగామ బిఆర్ఎస్‌లో జరుగుతున్న పరిణామాలు ఆసక్తికరంగా మారాయి.

జనగామ నియోజకవర్గ బిఆర్ఎస్‌లో రాజకీయాలు రోజుకోమలుపు తిరుగుతున్నాయి. రైతుబంధు సమితి రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి స్తబ్ధుగా వున్నట్టుండి ఒక్కసారిగా తన వ్యూహానికి పదునుపెట్టి తనకు మద్దతుగా జనగామ నియోజకవర్గంలోని కీలక నేతలను నేరుగా ప్రగతిభవన్‌లో సీఎంతో భేటీ చేయించే ప్రయత్నం చేశారు. ఈ విషయం తెలుసుకొని యుద్ధప్రాతిపదికన అక్కడికి చేరుకున్న ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి అక్కడున్న నేతలను చూసి విస్తుపోవాల్సి వచ్చింది. 'ముత్తిరెడ్డి'ని చూసి అక్కడున్న నేతలు సైతం ఖంగుతిన్నారు. 'పల్లా'కు మద్దతు ఇచ్చే విషయంలో 'ముత్తిరెడ్డి' ఆ నేతలను నిలదీశారు. ఈ క్రమంలో 'ముత్తిరెడ్డి'కి నేతలకు మధ్య వాగ్వివాదం జరిగింది. చేసేదిలేక తిరిగి వెనక్కి వచ్చిన 'ముత్తిరెడ్డి' తనకు మద్దతునిచ్చే చేర్యాల, కొమురవెల్లి, మద్దూర్, దూల్మిట్ట మండలాలకు చెందిన నేతలను తీసుకొని ప్రగతి భవన్‌కు వెళ్లడానికి ప్రయత్నిస్తున్నారు. ఎప్పుడూ 'పల్లా' పేరు వినపడని జనగామలో అనూహ్యంగా ఆయనపేరు వినపడడం, ఆయనకు మద్దతుగా పెద్ద సంఖ్యలో ప్రజాప్రతినిధులు హైద్రాబాద్‌కు తరలివెళ్లడం ఆసక్తికరంగా మారింది.



ప్రత్యామ్నాయ నేతగా 'పల్లా'

జనగామ నియోజకవర్గంలో సిట్టింగ్ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డికి ఇటీవలి వరకు ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి పోటీ అని నియోజకవర్గంలో చర్చ జరిగింది. గత ఏడాదిగా 'పోచం పల్లి' నియోజకవర్గంలో పట్టుకోసం తీవ్రంగా ప్రయత్నించి, అనేక సేవా కార్యక్రమాలను ప్రారంభించి అమలు చేస్తున్నారు. కుట్టుమి షన్లు పంపిణీ చేస్తూ యువతకు సంబంధించి పలు కార్యక్రమాలను ఆయననిర్వహిస్తూ నియోజకవర్గంలో తన పరపతిని పెంచుకుంటూ వచ్చారు. స్థానికసంస్థల ఎమ్మెల్సీగా పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డికి ప్రజాప్రతినిధులతో సన్నిహిత సంబంధాలున్నాయి. సిట్టింగ్ ఎమ్మె ల్యే ముత్తిరెడ్డిపై వున్న వ్యతిరేకత వల్ల ఆయన్ను పక్కనపెట్టి 'పోచంపల్లికే పార్టీ టికెట్ ఇస్తారన్న ప్రచారం జరిగింది. 'పోచంపల్లి' మంత్రి కేటీఆర్‌కుఅత్యంత సన్నిహితుడిగా ముద్రపడింది. దీంతో ఆయనకే పార్టీ టికెట్ అన్న ప్రచారం జోరుగా సాగింది.

ఈ క్రమంలో రెండురోజుల నుండి నియోజకవర్గంలో జరుగుతున్న పరిణామాలు విస్మయాన్ని కలిగిస్తున్నాయి. ఇప్పటి వరకు బయటపడని రైతుబంధు సమితి రాష్ట్ర అధ్యక్షులు పల్లా రాజేశ్వర్‌రెడ్డి వ్యూహాత్మక మౌనంవీడి ఎత్తులు వేయడం ప్రారంభించారు. ఈ ఎత్తులకు అటు 'ముత్తిరెడ్డి', ఇటు 'పోచంపల్లి' షాక్‌కు గురయ్యారు. జనగామలో సిట్టింగ్ ఎమ్మెల్యే ముత్తిరెడ్డియాదగిరిరెడ్డితో వున్న కీలక ప్రజాప్రతినిధులంతా 'పల్లా'కు మద్దతు ఇవ్వడం ఈ పరిణామాల్లో ట్విస్ట్‌గాచెప్పుకోవచ్చు. వీరంతాఏకంగా 'పల్లా'కే పార్టీ టికెట్ ఇవ్వాలని సీఎంను కలవడానికి హైద్రాబాద్‌కు వెళ్లడాన్ని 'ముత్తిరెడ్డి' జీర్ణించుకోలేకపోతున్నారు. నిన్నటివరకు తనతో వున్న ప్రజాప్రతినిధులు, నేతలుప్లేట్ ఫిరాయించడం ఆయనకు మింగు డుపడడం లేదు. ఈ షాకింగ్ పరిణామాల నేపథ్యంలో వెంటనే తేరుకొని నాలుగు మండలాల మద్దతు దారులతో ఛలో ప్రగతిభవన్ కార్యక్రమానికి సన్నద్ధమయ్యారు. అటు'పల్లా'కు, ఇ టు 'ముత్తిరెడ్డి'కి సీఎం అప్పాయింట్ మెంట్ ఇవ్వకున్నా, ఎవరికివా రు తమ ప్రయత్నాలను ముమ్మరం చేశారు. సమీకరణలను బట్టి చూస్తే అధిష్టానం సూచనలతోనే ఈ పరిణామాలు జరుగుతున్నట్లు కనిపిస్తున్నాయి.

యువతకు ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చేయూత

లర్నింగ్ డ్రైవింగ్ లైసెన్సులను పంపిణీ చేసిన పంచాయతీరాజ్ శాఖ మంత్రి దయాకర్‌రావు



నవతెలంగాణ-పాలకుర్తి

గ్రామీణ ప్రాంతాల్లోని యువతకు రాజకీయాలకు అతీతంగా ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్టు చేయూతనిస్తోందని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ కార్యక్రమంలో భాగంగా గురువారం యువకులకు లర్నింగ్ డ్రైవింగ్ లైసెన్స్ లను మంత్రి ఎర్రబెల్లి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ ఉషా దయాకర్‌రావు నేతృత్వంలో నిర్వహిస్తున్న ఎర్రబెల్లి ట్రస్టు వైద్య, ఆరోగ్య శిబిరాలతో పాటు కరోనా కష్టకాలంలో నిరుపేదలకు నిత్యావసర సరుకుల పంపిణీ, ఉచిత కుట్టు శిక్షణ, ఉచితంగా కుట్టు మిషన్ల పంపిణీ, ఉపాధి హామీ కూలీలకు టిఫిన్ బాక్సుల పంపిణీ, నిరుద్యోగ యువతకు ఉచిత ఉపాధి, ఉద్యోగ శిక్షణ, తాజాగా యువతకు డ్రైవింగ్ లైసెన్సుల పంపిణీవంటి పలు కార్యక్రమాలను దిగ్విజయంగాచేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ఆయా గ్రామాలకు చెందిన డ్రైవింగ్ లైసెన్సులు పొందిన అభ్యర్థులు, సంబంధిత శాఖకు చెందిన అధికారులు, పలువురు ప్రజలు, పార్టీ ప్రముఖులు, కార్యకర్తలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయానికి దరఖాస్తుల స్వీకరణ

తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

జర్నలిస్టుల సంక్షేమ నిధి ద్వారా ఆర్థిక సహాయం కోసం మరణించిన జర్నలిస్టుల కుటుంబ సభ్యులు నుండి దరఖాస్తులు కోరుతున్నామని తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ గురువారం తెలిపారు. దరఖాస్తును నిర్ణీత నమూనాలో పూర్తిచేసి జిల్లా పౌర సంబంధాల అధికారి ద్వారా ధ్రువీకరించి పంపాలని, దరఖాస్తుతో పాటు జర్నలిస్టు మరణ ధ్రువీకరణ పత్రము, ఆదాయ ధ్రువీకరణ, కుటుంబ దవీకరణ పత్రం, జర్నలిస్టు గుర్తింపు కార్డు తదితరులు ఉండాలని, ప్రమాదం పారిన పడిన జర్నలిస్టు లేదా అనారోగ్య కారణాలతో పని చేయలేని స్థితిలో ఉన్న జర్నలిస్టులు కూడా ఈ ఆర్థిక సహాయం కోసం దరఖాస్తు చేసుకోవాలని, ఈ దరఖాస్తుతో పాటు ప్రభుత్వ సివిల్ సర్జన్ డాక్టర్ ఇచ్చిన జర్నలిస్టు పనిచేసే స్థితిలో లేడు అనే సర్టిఫికెట్ తప్పనిసరి అని, ఇప్పటికే దరఖాస్తులు అందజేసిన వారు తిరిగి దరఖాస్తులు ఇవ్వాల్సిన అవసరం లేదని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికే మీడియా అకాడమి నుండి లబ్ది పొందిన వారు, పెన్షన్ పొందుతున్న వారు దరఖాస్తు చేసుకోవడానికి అనర్హులని, ఇప్పటివరకు దరఖాస్తులు ఇవ్వనివారు మాత్రమే తమ దరఖాస్తులు ఆగస్టు 21 లోపు తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ కార్యదర్శి మాసబ్ ట్యాంక్ లోని కార్యాలయంలో రెండో అంతస్తులు ఉన్న కార్యాలయంలో అందజేయాలని సూచించారు. అందిన దరఖాస్తులను జర్నలిస్ట్ సంక్షేమ నిధి కమిటీ పరిశీలించే అధిక సాయాన్ని అందిస్తుందని ఇతర వివరాలకు కార్యాలయాధికారి మొబైల్ నెంబర్ 7702526489లో సంప్రదించాలని కోరారు.



మద్యం దుకాణాలకు 762 దరఖాస్తులు

వరంగల్ కలెక్టర్ పీ ప్రావీణ్య

నవతెలంగాణ-వరంగల్

మద్యం దుకాణాల కోసం 762 దరఖాస్తు వచ్చాయని అని కలెక్టర్ పీ ప్రావీణ్య తెలిపారు. గురువారం ఎక్సైజ్ కార్యాలయాన్ని కలెక్టర్ పి. ప్రావీణ్య సందర్శించి మద్యం దుకాణాల కోసం జరుగుతున్న దరఖాస్తు ప్రక్రియ ను పరిశీలించి ఏర్పాట్ల పైన అధికారులకు పలు ఆదేశాలను ఇచ్చారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మద్యం దుకాణాల కోసం దరఖాస్తు చేసుకునేందుకు వచ్చే వారికి హెల్ప్ డెస్క్ వారు ప్రాపర్‌గా గైడ్ చేయాలన్నారు. దరఖాస్తు చేసుకునే విధానంలో వాళ్లకు ఏమైనా డౌట్స్ ఉంటే అర్థం అయ్యేలా చెప్పాలన్నారు. అలాగే వారికి కావలసిన కనీస మౌలిక వసతులను కల్పించాలన్నారు. సరిపడా కుర్చీలు , తాగు నీరు, మెడికల్ టీం, ముందుస్తు జాగ్రత్తలలో భాగంగా అంబులెన్సును కూడా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా ఎక్సైజ్ శాఖ పరిధిలో గల వర్ధన్నపేట, నర్సంపేట, పరకాల స్టేషన్‌లకి సంబందించి, 3 కౌంటర్ లని ఏర్పాటు చేయగా అందులో రిజిస్టర్ ల నిర్వహణ విధానా న్ని కలెక్టర్ పరిశీలించి మద్యం దుకాణాల కేటాయింపుకు సంబందించిన ప్రతి ప్రక్రియ పారద ర్శకంగా జరగాలన్నారు. దరఖాస్తు చేసుకోవడానికి వచ్చిన వారితో కూడా కలెక్టర్ మాట్లాడి ఏర్పాట్లపైన వారి ఫీడ్‌బ్యాక్ అడిగి తెలుసు కున్నారు.మొత్తం 63 దుకాణాలకిగాను ఇప్పటివరకు 762 దరఖాస్తు లు వచ్చాయాని ఎక్సైజ్ సూపరింటెండెంట్ కలెక్టర్‌కి వివరించారు.




సెకండ్ ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలి

నవతెలంగాణ-హనుమకొండ

రాష్ట్రవ్యాప్తంగా నేషనల్ హెల్త్ మిషన్ ఎన్ హెచ్ ఎం లో భాగంగా కాంటాక్ట్ అవుట్ సోర్సింగ్ పద్ధతుల్లో గత 20 సంవత్సరాలుగా పనిచేస్తున్న సెకండ్ ఏఎన్ఎం లతపాటు అర్బన్, ఇ సి ఆర్ బి ఎస్ కే ,104 తోపాటు వివిధ రకాల ఏఎన్ఎం లను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిరవధిక సమ్మె 2వ రోజు నిరసన కొనసాగించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధానకార్యదర్శి గన్నారపు రమేష్ మాట్లాడుతూ గత 20ఏళ్లుగా ప్రభుత్వం వీరిని వెట్టిచాకిరి చేయించుకుంటూ వారిని వదిలించుకోవాలని చూస్తుందన్నారు. వీరిని రెగ్యులర్ చేయకుండా 1500 పోస్టులకు నోటిఫికేషన్ ప్రభుత్వం ఇచ్చిందన్నారు. వెంటనే ఈ నోటిఫికేషన్ రద్దు చేయాలని రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తున్న 5వేల మంది ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం యూనియన్ నాయకురాలు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గోపు సుజాత, ఏ.రజిత, అధ్యక్షులు కందిక చెన్నకేశవులు, జిల్లా సహాయ కార్యదర్శి దామర కృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు ఎండి.యాకూబ్, మంజుల, చంద్రకళ, సుజాత , సునీత శైలజ, సాలమ్మ, పి.కవిత, కరుణ, సునీత, మంజుల పాల్గొన్నారు.

మోకాళ్లపై ఏఎన్ఎంల నిరసన



నవతెలంగాణ-మట్టెవాడ

తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సమ్మెలో భాగంగా మూడవరోజు వరంగల్ లోని డిఎంహెచ్ ఓ కార్యాలయం ముందు గురువారం ఏఎన్ఎంలు మోకాళ్లపై నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మోహన్ రావు మాట్లాడుతూ గత 20 ఏళ్లుగా పనిచేసిన ఏఎన్ఎంలను పరీక్షలు రాసిసెలెక్ట్ కావాలని ప్రభుత్వం విధించిన షరతులు బేశరత్తుగా ఉపసంహరించుకొని యధావిధిగా కాంట్రాక్టు ఏఎన్ఎంలను రెగ్యులరైజేషన్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కరోనా కాలంలో ప్రాణాలకు తెగించి పనిచేసిన అన్ని రకాల కాంట్రాక్ట్ ఏఎన్ఎంలను తక్షణమే రెగ్యులర్ చేయాలని ,నూతన నోటిఫికేషను రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. లేనిచో వైద్యరంగంలోని అన్ని రకాల ఉద్యోగ కార్మికులు ఐక్యం చేసి పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

ఈ నిరసనలు తెలియజేసిన వారిలో యూనియన్ నాయకులు లక్ష్మీనర్మదా, సరోజ,ప్రభావతి,భారతి, స్వరూప,విజయలక్ష్మి, రోజ్,వరలక్ష్మి,రజిత, సునీత విజయ పాల్గొన్నారు.

స్వామినాథన్ సిఫారసులు అమలు చేయాలి

అఖిలభారత రైతు సమైక్య జాతీయ అధ్యక్షుడు ప్రేమ్‌సింగ్ బంగు





నవతెలంగాణ-కాశిబుగ్గ

స్వామినాథన్ సిఫారసులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయాలని అఖిల భారత రైతు సమైక్య (ఏఐకేఎఫ్) జాతీయ అధ్యక్షుడు కామ్రేడ్ ప్రేమ్ సింగ్ బంగు అన్నారు. వరంగల్ రైల్వే స్టేషన్ సమీపంలోని సాయి కన్వెన్షన్ లో గురువారం తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ మోర్తాల చందర్ రావు అధ్యక్షతన జరిగిన తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరైన ప్రేమ్ సింగ్ బంగు ముందుగా ప్రజాగాయకుడు గద్దర్‌కు నివాళులు అర్పించారు అనంతరం ఆయన మాట్లాడుతూ నేడు మన దేశ వ్యవసాయ రంగం సంక్షోభంలో కొట్టుమిట్టాడుతుందని కేంద్రంలోని అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న రైతాంగ వ్యతిరేకవిధానాలు రైతులను నట్టేట్లో ముంచుతుందని మండిపడ్డారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రైతులకు వ్యతిరేకంగా మూడు నల్ల చట్టాలు తెచ్చిందని దానివల్ల చిన్నసన్నకారు రైతులకు తిరిగి నష్టం వాటిల్లుతుందని అన్నారు. అందుకే ఒక సంవత్సరం పాటు దేశ వ్యాప్తంగా కాక ప్రపంచవ్యాప్తంగా బిజెపి ప్రభుత్వం తెచ్చిన మూడు వ్యతిరేక చట్టాలను వెనక్కి తీసుకోవాలని రైతులు, రైతు సంఘాలు పోరాడినాయని గుర్తుచేశారు. మోడీ ప్రభుత్వం రైతు పోరాటాలకు తలొగ్గి చట్టాలను రద్దుచేసిందని అది రైతుపోరాట విజయమని తెలిపారు. రైతులకు కావాల్సింది రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు చట్టం చేయాలని రైతులకు మొత్తం రుణమాఫీ చేయాలని అలాగే రైతులు వ్యవసాయంలో పెట్టే పెట్టుబడి రైతు శ్రమతో కూడిన మొత్తం అయ్యే ఖర్చు కలుపుకొని సి ప్లస్ టు కలిపి 50శాతం అంటే రూ.100లు ఖర్చు రైతు పెడితే రూ.50లు కలుపుకొని రూ.150లు ఆదాయం వచ్చేటట్లు రైతు గిట్టుబాటు చేయాలని తెలిపారు.

అలాగే వ్యవసాయ శాస్త్రవేత్త స్వామినాథన్ కమిషన్ గతంలోని గత కేంద్ర ప్రభుత్వాలకు కొన్ని సిఫారసులు చేసిందని తెలిపారు. కానీ దానిని గత యూపీఏ ప్రభుత్వం కానీ నేటి బిజెపి ప్రభుత్వం కానీ అమలు చేయడం లేదని దేశ ప్రగతిలో రైతులు కార్మికులు కలిస్తేనే దేశం ముందుకు పోతుందని అన్నారు. రైతుల శ్రమను కార్మికుల శ్రమనుగుర్తించనీ ఏప్రభుత్వాలు మనగడ సాగించవన్నారు. స్వామినాథన్ సిఫారసులు అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రైతు సంఘాల ఐక్యంగా స్వామినాథన్ కమిషన్ అమలు జరిగేంతవరకు పోరాటాలను చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

భవిష్యత్తులో జరిగే పోరాటాలలో రైతులు రైతు కూలీలు ప్రజలు పోరాటంలో రైతులు కలిసి రావాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం జాతీయ ఉపాధ్యక్షులు మారెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ దేశానికి స్వతంత్రం వ చ్చిన తొలిరోజుల్లో వ్యవసాయం బాగానే ఉందని కానీ 1963 తర్వాత వచ్చిన హ రిత విప్లవం తర్వాత వ్యవసాయ అధిక ఉత్పత్తులు బాగా పెరిగాయన్నారు. తర్వా త వ్యవసాయరంగాన్ని కబళించడానికి మనదేశ గుత్త పెట్టుబడిదారులు విదేశీ కార్పొరేట్ శక్తులు కుట్రపన్ని మనవిత్తనాలు,ఉత్పత్తిరంగం మీద ఆధిపత్యం చెలాయిస్తున్నాయని తెలిపారు. 1991 నుండి నూతన ఆర్థిక విధానాల వల్ల వ్యవసాయ రంగం క్షీణిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. నరేంద్ర మోడీ అనుసరించే రైతు వ్యతిరేక విధానాలను ఎండగాడుతూ రైతులు మరింత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. రైతులకు గిట్టుబాటు ధరల చట్టం అమలు చేయాలని అట్లాగే రైతు రుణమాఫీ చట్టం చేయాలని పిలుపునిచ్చారు.

రైతులకు వ్యవసాయ కూలీలకు నెలకు పదివేల రూపాయల పెన్షన్ పథకం అమలు చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు డిమాండ్ చేశారు. అలాగే ఆదాని, అంబానీల కోసంకాకుండా ఈ దేశానికి వెన్నుముకగా నిలిచే రైతాంగానికి అండగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిలవాలని అన్నారు. కార్యక్రమంలో ఏఐకేఎఫ్ జాతీయ ఉపాధ్యక్షుడు లింగంపల్లి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర అధ్యక్షుడు సంగతి సాంబయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షుడు బాషిపాక రమేష్ కోశాధికారి కూస సంపత్ కుమార్, నాయకులు బాల్చుకూరి, నర్సయ్య, మాదం తిరుపతి, రాజేష్ నాయక్, బుల్లెట్ వెంకన్న సర్పంచ్ గోపాల్, గోనె కుమారస్వామి నాగూర్ల శంకర్రావు మోర్తాల రవీందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు లక్ష్య సాధన దిశగా విద్యను కొనసాగించాలి

కిట్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.అశోక్‌రెడ్డి



నవతెలంగాణ-హసన్‌పర్తి

ఇంజనీరింగ్ విద్యార్థులు నైపుణ్యాలను మెరుగుపర్చుకుంటూనే లక్ష్య సాధన దిశగా విద్యను కొనసాగించాలని కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. అశోక్‌రెడ్డి పిలుపునిచ్చారు. మండలంలోని ఎర్రగట్టుగుట్ట కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో 2023-24 విద్యాసంవత్సరానికి కొత్తగా చేరిన బిటెక్ మొదటి సంవత్సరం విద్యార్థుల స్టూడెంట్ ఓరియంటేషన్ ప్రోగ్రాం జరిగింది. ఈ సందర్భంగా ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా కిట్స్ కళాశాల యాజమాన్యం, ఫార్మర్‌రాజ్యసభ ఎంపీ, కిట్స్ వరంగల్ చైర్మన్ కెప్టెన్ వి.లక్ష్మీకాంతా రావు, కోశాధికారి పి.నారాయణరెడ్డి, ఇతర మేనేజ్‌మెంట్ సభ్యులు, అధ్యాపకులు, సిబ్బంది విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.అశోకరెడ్డి మాట్లాడుతూ యూనివర్సిటీ స్వయంప్రతిపత్తి యొక్క ప్రయోజనం ఏమిటంటే, మేము పాఠ్య ప్రణాళిక రూపకల్పనలో ప్రవేశపెట్టిన పరిశ్రమ సంబంధిత ప్రోగ్రామ్‌లు, అత్యాధునిక సాంకేతికతలలో నైపుణ్యాలతో పరిశ్రమలకు ఉపయోగపడే విధంగా, హై సిటిసి ఉద్యోగ సముపార్జన సులభతరమయ్యే శిక్షణనిస్తామని చెప్పారు. ప్రస్తుతం భారతదేశంలోని ఇండియా స్కిల్ రిపోర్ట్ 2023 ప్రకారం ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్లలో పదిశాతం మంది విద్యార్థులు మాత్రమే మంచికోడింగ్ నైపుణ్యాలను కలిగి ఉన్నారన్నారు. ఇన్స్టిట్యూట్‌లో విమర్శనాత్మక ఆలోచన, స్వీయ ప్రేరణ, సమస్య పరిష్కార నైపుణ్యాలు, కోడింగ్ సామర్థ్యాలు/ప్రోగ్రామింగ్ నైపుణ్యాలు, కమ్యూనికేషన్ నైపుణ్యాలు, సజనాత్మక నైపుణ్యాలు, వత్తిపరమైన నైతికతలను పెంపొందించుటకు తగు కార్యాచరణతో ప్రణాళిక బద్ధమైన నైపుణ్య శిక్షణ కొనసాగిస్తున్నట్లు తెలిపారు.

ఇంజనీరింగ్ ప్రోగ్రామ్‌ల లక్ష్యం ఇంజనీరింగ్ పరిజ్ఞానం, నైపుణ్యం, నాణ్యతలను అందించడం ఇన్‌స్టిట్యూట్‌లో మంచి ఇంజనీర్‌ను తయారు చేయడానికి ఇంజనీరింగ్ సైన్స్, టెక్నాలజీలో మంచి జ్ఞానాన్ని అందిస్తున్నామని తెలిపారు. అంతే కాకుండా సమస్యలను పరిష్కరించగల సామర్థ్యం, కస్టమర్ అవసరాలు, మార్కెట్ పోకడలపై అవగాహన, వ్యక్తిగా, బృంద సభ్యునిగా పని చేసే సామర్థ్యం, డాక్యుమెంటేషన్ సామర్థ్యం, ప్రణాళిక, ప్రభావవంతంగా కమ్యూనికేట్ చేయడం, వినూత్న ఆలోచనలకు అనుగుణంగా నూతన ఇంజనీరింగ్ డొమైన్స్ వరుసగా ఏఐ, ఐఓటి, సైబర్ సెక్యూరిటీ, ఎంబెడెడ్ సిస్టమ్స్, క్లౌడ్, బ్లాక్ చైన్, సమాజహిత స్కిల్స్ పెంపొందించే విధంగా నేర్పిస్తమన్నారు. ఈ పారామితులను సాధించడానికి 'ఇన్నోవేషన్ ఇంక్యుబేషన్ రీసెర్చ్ అండ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్, సంస్కృతిని ప్రత్యేకమైన చొరవను పరిచయం చేసామన్నారు. ప్రాథమిక డిగ్రీతో పాటు అదనపు అభ్యాస/మైనర్ డ్యూయల్ డిగ్రీఎంపికను కూడా గత రెండేళ్లుగా ప్రవేశపెట్టామన్నారు. అన్ని విభాగాలు నేషనల్ బోర్డ్ ఆఫ్ అక్రిడిటేషన్ (యన్‌బిఎ) న్యూఢిల్లీ ద్వారా గుర్తింపు పొందాయన్నారు.

ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల హెచ్‌డిలు, డీన్‌లు, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ యం.కోమల్‌రెడ్డి, కోఆర్డినేటర్లు ఫిజికల్ సైన్సెస్ విభాగాధిపతి డాక్టర్ డి.ప్రభాకరాచారి, గణిత శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ కె.శివశంకర్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ప్రొఫెసర్ పి.రమేష్‌రెడ్డి, డీన్ పీఅండ్ఈ, ప్రొఫెసర్ ఎల్.సుధీర్‌రెడ్డి, పరీక్షల నియంత్రణాధికారి ప్రొఫెసర్ పి.కామాక్షి, డీన్ ఎస్ఎ ప్రొఫెసర్ వి.శంకర్, అసోసియేట్ డీన్ ఎం.నర్సింహారావు, అధ్యాపక ఇన్‌చార్జ్‌లు డాక్టర్ పి.ప్రభాకర్‌రావు, డాక్టర్ ఆర్.శ్రీకాంత్, నూతన విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



ఎర్రగట్టుగుట్ట క్రాసు రోడ్డు వద్ద ఆకతాయిల న్యూసెన్స్

రోడ్డుపై మద్యం సీసాలతో వీరంగం
సుమారు రెండు గంటల పాటు రౌడీయిజం
భయంతో వణికిపోయిన కాలనీవాసులు

నవతెలంగాణ-హసన్‌పర్తి


రౌడీయిజంపై ఉక్కుపాదం మోపుతామన్న వరంగల్ నగర పోలీసు కమిషనర్ ఏవి.రంగనాథ్ ఆదేశాలు పేకమేడల్లా కూలిపోతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఎన్నికలు సమీపిస్తుండడంతో నగరంలో రౌడీమూఖల అల్లర్లు పెట్రేగిపోతున్నాయని పలువురు ముక్కున వేలేసుకుంటున్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో ఫ్రెండ్లీ పోలీసింగ్ ఏమాత్రం పనిచేయడంలేదన్న ఆరోపణలు సర్వ త్రా వినిపిస్తున్నాయి. రౌడీలకు రౌడీ పోలీసుల్లా వ్యవహరించి శాంతిభద్రతలను కాపాడితే తప్పా సమాజంలో సామాన్యుడి పరిస్థితి దినదినగండంలా మారుతుందన్నా అభిప్రాయాలను పలువురు వ్యక్తం చేస్తున్నారు. నేరస్తులు ఎంతటి వారైనా సరే పోలీసులు కఠినంగా వ్యవహరించి దోషులకు శిక్షపడేలా చూడాలని నిపుణులు చెబుతున్నారు. అయితే కాకతీయ పోలీసు స్టేషన్ పరిధి ఎర్రగట్టుగుట్ట క్రాసురోడ్డులో జరిగిన ఓభయంకరమైన సన్నివేశంతో స్తానికులు భయాందోళనకు గురవుతున్నారు. ఈ ప్రాంతంలో విద్యా సంస్థలు ఎక్కువగా ఉండడంతో పాటు బాలికల వసతి గృహాల సంఖ్య ఎక్కువగా ఉంటుంది. నిత్యం రద్దీగా ఉండే ఈ ప్రాంతంలో కొంత మంది యువకులు మద్యం మత్తులో వీరంగం చేయడంతో ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచిపోయి సుమారు రెండు గంటల పాటు వాహనదారులు, స్థానికులు నానాఇబ్బందులు పడ్డారు. ఆ యువకులు వీధి రౌడీల్లా ప్రవర్తిస్తూ మద్యం సీసాను రోడ్డుపై విసురుతూ నానా బీభత్సం సృష్టించారు. దీంతో స్థానికుల్లో భయాందోళనలు మొదలయ్యాయి. ఈ మార్గం ద్వారా రాకపోకలు సాగించే వాహనదారులు, పాదాచారులు రౌడీ మూఖల వీరంగంతో ప్రాణాలు చేతపట్టుకొని పలాయనం చిత్తగించారు. ఒకవేళ పోలీసులకు సమాచారం అందిస్తే ఆ రౌడీముఖల నుంచి ఎటువంటి ప్రమాదం ముంచుకొస్తుందోనన్న భయం ఒక వైపు మరో వైపు బీటు కానిస్టేబుళ్లు కూడా ఆ వైపు పర్యవేక్షణ చేయకపోవడంతో రౌడీమూకల అల్లర్లకు ఆజ్యం పోసినట్లైంది.

ఈ ప్రాంతంలో గతంలో రెండు ఇంజనీరింగ్ కళాశాలల విద్యార్తులు కూడా వీధిరౌడీల్లా రోడ్డుపై నానాబీభత్సం సృష్టించినప్పటికి పోలీసులు వారిపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో ఇటువంటి ఘటనలు పునరావృతం అవుతున్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా వరంగల్ నగర పోలీసు కమిషనర్ ఈఘటనలపై దృష్టిసారించి, ఘటనలకు పాల్పడుతున్న రౌడీమూకలపై ఉక్కుపాదం మోపి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని శాంతి భద్రతల పరిక్షణ కోసం కృషి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

బాలికను చిత్రహింసలు పెట్టిన

సంఘటనపై న్యాయ విచారణ చేపట్టాలి

చేనేత కార్మిక సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు వెంకట్రాములు



నవతెలంగాణ-హన్మకొండ

పాలకుర్తి మండలం లోని చెన్నూరు గ్రామంలో చేనేత కుటుంబానికి చెందిన 12ఏళ్లబాలికపై దొంగతనం నేరంమోపి అత్యంత కిరాతకంగా చిత్రహింసలు పెట్టిన సంఘటనపై న్యాయ విచారణ జరిపి దోషులు ఎంతటివారైనా కఠినంగా శిక్షించాలని తెలంగాణ చేనేత కా ర్మిక సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షుడు తాటి పాముల వెంకట్రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అగ్రవర్ణ కుల దురహంకారంతో కొందరు దుండగులు బాలికను బొడ్రాయి వద్ద వేప చెట్టుకు కట్టేసి ముఖంపై కారంపొడి పోసి కొట్టడం , బాలిక తల్లిదండ్రులను ఈడ్చుకెళ్ళి చెప్పులతో కొట్టడం, గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్బంధించి నేరాన్ని ఒప్పుకోవాలని బెదిరించడం అత్యంత దుర్మార్గమన్నారు. భూస్వామ్య వ్యతిరేక పోరాటాలకు నిలయమైన పాలకుర్తి ప్రాంతంలో ఇలాంటి సంఘటనలు జరగడం నిజాం కాలం నాటి దొరల గడీలలో జరిగిన ఘటనలను గుర్తుచేస్తున్నదన్నారు.

పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం ఇందుకోసమేనా, బంగారు తెలంగాణ అంటే ఇదేనా, తెలంగాణలో ప్రజాస్వామ్య పాలన ఉన్నదా, ప్రజల మానప్రాణాలకు రక్షణఉన్నదా ? అని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం చెన్నూరులో జరిగిన సంఘటనపై సమగ్రమైన న్యాయ విచారణ చేసి దోషులను కఠినంగా శిక్షించాలని వెంకట్రాములు డిమాండ్ చేశారు.

రేలకుంటల ఫుడ్ పాయిజన్‌తో వ్యక్తి మృతి



నవతెలంగాణ-నల్లబెల్లి

ఫుడ్ పాయిజన్‌తో వ్యక్తి మృతిచెందిన సంఘటన మండలంలోని రేలకుంట గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన అజ్మీర రాజు (38) తెల్లవారుజామునే వ్యవసాయ పనుల నిమిత్తం పొలం వద్దకు వెళ్లి తిరిగి ఉదయం సుమారు 9 గంటలకు ఇంటికి వచ్చి అన్నం తినగా వాంతులు, విరోచనాలతో స్పృహ కోల్పోయాడు. వెంటనే పక్కింటి వారు గమనించి 108 వాహనం ద్వారా వరంగల్ ఎంజీఎం హాస్పిటల్ తీసుకువెళ్లగా ఫుడ్ పాయిజన్ ఏర్పడిందని డాక్టర్లు తెలిపారని. చికిత్స పొందుతూ గురువారం ఉదయం మరణించినట్లు మతుడి భార్య సునీత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు నిర్వహిస్తున్నట్లు ఎస్సై నగేష్ తెలిపారు.

శాంతికి విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు



నవతెలంగాణ-రాయపర్తి

ప్రజలశాంతికి విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై విజయ్‌కుమార్ రౌడీషీటర్లకు హెచ్చరికలు జారీ చేశారు. గురువారం మండల పరిధిలోని రౌడీషీటర్లకు పోలీస్‌స్టేషన్‌లో కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రౌడీషీటర్లు నేరాలకు పాల్పడినా, ప్రోత్సహించినా కఠినచర్యలు తీసుకుంటామన్నారు.సత్ప్రవర్తన కలిగిన వారిపై రౌడీషీట్లను తొలగించడానికి ఉన్నతాధికారులకు నివేదిక ఇస్తామని వెల్లడించారు. శాంతిభద్రతలకు ఆటంకం కలిగించే రౌడీషీటర్లపై పీడీ యాక్టు ప్రయోగిస్తామని హెచ్చరించారు. కౌన్సెలింగులో ఏఎస్ఐ సదానందం, హెడ్ కానిస్టేబుల్ రవీందర్, ఎల్లయ్య, కానిస్టేబుల్ సంపత్, కత్తుల శ్రీనివాస్, మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 20న సంస్మరణ సభ



నవతెలంగాణ-హన్మకొండ

ఈనెల 20న హన్మకొండ ఆర్ట్స్అండ్‌సైన్స్ కళాశాల ఆడిటోరియంలో ప్రజాగాయకుడు గద్దర్, సియాసత్ పత్రిక మేనేజింగ్ ఎడిటర్ జహీరుద్దీన్ అలీ ఖాన్ యాదిలో సంస్మరణ సభ ఏర్పాటు చేసినట్లు ఈ సభకు జిల్లాలోని కవులు, కళాకారులు మేధావులు గద్దర్, జహీరుద్దీన్ అలీఖాన్ మిత్రబృందం తరలివచ్చి సభను విజయవంతం చేయాలని గద్దర్, జహీరుద్దీన్ అలీఖాన్ మిత్రబృందం విజ్ఞప్తి చేశారు. గురువారం వరంగల్ ప్రెస్‌క్లబ్లో సంస్మరణ సభకరపత్రం వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం ముఖ్య వక్తలు ప్రొఫెసర్ కూరపాటి వెంకటనా రాయణ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంతోపాటు యావత్ భారతదేశాన్ని తన మాట,పాటతో ఆలోచింపజేసే విధంగా సుదీర్ఘకాలం పాటు పేదల పక్షాన తన గళంతో చైతన్యపరచిన ప్రజా గాయకుడు యుద్ధనౌక గద్దర్ అని కొనియాడారు. 1996 నుండి ఉద్యమానికి నాయకత్వంతో ప్రజా ఉద్యమాలతో నిరంతరం ప్రజలతో మమేకమై ప్రజా గొంతుకై ప్రజలకు తన పాటలను అందించిన ప్రజా యుద్ధ నౌక గద్దర్ మరణం తెలంగాణ సాస్కృతిక ఉద్యమానికి తీరనిలోటని పేర్కొన్నారు. బి.రమాదేవి మాట్లాడుతూ ప్రముఖ జర్నలిస్ట్ ఎడిటర్ జహీరుద్దీన్ అలీ ఖాన్ మృతి అభ్యుదయ ఉద్యమాలకు అండగా నిలబడిన ఆయన మరణించడం చాలా బాధాకరమని అలీఖాన్ హైదరాబాద్ నగరాన్ని హిందూ,ముస్లిం మధ్య రాజకీయ వైరుధ్యాలు లేకుండా అందరూ కలిసిమెలిసి ఉండాలని నిరంతరం పోరాడే వారని వీరితో పాటు గద్దర్ మరణం కూడా రాష్ట్రానికి తీరని లోటని వీరిద్దరి సంస్మరణ సభకు జిల్లాలోని ప్రజలందరూ వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో పనికిరా మోహన్ రాజ్, కుసుమ రంజిత్‌కుమార్, బాలరాజ్, వెంగల్ రెడ్డి, భారత్, అవినాష్, సంజీవ తదితరులు పాల్గొన్నారు.

నిర్మాణ పనులు త్వరగా పూర్తిచేయాలి : ఎంపీడీవో



నవతెలంగాణ-కమలాపూర్

నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణ పనులను ఎంపీడీ వో పల్లవి పరిశీలించారు. శుక్రవారం మండలంలోని గూడూరు గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న గ్రామ పంచాయతీ భవనాన్ని ఎంపీడీవో జీ.పల్లవి, గూడూరు గ్రామసర్పంచ్ అంకతి సాంబయ్యలతో కలిసి నిర్మాణ పనులను పరిశీలించారు. భవన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తిచేసి ప్రజలకు మెరుగైన సేవలందించాలని సర్పంచ్‌ను ఎంపీడీవో కోరారు. అనంతరం గూడూరు గ్రామపంచాయతీ పరిధిలోని గృహలక్ష్మి పథకానికి సంబంధించి నిజమైన అర్హులు ఎవరో ఎంపిక చేయడం కొరకై గ్రామంలో ఇంటింటికి వెళ్లి దరఖాస్తు చేసుకున్న కుటుంబాలను వారి వాస్తవ పరిస్థితులను అడిగి తెలుసుకుని వారికి సంబంధించిన పత్రాలను పరిశీలించారు. గృహలక్ష్మి పథకానికి సంబంధించి అర్హులైన లబ్ధిదారుల జాబితాను శుక్రవారంలోపు పూర్తి చేయాలని పంచాయతీ కార్యదర్శిని ఎంపీడీవో ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ రమేష్, కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదం జరిగితే కాని పట్టించుకోరా



నవతెలంగాణ-కమలాపూర్

ప్రమాదాలు జరుగుతే కాని పట్టించుకోరా అని ప్రయాణికులు ఆవేదనవ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రంలోని బస్టాండ్ జంక్షన్ వద్ద ప్రమాదకరంగా రోడ్డు గతంలో కురిసిన భారీ వర్షాల కారణంగా వరదలు వచ్చి రోడ్డుకోతకుగురైంది. దానివల్ల రోడ్డుమధ్యలో గుంతలు ఏర్పడి ప్రమాదకరంగా మారాయి. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న అధికారులు పట్టించుకోవడంలేదని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బస్టాండ్ మూలమలుపు వద్ద ఒకదిక్కు నుంచి మరొక దిక్కుకి వెళ్లే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ఇప్పటికే కొంతమంది వాహనదారులు ముఖ్యంగా బైక్ మీద నుంచి పడిగాయాల పాలయ్యారు. ఒకవిధంగా ఈ రోడ్డు సమస్య వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.అధికారులుస్పందించి మరమ్మతు చేయాలని వాహనదారులు కోరుతున్నారు.

గృహలక్ష్మి దరఖాస్తుల సర్వే

నవతెలంగాణ-దామెర

మండలంలోని దమ్మన్నపేట గ్రామంలో గృహలక్ష్మి పథకం కింద ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల గృహాలను ఖాళీ స్థలాలు, వారి ప్రస్తుత స్థితిని ఇంటింటికి తిరిగి సర్వే చేసిన దామెర ఎంపీడీవో కాసర్ల రవీందర్,పంచాయతీ కార్యదర్శి పద్మ, కారోబార్ లక్కిడి రాజేశ్వర్‌రెడ్డిలు పరిశీలించారు.

నల్ల బ్యాడ్జీలతో ఎమ్మార్సీ సిబ్బంది నిరసన



నవతెలంగాణ-నల్లబెల్లి

రాష్ట్ర సమగ్రశిక్ష జేఏసీ పిలుపుమేరకు ఎస్పిడి హైదరాబాద్ ఆఫీసు ముట్టడి లో భాగంగా బుధవారం ఎం ఆర్సి సిబ్బందిని అక్రమ అరెస్టులు చేయడాన్ని నిరసిస్తూ మండల కేంద్రంలోని విద్యావనరుల కేంద్రంలో గురువారం మధ్యాహ్న భోజన సమయంలో సిబ్బంది నల్ల బ్యాడ్జీలను ధరించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిసిఓ విజయ్ కుమార్ మాట్లాడుతూ గత 13 ఏళ్లుగా విద్యావ్యవస్థలో కాంట్రాక్టు ప్రాతిపదికన నియమించబడి అతి తక్కువ వేతనాలు పొందుతూ విద్యావ్యవస్థల్లో అనేక కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహిస్తూ రాష్ట్రవిద్యావ్యవస్థను ముందుకు తీసుకు పోవడంలో అహర్నిశలు కృషి చేస్తున్న మమ్మల్ని రెగ్యులైజేషన్ చేయాలని లేని పక్షంలో మినిమం టైమ్స్‌స్కేలు అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఆర్సి సిబ్బంది సీఆర్పీలు రవి, రాంబాబు, ఆనందం పాల్గొన్నారు.

రిచ్ మాక్స్ ఫిన్వెస్ట్ గోల్డ్ లోన్ బ్రాంచ్ ప్రారంభం

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

గురువారం రోజున హనుమకొండ కిషన్‌పురలో రిచ్ మాక్స్ ఫిన్వెస్ట్ నూతన గోల్డ్ లోన్ బ్రాంచిని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహమ్మద్ అజీజ్ ఖాన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ తర్వాత రెండో రాజధాని పేరు ప్రఖ్యాతిగాంచిన హనుమకొండ వరంగల్ లో గోల్డ్ లోన్ అవసరాల నిమిత్తం కస్టమర్లకు అతి తక్కువ ధరకు అందించడం జరుగుతుంది, ప్రజలందరూ వినియోగించుకోవాలని కోరారు. బ్రాంచ్ మేనేజర్ కొల్లిపాక కృష్ణమూర్తి మాట్లాడుతూ మొట్టమొదటగా మా బ్రాంచ్‌ని హనుమకొండ నగరంలో ప్రారంభించడం జరిగింది, మా గోల్డ్‌షాప్‌లో అతి తక్కువ వడ్డీతో ఎక్కువ మొత్తం డబ్బులు పొందవచ్చును దీనిని కస్టమర్లందరూ వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో 6వ డివిజన్ కార్పొరేటర్ చెన్నం మధు, 49వ డివిజన్ కార్పొరేటర్ ఏనుగుల మానస రాంప్రసాద్,11వ డివిజన్ కందుల సజన్ కాంత్, బ్రాంచ్ మేనేజర్, సభ్యులు, శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.



విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి : ఎస్ఎఫ్ఐ



నవతెలంగాణ-నర్సంపేట

విద్యారంగ సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఎస్ ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి పైసా గణేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కారించాలని గురువారం పట్టణంలోని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఎంఈవో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ వరంగల్ జిల్లావ్యాప్తంగా సంఘర్షణ సైకిల్ యాత్ర ఐదురోజుల పాటు నిర్వహించగా అన్ని ప్రభుత్వ పాఠశాలలు, గురుకుల, కేజీబీవీ, మోడల్ స్కూల్స్,సాంఘిక సంక్షేమ వసతి గృహాలు సమస్యలకు ప్రతిబింబాలుగా కన్పించిందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో స్కేవెంజర్ పోస్టులను నియమించాలని అన్నారు. మరుగుదొడ్ల సౌకర్యం కల్పించాలని అన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెస్ ఛార్జీలు నిధులు పెంచాల్సిన అవసరం ఉందన్నారు. పూర్తి స్థాయిలో యూనిఫామ్ , నోట్ బుక్కులు ఇవ్వలేదన్నారు. అద్దెభవనాల్లో ఇరుకుగదుల్లో ఇక్కట్ల పాలవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.గురుకుల పాఠశాలలకు సొంత భవనాలు నిర్మించాలని అన్నారు. ఇంటర్మీడియట్ విద్యార్థులకు మూడేళ్ల నుండి స్కాలర్షిప్, ఫీజురియంబర్స్మెంట్ విడుదల చేయలేదన్నారు. పెండింగ్‌మధ్యాహ్నం భోజనం బిల్లులు విడుదల చేయాలన్నారు.

మన ఊరు మనబడి మన బస్తి మనబడి ప్రణాళికలో అన్ని ప్రభుత్వ పాఠశాలను చేర్చి అధిక నిధులు కేటాయించి పాఠశాల అభివద్ధికి నోచుకోవాలని అన్నారు. లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్షుడు కొయ్యల మోహన్, ఎస్ఎఫ్ఐ నాయకులు ప్రభు,కిరణ్,సర్వేశ్ , హరిచంద్ర ప్రసాద్, వేణు, వినయ్, చందు తదితరులు పాల్గొన్నారు.

ఆయిల్ ఫామ్ సాగుతో దీర్ఘకాలిక ఆదాయం



నవతెలంగాణ-రాయపర్తి

ఆయిల్‌ఫామ్ సాగుతో రైతులకు దీర్ఘకాలిక ఆదాయం వస్తుందని జిల్లా ఆర్టికల్చర్ అధికారి శ్రీనివాస్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో 57 వేల ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగు చేయడానికి ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నట్లు తెలిపారు. అందుకోసం రాంచరణ్ పామాయిల్ కంపెనీ సిద్ధంగా ఉందని ఇప్పటి వరకు రైతులకు 2600 మొక్కలు ఇవ్వడం జరిగిందన్నారు. 6 లక్షల మొక్కలు పంపిణీ చేయడానికి నర్సరీలో సిద్ధంగా ఉన్నాయి అని చెప్పారు. ప్రస్తుతం వరకు 17 వందల ఎకరాలకు అనుమతి ఇచ్చాము అన్నారు. ఆయిల్ ఫామ్ సాగు చేసే రైతులకు ప్రభుత్వం అండగాఉంటుందని భరోసా ఇచ్చారు. రాయపర్తికి ఆయిల్ ఫామ్ కంపెనీ రావడానికి ఎక్కువ అవకాశాలు ఉన్నాయి అన్నారు.

ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకే కంపెనీలు రైతుల వద్ద నుండి ఆయిల్ ఫామ్ గెలలను కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. ఆయిల్ ఫామ్ పంటకు మన వాతావరణానికి అనుకూలంగా ఉంటుందని వివరించారు. ప్రతి15 రోజులకు ఒక్కసారి గెలను కోసుకోవచ్చు అన్నారు. ఈ పంటకు కోతుల బెడద ఉండదని, వడగండ్ల వాన వస్తే పంటనష్టపోదు అన్నారు. రైతులకు స్థిరమైన పంట అని, భరోసా ఉన్న పంట అని తెలిపారు. రెండు సంవత్సరాల వరకు అంతర్ పంటలు వేసుకోవచ్చని గెలలు చేతికి వచ్చిన తర్వాత ఏడేళ్ల తరువాత మళ్ళీఅంతర్ పంటలు వేసుకోవచ్చు అన్నారు. రైతులు ఆయిల్‌ఫామ్ సాగుపై శ్రద్ధ చూపాలని కోరారు. ఈ సమావేశంలో మండల వ్యవసాయ అధికారి గుమ్మడి వీరభద్రం, రైతుబంధు మండల కో-ఆర్డినేటర్ ఆకుల సురేందర్‌రావు, రాయపర్తి సర్పంచ్ గారె నర్సయ్య, రైతులు తదితరులు ఉన్నారు.

గ్రామ పంచాయతీ ఏర్పాటు చేయాలని నేతలకు వినతి



నవతెలంగాణ-వేలేరు

వేలేరు మండల పరిధిలో ఉన్న కన్నారం గ్రామ ఆవాసం ఇచ్చుల్లపల్లి దళితులు, పీచరగ్రామ ఆవాసం వావిళ్ళకుంటతండా గిరిజనలు కలిసి తమ రెండు ఆవాసాలను కలిపి గ్రామపంచాయతీ ఏర్పాటుచేయాలని గురువారం ప్రజాప్రతినిధులను, అధికారులను కలిసి వినతిపత్రం అందజేసారు. ఈ సందర్భంగా హుస్నాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే వొడితెల సతీష్‌కుమార్, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి, హనుమకొండ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ మారపల్లి సుధీర్ కుమార్, హనుమకొండ జిల్లా జాయింట్ కలెక్టర్ మహేందర్‌జీలకు నూతన గ్రామపంచాయతీ ఏర్పాటు చేయాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా దళిత, గిరిజన వాసులు మాట్లాడుతూ కన్నారం గ్రామపరిధి ఇచ్చుల్లపల్లిలో సుమారు 300 పైగా జనాభా కలిగిన దళిత కుటుంబాలు, పీచర గ్రామపరిధి వావిళ్ళకుంట తండాలో సుమారు 200 పైగా జనాభా కలిగిన గిరిజన కుటుంబాలు, ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేసారు. రేషన్‌షాప్‌కు వెళ్లాలన్న, పింఛన్ కి వెళ్లాలన్న ప్రమాదాలు జరిగితే అత్యవసరానికి హాస్పిటల్‌కి వెళ్లాలన్న రవాణా సౌకర్యం బాగోలేక దూరం ఉన్నందున అనేక ఇబ్బందులు పడుతున్నామని అన్నారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఉన్నప్పుడు రెండు జిల్లాల సరిహద్దులుగా ఈ ఆవాసాలు ఉండేవని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక రెండు జిల్లాల ఉన్న సరిహద్దు కాస్త మూడు జిల్లాల సరిహద్దులుగా మారాయన్నారు. ఈ రెండు ఆవాసాలను కలిపి ఓ నూతన గ్రామపంచాయతీ గా ఏర్పాటు చేయాలని కోరారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పది జిల్లాలుగా ఉన్న రాష్ట్రాన్ని 33 జిల్లాలుగా ఏర్పాటు చేశారని, ఈ రెండు ఆవాసాలను కలిపి ఒక నూతన గ్రామ పంచాయతీని ఏర్పాటు చేసి హనుమకొండ జిల్లాలోనే కొనసాగిస్తే అభివృద్ధి జరిగే అవకాశం ఉంటుందనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో వేల్పుల రవి, బానోతు అశోక్, బానోతు అంజి, గుగులోతు శ్రీనివాస్, కొలుగూరి క్రాంతికుమార్, మిడిదొడ్డి సారయ్య, బానోతు రాజు, బానోతు తిరుపతి, మిడిదొడ్డి కొమురయ్య,రేణికుంట్ల రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.

పరకాల బీఆర్ఎస్ టికెట్ నాగుర్ల వెంకన్నకే కేటాయించాలి



నవతెలంగాణ-నడికూడ

బీఆర్ఎస్ పార్టీలో 2001 నుండి పనిచేస్తున్నటువంటి ఉద్యమకారుడు నాగుర్ల వెంకటేశ్వర్లుకు పరకాల ఎమ్మెల్యే టికెట్ కేటాయించాలని పరకాల నియోజక వర్గంలోని నడికూడ మండల ప్రజలు పార్టీ అధిష్టానాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్సీ పదవి ఇస్తానని ఇవ్వలేదని, మొన్న మేయర్ కూడా ఇస్తానని చివరి వరకు ఇవ్వలేదన్నారు. పార్టీని నమ్ముకొని పార్టీ జెండాలు మోసినవారిని పార్టీ పక్కన పెట్టి, కండువాలు మార్చుకొని ఇతర పార్టీల నుండి వచ్చినటువంటి వారికి పెద్దపీట వేస్తున్నారని అన్నారు. చట్టసభల్లో నాగుర్ల వెంకన్నకు ప్రాధాన్యత ఇవ్వాలని, జిల్లాలలో ఉన్నటువంటి నాగూర్ల అనుచరులకు నామినేటెడ్ పదవులలో అవకాశం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఛత్రపతి శివాజీ వారసులను కాపాడుకోవడం కూడా బిఆర్ఎస్ పార్టీకి ముఖ్యమని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఒకవేళ బిఆర్ఎస్ పార్టీ ఆరె కులస్తులకు స్థానం కల్పించకపోతే కులస్తులంతా ఐక్యతగా పనిచేసి, ఆరె లకు పెద్దపీట వేస్తున్నటువంటి పార్టీలకే మద్దతు ఇస్తారని హెచ్చరించారు. రైతులకు న్యాయం చేస్తున్నానని చెప్పే కేసీఆర్ రైతు బిడ్డ వెంకన్న కు న్యాయం చేయాలని అన్నారు.

ఉమ్మడి వరంగల్ జిల్లాలో పార్టీని బలోపేతం చేయడానికి ఊరురా జెండా గద్దెలు నిర్మించి తెలంగాణ నినాదాన్ని పల్లె పల్లెకు మోసుకెళ్లినటువంటి ఉద్యమకారుడు నాగుర్ల వెంకన్న అని అన్నారు. పార్టీకి విధేయుడుగా ఉన్నటువంటి నాగుర్ల వెంకన్నను చట్టసభల్లో ప్రాతినిధ్యం కలిగించేలా చేయాలని వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కి విజ్ఞప్తి చేశారు. పరకాల నియోజకవర్గ ప్రజలు నాగుర్ల వెంకటేశ్వర్లు వెంటఉన్నారని నాగుర్లకు టికెట్ వస్తే ప్రజలందరూ భారీ మెజార్టీతో గెలిపించుకుంటారని అన్నారు. రాబోయే ఎన్నికల్లో బీసీ బిడ్డగా ఒక రైతుబిడ్డగా నియోజకవర్గానికి చెందిన వ్యక్తిగా నాగుర్ల వెంకన్నకు అవకాశం కల్పించాలని నడికూడ మండల ప్రజలందరూ కేటీఆర్ కు విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో నడికుడ మండల బిఆర్ఎస్ నాయకులు, నాగూర్ల యువసేన, మండల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ప్రతీ ఇంటికి సంక్షేమ పథకాలు : ఎంపీపీ తిరుపతిరెడ్డి



నవతెలంగాణ-శాయంపేట

తెలంగాణ ప్రభుత్వహయాంలో సీఎం కేసీఆర్ ప్రతిఇంటికి సంక్షేమ పథకాలు అందజేస్తూ, అభివద్ధి పథంలో ముందుకు సాగుతున్నారని ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి అన్నారు. మండలంలోని కొప్పుల, గోవిందాపూర్ గ్రామాలలో గురువారం ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి ఇంటింటికి వెళ్లి సర్వేచేపట్టారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధి నినాదాలతో తెలంగాణ ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి ప్రత్యేక కృషితో భూపాలపల్లి నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తూ ముందంజలో ఉంచారన్నారు. మండల అభివృద్ధి కోసం కోట్లాది రూపాయల నిధులు కేటాయించారని, చలివాగుపై బ్రిడ్జి నిర్మాణం గండ్ర దంపతుల హయాంలోనే జరిగిందని గుర్తు చేశారు. చలివాగు ప్రాజెక్టు మరమ్మతుకు కోట్లాదిరూపాయల నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. ప్రతిపక్ష నేతలు గండ్ర దంపతులు చేస్తున్న అభివద్ధి చూసి ఓర్వలేక విమర్శలు గుప్పిస్తున్నారని, ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలు అధికార పార్టీకి బ్రహ్మరథం పట్టి గండ్ర దంపతులను భారీ మెజార్టీతో గెలిపిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు గంగుల మనోహర్ రెడ్డి, వైస్ ఎంపీపీ రామిశెట్టి లతాలక్ష్మారెడ్డి, సర్పంచ్‌లు గోలి మాధురి మహేందర్ రెడ్డి, బైరి శ్రీనివాస్, ఎంపిటిసిలు మేకల శ్రీనివాస్, వావిలాల వేణుగోపాల ప్రసాద్, మాజీ సర్పంచ్ తోట కుమారస్వామి, పరకాల ఏఎంసి మాజీ వైస్ చైర్మన్ రేణిగుంట్ల సదయ్య, పార్టీ మండల మాజీ అధ్యక్షుడు గుర్రం రవీందర్, సోషల్ మీడియా కన్వీనర్ మామిడి అశోక్, నాయకులు మధుసూదన్, రవీందర్, రాజేందర్, సుధాకర్, సారంగపాణి, భద్రయ్య, రాజు, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు మంజూరు చేసిన గండ్ర దంపతులకు రుణపడి ఉంటాం

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని పెద్దకోడపాక గ్రామం నుండి పరకాల హనుమకొండ ప్రధాన రహదారిలోని లలిత కన్వెన్షన్ హాల్ వరకు బీటీ రోడ్డు పునర్నిర్మాణం కోసం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, వరంగల్ జిల్లా జడ్పీ చైర్ పర్సన్ గండ్ర జ్యోతి ప్రభుత్వం నుండి కోటి రూపాయల నిధులు మంజూరు చేయించడం పై స్థానిక సర్పంచ్ అబ్బు ప్రకాష్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ నిధులతో బీటీ రోడ్డు పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారని, దసరా పండుగ లోపు పనులు పూర్తి చేస్తామని అధికారులు హామీ ఇచ్చినట్లు తెలిపారు. బీటి రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన గండ్ర దంపతులకు సర్పంచ్ ప్రకాష్ రెడ్డి ప్రత్యేక కతజ్ఞతలు తెలియజేశారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ-ఖానాపురం

మండలంలోని కొత్తూరు గ్రామంలో జాటోత్ చందు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధ పడుతూ మరణించారు. గురువారం మృతదేహాన్ని ఎంపీపీ వేములపల్లి ప్రకాష్‌రావు, ఒడిసిఎంఎస్ చైర్మన్ రామస్వామి నాయక్ సందర్శించి నివాళులర్పించారు. అనంతరంవారి కుటుంబానికి ఆర్థిక సహాయంగా రూ.5 వేలు అందించారు. వారివెంట సర్పంచ్ బూసరమ అశోక్ యాదవ్, ఆర్ఎస్ఎస్ కన్వీనర్ జాటోత్ బాలునాయక్, జాటోతు సదర్ లాల్, జేరిపోతుల కుమారస్వామి తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ నాయకుల పరామర్శ

కొత్తూరుకు చెందిన జాటోత్‌చందు అనారోగ్యంతో మరణించగా గురువారం మృతదేహాన్ని మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు సందర్శించి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం వారి కుటుంబానికి ఆర్థిక సహాయంగా రూ.5వేలు అందించి అండగా నిలిచారు. పరామర్శించిన వారిలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు శాఖమూరి హరిబాబు, బ్లాక్ కాంగ్రెస్ నెక్కొండ మాజీ అధ్యక్షులు ఎడ్ల జగన్మోహన్ రెడ్డి, కొత్తూరు గ్రామ పార్టీ అధ్యక్షుడు జాటోత్ నరసింహ, ఉపాధ్యక్షుడు మజ్జిగ అశోక్, మండల సహాయ కార్యదర్శి జంగిల్ రాజకుమార్, ఒకటో వార్డ్ నెంబర్ రాజు నాయక్, తదితరులు ఉన్నారు.

గడపగడపకు యువజన కాంగ్రెస్



నవతెలంగాణ-నల్లబెల్లి

మండలంలోని మామిండ్లవీరయ్యపల్లెలోమండల యువజన కాంగ్రెస్ ఆధ్వర్యం లో గురువారం గడపగడపకు యువజన కాంగ్రెస్ కార్యక్రమం మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు ప్రచారం నిర్వహించిన యువజన కాంగ్రెస్ నాయకులు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పురుషోత్తం సురేష్ మాట్లాడుతూ గ్రామంలోని గడపగడపకు కాంగ్రెస్ అనే నినాదంతో ప్రతి ఇంటికి వెళ్లి ప్రచారం నిర్వహిస్తూ ప్రభుత్వం చేసిన వైఫల్యాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి, కార్యదర్శి గాదె సుదర్శన్, బీసీసెల్ మండల ప్రధాన కార్యదర్శి నల్లగొండ సుధాకర్, భరత్, పెండ్లి గోవర్ధన్, పైడి, నరేష్, మల్లారెడ్డి, అమరేందర్, నరసింహారెడ్డి, రంజిత్, కష్ణ, తదితర మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తాత్కాలిక ఉపాధ్యాయ పోస్టుకు దరఖాస్తులు

నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రం లోని మోడల్ స్కూల్‌లో ఎకనామిక్స్ సబ్జెక్ట్ ను బోధించుటకు దరఖాస్తులు కోరుతున్నట్లు ప్రిన్సిపాల్ పి.శ్రీదేవి గురువారం తెలిపారు. ఎంఎ ఎకనామిక్స్, బిఈడి (ఇంగ్లీష్ మీడియం)లో పూర్తి చేసి వుండాలని, బోధనానుభవం కనీసం రెండు సంవత్సరాలు కలిగి వుండాలన్నారు.అర్హులైన అభ్యర్థులు ఈనెల 21లోపు నేరుగా పాఠశాలలో తమ దరఖాస్తులు అందజేయాలని, గతంలో దరఖాస్తులు చేసుకుని డెమో ఇచ్చినవారికి అవకాశం లేదని తెలిపారు.

తీజ్ ఉత్సవాల్లో కాంగ్రెస్ నేతలు



నవతెలంగాణ-పర్వతగిరి

వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం లోని ముడెత్తుల తండా, టి.సోమారం నల్లకుంట తండాలలో గురువారం జరిగిన తీజ్ ఉత్సవాల్లో మాజీ సీపీ, కాంగ్రెస్ నేత కెఆర్.నాగరాజు పాల్గొని గిరిజనులకు శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం నల్లకుంట తండాలో ఏర్పాటు చేసిన సమావేశం లో ఆయన మాట్లాడారు.రాష్ట్రంలో బీఆర్ఎస్ పాలనలో ప్రజలు పూర్తిగా విసిగి పోయారని,రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో కొత్త ప్రభుత్వ ఏర్పాటు కోసం వేచి చూస్తున్నారన్నారు. ప్రస్తుత బిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు కాలేదని,కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే పలు సంక్షేమపథకాలను ప్రజల్లోకి తీసుకురావడం ఖాయమని చెప్పారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కృషిచేయాలని, అధికమెజార్టీతో వర్ధన్నపేట నియోజక వర్గంలో జెండా ఎగురవేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్ నాయక్,జిల్లా ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు, మాజీ ఏఎంసి డైరెక్టర్ సునీల్‌రావు, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బొంపెల్లి దేవేందర్ రావు,నియోజక వర్గం సీనియర్ నాయకురాలు తొర్రి పద్మ ఎంపిటిసిలో బొట్ల మహేంద్ర, సరోజన భాస్కర్,పాషా, రాంచందర్,కనుకయ్యగౌడుగు బిక్షపతి,లచ్చు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివసేన రెడ్డి ఆదేశాల మేరకువరంగల్ పశ్చిమ నియోజకవర్గం 9వ డివిజన్ రాయపురా,ఇందిరానగర్ లో లివరంగల్ పశ్చిమ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కొడిపాక గణేష్ కుమార్ ఆధ్వర్యంలో యూత్ కాంగ్రెస్ డోర్ టు డోర్ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రేపల్లె శ్రీరంగనాథ్ కాంగ్రెస్ నాయకులు 9వడివిజన్ కాంటెస్ట్ కార్పొరేటర్ కత్తులు కవిత గారు,ఓబీసీ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ సందుపట్ల ధన్ రాజ్ గారు,5వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షురాలు గాండ్ల స్రవంతి, జమీరుద్దీన్, అజ్గర్, బుచ్చమ్మ, యువజన కాంగ్రెస్ నాయకులు సాంబరాజు హర్షవర్ధన్, బన్నీసాయి రాజ్, కత్తులు రోహన్, రోషన్, లక్కీ, సాకేత్, రుత్విక్, రాహుల్, ధీరజ్, రామకష్ణ, వినయ్, రుతిష్, అఖిల్, శ్రీరామ్నాయక్, బాబీ, నితిన్, వికాస్, ముషీబ్, ప్రదీప్, సందీప్, అస్లాం, రేవంత్, అనిత, శ్రావణి, గీత, పద్మ, వాణి, హేమలత, ఉష, రాణి, స్రవంతి, భాగ్యలక్ష్మి, కళావతి, తిరుమల, రేఖ, నాగరాణి తదితరులు పాల్గొన్నారు.



18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలి

జయశంకర్- భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా





నవతెలంగాణ-భూపాలపల్లి

18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించే దిశగా పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. గురువారం జిల్లా కేంద్రం లోని ప్రగతిభవన్ లో 18 -19 సంవత్సరాల యువతను ఓటరుగా నమోదు చేసే దిశగా జిల్లాలో ఉన్నత పాఠశాల, హెడ్ మాస్టర్‌లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశానికి ఆలస్యంగా హాజరైన పలు కాంప్లెక్స్ హెడ్ మాస్టర్‌ల పై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు, సదరు హెడ్ మాస్టర్‌ల వేతనం ఆపాలని సంబంధిత అధికారులకు సూచించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ... యువత ఎన్నికలలో పాల్గొన్ని మంచి నాయకత్వాన్ని ఎంచుకోవడం ముఖ్యమన్నారు. రాష్ట్ర అభివద్ధి, దేశ భవిష్యత్తు ఎన్నికలలో మనం ఎన్నుకునే నాయకుల పై ఆధారపడి ఉంటుందని అన్నారు. రాష్ట్రంలో మంచి ప్రభుత్వం, సానుకూల వాతావరణం, శాంతి భద్రతలు ఉండటం వల్ల దేశ, విదేశాల నుంచి భారి ఎత్తున పెట్టుబడులు వస్తున్నాయని అన్నారు. దేశంలో అధిక మొత్తంలో సామాజిక ఫించన్లు, ఆశా, అంగన్ వాడి కార్యకర్తల వేతనాలు అందిస్తున్నామని అన్నారు. ఎన్నికల అంశంలో యువతను భాగస్వామ్యం చేస్తూ ఓటు హక్కు వినియోగించేలా చూడాలని అన్నారు. భూపాలపల్లి నియోజకవర్గంలో 4,300 మంది ఓటర్లు 18-19ఏండ్లఓపు ఉన్నారని అన్నారు. జనాభా ప్రకారం ఆ సంఖ్య కనీసం 8 వేల వరకు ఉండాలని తెలిపారు. ఓటర్ నమోదు కార్యక్రమంలో యువతను మరింత భాగస్వామ్యం చేసే దిశగా విద్యాసంస్థలు సహకారం అందించాలని తెలిపారు. జెడ్పీ ఉన్నత పాఠశాలలో, కేజీబీవీలు తెలంగాణ ఆదర్శ పాఠశాలలు, బీసీ ఎస్సీ సంక్షేమ హాస్టల్స్, గిరిజన ఆశ్రమ పాఠశాలలో ప్రభుత్వ రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలలో 2019 నుంచి చదువుకున్న విద్యార్థుల జాబితా అందించాలని ఆదేశించారు. జిల్లాలో విద్యార్థుల జాబితా ఆగస్టు 19 లోపు అందించాలని, ప్రైవేటు విద్యాసంస్థల్లో చదువుకున్న విద్యార్థుల వివరాలు సైతం అందించాలన్నారు. 18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించే దిశగా పకడ్బందీ చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లావ్యాప్తంగా ప్రభుత్వ ప్రైవేట్ విద్యా సంస్థల్లో పనిచేస్తున్న సిబ్బంది టీచర్లు ఓటర్లుగా నమోదు చేసుకున్నారు లేదో పరిశీలించాలని, ఓటరుగా నమోదు చేసుకోకుంటే వెంటనే నమోదు చేసి ఓటర్ ఐడి కార్డులు అందించే దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రైవేట్ పాఠశాలలు ఐటీఐ ఇంటర్ డిగ్రీ కళాశాలలో విద్యార్థుల వివరాలు పకడ్బందీగా సేకరించాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఆర్‌డిఓ రమాదేవి, జెడ్పీ సీఈఓ విజయలక్ష్మీ పాల్గొన్నారు.

రోడ్డు మరమ్మతులకు సహకరించాలి

జిల్లాలో అధిక లోడుతో రవాణా అవుతున్న బొగ్గు,మరియు ఇసుక లారీలతో పాడవుతున్న రోడ్ల ను మరమ్మతులు చేపట్టడానికి సింగరేణి యాజమాన్యం, లారీ యజమానుల సంఘాలు సహకరించాలని కోరారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో మైనింగ్,సింగరేణి,లారీ అసోసియేషన్‌తో సమీక్షా నిర్వహించి కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలో రవాణా అవుతున్న బొగ్గు ఇసుక లారీల అధిక లోడ్‌తో దెబ్బ తింటున్న రోడ్ల మరమ్మతులకు సహకరించాలని అన్నారు. ఇందుకు అనుగుణంగా సింగరేణి లారీ యాజమాన్యం సానుకూలంగా స్పందించి త్వరలోనే అన్ని లారీ సంఘాల యాజమాన్యంతో మాట్లాడి తమవంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, సింగరేణి అధికారులు, లారీ అసోసియేషన్, మైనింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



ఈవీఎంలపై అవగాహన

నవతెలంగాణ-గణపురం

గణపురం మండలం కేంద్రంలో ఈవీఎంలపై గురువారం అవగాహన కల్పించారు. ప్రభుత్వం ప్రజలు ఓట్లు ఈవీఎంల ద్వారా ఎలా వేయాలో డెమోతో అవగాహన కల్పించారు .ఆర్ఐ రహీం పాష ఆధ్వర్యంలో వీధి వీధికి తిరిగి అవగాహన కల్పించారు. ఈవీఎంలలో తమ అభ్యర్థి నచ్చినవారికి ఏ విధంగా ఓటు వేయాలో తెలియచెప్పారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఓటు వేసేందుకు ముందస్తుగా గ్రామాలలో ఈవీఎంలపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ రాజేందర్. రెవెన్యూ సిబ్బంది మల్లేష్. తదితరులు పాల్గొన్నారు

యూత్ కాంగ్రెస్ మంథని నియోజకవర్గ ఇన్‌చార్జిగా బండ కిశోర్‌రెడ్డి

నవతెలంగాణ-మల్హర్‌రావు



మంథని నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఇంచార్జిగా యూత్ కాంగ్రెస్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా ఉన్న మండ లంలోని పెద్దతూండ్ల గ్రామానికి చెందిన బండ కిశోర్ రెడ్డిని నియోజకవర్గ ఇన్‌చార్జిగా నియమించారు. గురువారం యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జిగా ఆయనను నియమించడం జరిగింది. రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని అన్ని ప్రచా ర కార్యక్రమాల కోసం నియమించినట్టు యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఇన్‌చార్జి సురభి ద్వివేది, రాష్ట్ర అధ్యక్షులు శివసేన రెడ్డి గురువారం తెలిపారు. ఈ సందర్భంగా తన నియమకానికి సహకరించిన ఏఐసీసీ కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే శ్రీధర్ బాబు, యువనేత శ్రీను బాబుకు,యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేన రెడ్డికి కిషోర్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

నాగ వీధిలో కొనసాగుతున్న శానిటేషన్

నవతెలంగాణ-గణపురం



గణపురం మండల కేంద్రంలోని నాగవీధి ఫైడ్ బాన్ కాలనీలో గత రెండు రోజులుగా శానిటేషన్ పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. గురువారం శానిటేషన్ పనులను జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాలలో పారిశుద్ధ పనులు సక్రమంగా ఉండాలన్నారు. వీధుల వెంట చెత్త చెదారం లేకుండా చూసుకోవాలన్నారు. ఎప్పటికప్పుడు బ్లీచింగ్ పౌడర్ చల్లాలని, దోమల మందు పిచికారి చేయాలన్నారు. ప్రజలు వారి ఇంటి ముందు చెత్తాచెదారం లేకుండా చూసుకోవాలన్నారు. ఇంటి ముందు చెత్త ఉంటే ఫైన్ వేస్తామని హెచ్చరించారు. ఎవరైనా ప్లాట్లు కొన్న స్థలంలో చెట్లు మొలిస్తే వాటిని, తొలగించాలని, లేదంటే రూ.2000 ఫైన్ వేసి నోటీసులు జారీ చేస్తామన్నారు. అవసరమైతే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌ఓ కొమురయ్య, ఈవోపీఆర్డి హరిచంద్రరెడ్డి, పంచాయతీ కార్యదర్శి విజేందర్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సర్వాయి పాపన్నగౌడ్ జయంతి

నవతెలంగాణ-గణపురం



మండల కేంద్రంలోని గీత పారిశ్రామిక సహకార సంఘం ఆవరణలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అమరుల యాదిలో జయంతి వేడుకలను గురువారం ఘనంగా జరుపుకున్నారు. సర్వాయి పాపన్న విగ్రహానికి పూల మాలలు వేసి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమానికి కల్లు గీత కార్మిక సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కన్వీనర్ బత్తిని శివశంకర్‌గౌడ్, సర్పంచ్ నారగన్ దేవేందర్‌గౌడ్, ఎంపీటీసీ శివశంకర్ గౌడ్ హాజరై మాట్లాడారు. సర్వాయి సర్వాయి పాపన్న గౌడ కులంలో పుట్టడం అదృష్టం అన్నారు. ఆయన ఆశయాలు కొనసాగించాలని కోరారు. ఆయన చేసిన అభివృద్ధి పనులు మన పిల్లలకు తెలియచెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వడ్లకొండ నారాయణ గౌడ్, సొసైటీ అధ్యక్షులు మామిండ్ల వెంకటేశ్వర్లు గౌడ్, జేఏసీ జిల్లా కార్యదర్శి గాజర్ల చింటూ గౌడ్, కేజీ కేఎస్ జిల్లా నాయకులు అరెల్లి శంకర్ గౌడ్, ముక్కెర సాయిలు గౌడ్, మార్క కుమార్ గౌడ్, మచ్చిక ఆదినారాయణ గౌడ్, నరసింహ స్వామి గౌడ్, మార్క చిన్న మొగిలి గౌడ్, పోశాల రాజయ్య గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలతో ఎంతో మేలు

బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చల్ల నారాయణరెడ్డి

నవతెలంగాణ- కాటారం



కాటారం మండలం గుండ్రాత్ పల్లి గ్రామపంచాయతీ పరిధి మల్లారం, గంగపురి గ్రామంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కాటారం పీఏసీఎస్ చైర్మన్ చల్లా నారాయణరెడ్డి చేపట్టిన గడపగడపకు పాదయాత్ర గురువారం 16వ రోజుకు చేరుకుంది. గ్రామాలలో ప్రతి గడప గడపకు వెళ్లి వారి కష్టాసుఖాలను తెలుసుకొని తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి వివ రించారు. సంక్షేమ పథకాలతో ఎంతోమందికి మేలు జరుగుతుందని ఆయన అన్నారు. దేశంలోనే సంక్షేమ పథకాలు, అభివృద్ధిలో తెలంగాణ రాష్ట్రం మొదటి స్థానంలో నిలిచిందని పేర్కొన్నారు. గృహలక్ష్మి, రైతుబంధు, రైతుబీమా, కళ్యాణ లక్ష్మి, కెసిఆర్ కిట్టు, షాది ముబారక్ లాంటి సంక్షేమ పథకాలు అందిస్తున్న కేసీఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రిగా గెలిపించుకునే బాధ్యత మంథని నియోజకవర్గ ప్రజలతోపాటు తెలంగాణ ప్రజలందరిదని అన్నారు. గడప గడపకు పాదయాత్రలో భాగంగా పలు కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. తోడే వీరన్న, అయిత వీరారెడ్డి, చల్ల వాసు, రామ్ శెట్టి తిరుపతి, దుర్గం తిరుపతి, ప్రశాంత్ తదితరులు ఉన్నారు.

రోసా రూ.5లక్షల ఆర్థిక సహాయం

నవతెలంగాణ-గోవిందరావుపేట



మండలంలోని ప్రాజెక్టు నగర్ వస్రా టప్పమంచ, మొట్లగడెం గ్రామాలకు చెందిన 80 కుటుంబాల వరద బాధితులకు రోసా రెసిడెన్షియల్ ఓల్డ్ స్టూడెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో టీ టీ డ బ్ల్యూ ఆ ర్ ఎ స్ ఏటూరునాగారం స్కూల్ అధ్వర్యంలో గురువారం రూ.5లక్షల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఎటూరునాగారంలో కలసి చదువుకున్న పూర్వ విద్యార్థులు, గురువులు కలసి వరద బాధితులకు సహాయం చేయడం కోసం విరాళాలు సేకరించి అందజేశారు. అనంతరం రోసా అధ్యక్షుడు చాప బాబుదొర మాట్లాడుతూ వరదల్లో సర్వస్వం కోల్పోయిన వారికి అండగా ఉంటామన్నారు. వరదల సమయంలో సేవలందించిన యూత్ సభ్యులను, సర్పంచ్ సమ్మయ్యని అభి నందించారు. భవిష్యత్ లో ఇలాంటి విపత్తుల సమయంలో జాగ్రత్తగా ఉండాలన్నారు. ప్రిన్సిపాల్ టీవీ రాజు మాట్లాడుతూ వరదల అనంతరం వచ్చే వ్యాధుల నుండి రక్షించుకోవాలన్నారు. జీఎస్ రాజానాయక్ మాట్లాడుతూ వరదల సమయంలో ప్రభుత్వం చెప్పిన విధంగా ముందుగానే సురక్షిత ప్రాం తాలకు వెళ్లి ఉంటే చనిపోయిన ముగ్గురి ప్రాణాలు దక్కేవన్నారు. ఈ కార్యక్రమంలో గురువులు ఓం బ్రమ్మమ్, రాం బ్రమమ్మ, ప్రిన్సిపాల్ రాజు, కోశాధికారి సక్రునాయక్, కొమరం ప్రభాకర్, పురుషోత్తం, హిసిలాల్, వెంకట్, బాబూరావు, తదితరులు పాల్గొన్నారు.

సెకండ్ ఏఎన్ఎంలను రెగ్యులరైజ్ చేయాలి : ఎమ్మెల్యే సీతక్క

నవతెలంగాణ - ములుగు



ఎంపిహెచ్ఏ నోటిఫికేషన్ రద్దు చేసి సెకండ్ ఏఎన్ఎం లందరిని యాదవిధిగా రెగ్యులర్ చేయాలనీ ఎమ్మెల్యే సీతక్క ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో జరుగుతున్న సమ్మె మూడవ రోజు గురువారం సీతక్క సంఘీభావం తెలిపి ఏఎన్ఎం లకు మద్దతుగా మాట్లాడారు. అంతక ముందు ఏఎన్ఎమ్స్ మోకాళ్లపై నిల్చొని నిరసన వ్యక్తం చేశారు.గత 20 సంవత్సరాలుగా పనిచేసిన ఏఎన్ఎంలు పరీక్షలు రాసి సెలెక్ట్ కావాలని ప్రభుత్వ విధించిన షరతులు బేషరతుగా ఉపసంహరించుకొని యధావిధిగా ఏఎన్ఎం లను రెగ్యులరైజేషన్ చేయాలని ఆమె డిమాండ్ డిమాండ్ చేశారు. మీ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం పోరాడాలని అన్నారు.మీ పోరాటానికి అండగా ఉంటామని అన్నారు. ప్రభుత్వం నిర్లక్ష్యం విధానడాలని అన్నారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నేతలు చింతనిపుల భిక్షపతి, గొల్లపల్లి రాజేందర్ గౌడ్ సిఐటియు జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్, ఏ ఎన్ ఎం లు మంజుల, జమున, తిరుమల, భాగ్య శ్రీలత, నాగరాణి, సులోచన, సుజాత, సీత, లలిత, సారమ్మ ఉషా, నర్సమ్మ, రమ, సమ్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండాలి

కన్నాయిగూడెం పీహెచ్‌సీ వైద్యాధికారి అభినవ్

నవతెలంగాణ-ములుగు(కన్నాయిగూడెం)



మారుమూల ఏజెన్సీ ప్రాంతా ప్రజలు వర్షాకాల మాసాల్లో ఇటీవల కురు స్తున్న వర్షాల కారణంగా ముందస్తు చర్యల్లో భాగంగా ప్రభుత్వ ఉన్నతా వై ద్యాధికారుల ఆదేశాల మేరకు డెంగ్యూ, మలేరియా, వైరల్ ఫీవర్, తదితర సీజనల్ వ్యాధులు వ్యాపించే అవకాశం ఎక్కువ ఉన్నందున ప్రజలు అప్ర మత్తంగా ఉండాలని పీహెచ్‌సీ వైద్యాధికారి అభినవ్ తెలిపారు.గురువారం ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు కాచి (గోరు వెచ్చగా) చల్లార్చిన మంచి నీటిని తాగాలని, పరిసరాల పరిశుభ్రత పాటించాలని అన్నారు. పరిసరాల్లో నిల్వ నీరు ఉంచకుండా దోమలు వ్యాప్తి చెందకుండ జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. స్థానిక పీహెచ్‌సీలో రక్త, మూత్ర, వివిధ పరీక్షలు, పరికరాలు అందుబాటులో ఉన్నాయన్నారు. జ్వరం వస్తే నిర్లక్ష్యం వహించకుండా వెంటనే రక్త, మూత్ర పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఏదైనా అనారోగ్య సమస్య సంభవిస్తే అత్యవసర సమయంలో 108, సేవలు, సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

గాంధీ సినిమా వీక్షించిన 400 మంది విద్యార్థులు

జిల్లా విద్యాశాఖ అధికారి జి పాణిని

నవతెలంగాణ - ములుగు



జిల్లాలోనీ రెండు సినిమా థియేటర్‌లలో 400 మంది విద్యార్థులు మూడవ రోజు ప్రదర్శించిన గాంధీ చిత్రాన్ని గురువారం వీక్షించారని జిల్లా విద్యా శాఖ అధికారి జి పాణిని తెలిపారు. జిల్లాలోని వేంకటేశ్వర టాకీస్, ఏటూరు నాగారం, తిరుమల కళమందిర్, ములుగు థియేటర్లలో గాంధీ చిత్రాన్ని ప్రదర్శించగా 400 మంది విద్యార్థినీ, విద్యార్థులు వీక్షించినట్లు ఆయన తెలిపారు. గాంధీ చిత్రం వీక్షించే విద్యార్థుల కోసం మండల విద్యాశాఖ అధికారులకు, ప్రధానోపాధ్యాయులకు పలు ఆదేశాలు జారీ చేసి నట్లు తెలిపారు. విద్యార్థులను థియేటర్‌ల వద్దకు ఉచితంగా తీసుకెళ్ళి క్షేమంగా వారి గమ్యస్థానాలకు చేర్చడం జరిగిందని అన్నారు. వజ్రోత్సవాల ముగింపు ఉత్సవాల సందర్భంగా కూడా దేశ స్వాతంత్రం కోసం ఎంతో పోరా డిన మహాత్మా గాంధీ జీవిత చరిత్రను తెలియజేసే గాంధీ చిత్రాన్ని విద్యార్థు లకు మాత్రమే కాకుండా వారి తల్లిదండ్రులు, సాధారణ ప్రజలు కూడా వీక్షించేలా ప్రభుత్వం ఏర్పాట్లు చేసిందని అన్నారు. 24 వ తేదీ వరకు ఉదయం 10గంటల నుండి మధ్యాహ్నం 1.30గంటలకు వరకు చిత్ర ప్రద ర్శన ఉంటుందని తెలిపారు. 20వ తేదీన ఆదివారం చిత్ర ప్రదర్శన ఉండదని తెలిపారు. మిగతా రోజుల్లో జిల్లాలోని ప్రజలు ఈ చిత్రాన్ని తిలకించి జాతీయతా భావాన్ని చాటాలని ఆయన తెలిపారు.

గిరిజన ప్రాంతాల అభివృద్ధికి పెద్దపీట

ఏటూర్‌నాగారం ఐటీడీఏ పీవో అంకిత్

నవతెలంగాణ -మహాముత్తారం

గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేసిందని ఏటూర్‌నాగారం ఐటీడీఏ పీవో అంకిత్ అన్నారు. గురువారం నాబార్డ్ వారి ఆర్థిక సహకారంతో షార్ప్ సంస్థ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న సమగ్ర గిరిజన అభివృద్ధి పథకం మాతోట కార్యక్రమం నిర్వహించారు.మహాముత్తారం మండలంలోని తొమ్మిది గ్రామాలు పెగడపల్లి కనుకునూర్, సింగంపల్లి ,సింగారం, రెడ్డిపల్లి ,రేగుల గూడెం, ప్రేమ్‌నగర్, బోర్ల గూడెం పీకే స్తంభంపల్లి గ్రామాల్లో 400 మంది రైతులు, 100మంది భూమి లేని నిరుపేదలను గుర్తించి ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. 150 ఎకరాలలో మామిడి, జామ పండ్ల మొక్కల కోసం గుంతలు తీయించారు. అనంతరం మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రేమ్ నగర్ గ్రామపంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఐటీడీఏ పీవో అంకిత్ పాల్గొని మాట్లాడారు. రైతుల పండ్లతోటలకు బోర్లు, విద్యుత్ సౌకర్యం కల్పిస్తామని అన్నారు. గిరిజనులకు, పండ్ల తోటలు వేసుకునే రైతులకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. నాబార్డ్ డీడీఎం రవి చైతన్య మాట్లాడుతూ.. నాబార్డు ద్వారా వివిధ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని అన్నారు. భూమి,నీటి,సంరక్షణతో పాటు జీవనోపాదుల అభివృద్ధికి సమగ్ర గిరిజన అభివృద్ధి పథకాన్ని తీసుకొచ్చామని తెలిపారు. ఈ సమావేశంలో షార్ప్ సంస్థ సీఈఓ కెయన్ చారి, జెడ్పీటీసీ శారద, ఎంపీపీ సుభద్ర గ్రామ సర్పంచ్ రమ్య, ఉపసర్పంచ్ వెంకటేష్, షార్ప్ సంస్థ ప్రోగ్రాం మేనేజర్ పి నరసింహచారి, సిబ్బంది పి యాదగిరి, ఎస్ అశోక్, పి దామోదర్, శరత్ తదితరులు పాల్గొన్నారు.



మా భూములు మాకు ఇప్పించాలి

తాసిల్దార్‌కు దళిత కుటుంబాల వినతి

నవతెలంగాణ-మహాదేవపూర్



మండలంలోని సూరారం గ్రామానికి చెందిన దళిత కుటుంబాలు గురువారం మా భూములు మాకు ఇప్పించాలని తాసిల్దార్‌కు వినతిపత్రం అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ మండలంలోని సూరారం గ్రామ శివారులోని 279 సర్వే నెంబరులోని భూమి గత 30 సంవత్సరాలుగా 120 దళిత కుటుంబాలు వ్యవసాయం చేసుకుంటున్నారని తెలిపారు. గత ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్ ప్రభుత్వంలో తాసిల్దార్ కార్యాలయం నుండి ఒక్కొక్కరికి 18 గుంటల చొప్పున పొజిషన్ సర్టిఫికెట్లు ఇచ్చారని అన్నారు. అప్పటినుండి సాగులో ఉన్న తమ భూములను పది రోజుల నుండి అటవీశాఖ అధికారులు దౌర్జన్యంగా భూమిని ట్రాక్టర్లతో దున్ని మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి తమపై దౌర్జన్యంగా దాడి చేస్తున్న అటవీ శాఖ అధికారులపై చర్యలు తీసుకొని, తమ భూములు తమకు ఇప్పించాలని కోరారు. అంతకుముందు సూరారం నుండి మహాదేవపూర్ తాసిల్దార్ కార్యాలయం వరకు వరకు పాదయాత్ర నిర్వహించి ధర్నా చేసి తాసిల్దార్‌కు వినతిపత్రం అందజుశారు. ఈ కార్యక్రమంలో కొయ్యల మల్లయ్య తూటిచర్ల దుర్గయ్య, జిల్లేల నాగరాజు, తూటిచర్ల శేఖర్, కొయ్యల శ్రీనివాస్ మందపెల్లి వెంకటస్వామి, కొయ్యల మహేష్, మహిళలు తుడిచర్ల లక్ష్మి, మల్లక్క, సమ్మక్క రజిత తోపాటు పలువురు పాల్గొన్నారు.

గిరిజనుడికి ఐటీడీఏ పీఓ ఆర్థికసాయం

నవతెలంగాణ-ఏటూర్‌నాగారం ఐటిడిఏ



బ్రెయిన్ స్ట్రోక్‌తో చికిత్స పొందుతున్న గిరిజన కుటుంబానికి ఐటీడీఏ పీవో 25 వేల రూపాయల చెక్కు పంపిణీ చేశారు. కన్నాయిగూడ మండలం ఐలాపూర్ గ్రామానికి చెందిన మల్లెల లక్ష్మయ్య కుమారుడు గంగాధర్ బ్రెయిన్ స్ట్రోక్‌తో హైదరాబాద్ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ విషయంపై లక్ష్మయ్య గురువారం పిఓ దృష్టికి తీసుకెళ్లాడు .వెంటనే స్పందించిన పిఓ లక్ష్మయ్యకు వైద్య సహాయం కింద 25 వేల రూపాయల చెక్కును అందించారు. లక్ష్మయ్య ఐటిడిఏపిఓకు కృతజ్ఞతలు తెలిపారు. తాడ్వాయి మండలంలోని కాటాపురం గ్రామానికి చెందిన దేవి దాస్ నేపాల్ లో జరిగే ఇంటర్నేషనల్ కబడ్డీ టోర్నమెంట్లో పాల్గొన డంతో పిఓ 20వేల రూపాయల చెక్కును ఆ క్రీడాకారుడికి అందజేశారు. కార్యక్రమంలో ఏపీ వసంతరావు, స్టాటిస్టికల్ అధికారి రాజ్ కుమార్, తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షుడు బాలకృష్ణ పాల్గొన్నారు.

పీడీఎస్ బియ్యం పట్టివేత ఒకరిపై కేసు : ఎస్సై రమేష్

నవతెలంగాణ-చిట్యాల

అక్రమంగా తరలిస్తున్న పీడీఎస్ బియ్యాన్ని పట్టుకొని ఒకరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై జె రమేష్ గురువారం తెలిపారు. మండలంలోని జూకల్ గ్రామంలో పోలీస్ సిబ్బంది తో తనిఖీ చేస్తుండగా బొలియరో వాహనంలో అక్రమంగా పీడీఎస్ బియ్యాన్ని తరలిస్తున్న ఇద్దరిని కదం రాజు కనిక తిరుపతి అనే వ్యాపారులను పట్టుకొని విచారించారు. ఐదు క్వింటాళ్ల బియ్యాన్ని రేషన్ కార్డు హోల్డర్ వద్ద తక్కువ రేటుకు కొనుగోలు చేసి వాహనంలో మహారాష్ట్రకు తరలించి అధిక రేట్లకు అమ్ముతున్నట్లు తెలపడంతో వారిని అదుపులోకి తీసుకున్నారు. ఇద్దరిపై కేసు నమోదు చేసి వాహనాన్ని స్వాధీన పరుచుకున్నట్లు ఎస్సై తెలిపారు. అక్రమంగా రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేసి ఇతర ప్రాంతాలకు తరలిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్ఐ జే రమేష్ హెచ్చరించారు.

మహాదేవపూర్ తాసిల్దార్‌గా లక్ష్మీరాజయ్య

నవతెలంగాణ-మహాదేవపూర్



మహదేవపూర్ తాసిల్దార్‌గా లక్ష్మీరాజయ్య గురువారం తాసిల్దార్ కార్యాలయంలో పదవి బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేసిన తాసిల్దార్ మాధవి కమలాపూర్ బదిలీ కాగాడిప్యూటీ తాసిల్దార్‌గా ఉన్నకష్ణ ఇన్‌చార్జిగా పనిచేస్తుండగా మంచిర్యాల జిల్లాభీముని డిప్యూటీ తాసిల్దార్‌గా పనిచేస్తున్న లక్ష్మీ రాజయ్య ప్రమోషన్ పై మహాదేవపూర్ తాసిల్దార్‌గా ప్రభుత్వం నియమించింది. డిప్యూటీ తాసిల్దార్ కృష్ణ నూతన తాసిల్దార్‌కు బాధ్యతలు అప్పజెప్పారు. దీంతో లక్ష్మీ రాజయ్య బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా డిప్యూటీ తాసిల్దార్ నూతన తాసిల్దార్‌ను సన్మానించారు. తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది అరుణ్, సాయి, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



న్యూట్రిషన్ కిట్లు పంపిణీ

నవతెలంగాణ-మహాదేవపూర్

మండలంలోని అంబట్‌పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ జగదీష్ ఖన్నా ఆధ్వర్యంలోగ సరువారం వివిధ గ్రామాలలో నుండి ఆసుపత్రికి వచ్చిన గర్భిణిలకు న్యూట్రిషన్ కిట్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ యండి మాషాక్ అలీహెచవి, టి నిర్మల మేరి, హెల్త్ అసిస్టెంట్ కె సత్యనారాయణ, ఆశ వర్కర్లు నాగలక్ష్మి, సరస్వతి, పద్మ శ్రీలత, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ-టేకుమట్ల

మండలంలోని కస్తూర్బా గాంధీ ఆశ్రమ పాఠశాలలో గురువారం వెలిశాల పీహెచ్‌సీ డాక్టర్ ఆశాజ్యోతి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులందరికీ వైద్య పరీక్షలు నిర్వహించి, 100 మంది విద్యార్థులకు రక్త నమూనాలు సేకరించి విద్యార్థులందరికీ మందులు పంపిణీ చేసినట్లు డాక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులందరూ సమయానికి సరిగా తినాలని, మానసిక ఒత్తిడికి గురికాకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్ వి సంగీత, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు కృష్ణవేణి, రమాదేవి, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల మార్కెట్ డైరెక్టర్‌గా ఎండీ అహ్మద్

నవతెలంగాణ-చిట్యాల



చిట్యాల మార్కెట్ డైరెక్టర్‌గా ఎండీ అహ్మద్‌ను ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ఆదేశాల మేరకు నియమించినట్టు సర్పంచ్ గసిరెడ్డి సాయి సుధాకర త్నాకర్ రెడ్డి తెలిపారు గురు వారం మండలంలోని నవపేట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎండి అహ్మద్‌ను చిట్యాల మార్కెట్ డైరెక్టర్‌గా నియామకం చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, జెడ్పీటీసీ సాగర్‌కు అహ్మద్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకంతో డైరెక్టర్‌గా నియామకమైనందుకు మండల నాయకులు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు.

లారీని ఢీకొన్న బైక్.. ఒకరు మృతి

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

లారీనీ వెనుక నుండి బైక్ ఢీకొన్న ఘటనలో ద్విచక్ర వాహనదారుడు మృతి చెందిన సంఘటన జిల్లా కేంద్రంలో గురువారం చోటుచేసుకుంది. భూపాలపల్లి పోలీసులు తెలిపిన ప్రకారం భూపాలపల్లి పట్టణానికి చెందిన వాంకుడోత్ కృష్ణ (51) పని నిమిత్తం తన ద్విచక్ర వాహనంపై వెళుతుండగా బాంబుల గడ్డ సమీపంలోని ఈ బైక్ షోరూం వద్ద టిప్పర్ లారీ రోడ్డుపై ఎలాంటి ఇండికేషన్ లేకుండా పార్కు చేసి ఉండగా వెనక వైపు నుంచి ఢీకొట్టాడు. దీంతో కృష్ణ తలకు గాయమై అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడి భార్య సుగుణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.



టీపీసీసీ రేవంత్‌రెడ్డిని కలిసిన కాంగ్రెస్ యువ నాయకులు

నవతెలంగాణ-గూడూరు



తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఎనుముల రేవం త్‌రెడ్డిని గురువారం హైదరాబాదులో కాంగ్రెస్ పార్టీ యువ నాయ కులు బుడిగే సతీష్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు. మహ బూబబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న కార్యక్ర మాలను ఈసందర్భంగా తెలియజేశారు. మహబూబబాద్ నియో జకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు.

మెడికల్ సీట్ సాధించిన హర్షితకు ఘన సన్మానం

నవతెలంగాణ-కేసముద్రంరూరల్



కేసముద్రం మండల కేంద్రంలో మండల పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో దేవులపల్లి రమే ష్-భాగ్యలక్ష్మి దంపతుల కూతురు హర్షితను కాకతీయ మెడికల్ కాలేజీలో పీజీ గైనకా లజిస్ట్‌లో సీటు సాధించిన సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్తులో ఉన్నత చదువులు చదివి ప్రజలకు ఉన్నతమైన వైద్య సేవలు అందించాలని ఆకాం క్షించారు. ఈకార్యక్రమంలో మండల సంఘ అధ్యక్షుడు సామల నర్సయ్య, ప్రధాన కార్యదర్శి దాసరి శ్రీనివాస్, కోశాధికారి మామిడాల శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు చిట్యాల వీరన్న, పట్టణ యూత్ అధ్యక్షుడు చలమల్ల కిరణ్, పట్టణ కోశాధికారి మిడితనపల్లి ప్రకాష్, సంఘ భవన నిర్మాణ కన్వీనర్ సామల రమేష్, ఈగ రాము తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ



నవతెలంగాణ-బయ్యారం

మండలంలోని ఉప్పలపాడు గ్రామ పంచాయతీకి చెందిన బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ ఉపాధ్యక్షులు వీసరపు విజయనందరెడ్డి తండ్రి వీసారపు రంగారెడ్డి ఇటీవల మరణించడంతో వారి కుటుంబాన్ని గురువారం ఇల్లందు ఎమ్మెల్యే భానోత్ హరిప్రియ నాయక్ పరామర్శించి, ఆయన చిత్రపటానికి నివాళులర్పించి, వారి కుటుంబాని ఓదార్చారు. అదేగ్రామ పంచాయతీకి చెందిన గ్రామ పంచాయతీ పంప్ ఆపరేటర్ భయ కృష్ణ ఇటీవలే అనారోగ్యంతో మరణించగా వారి స్వగృహానికి వెళ్లి కుటుంబాన్ని పరామర్శించి రూ.5,000వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు, వైస్ ఎంపీపీ తాత గణేష్, సొసైటీ వైస్ చైర్మన్ గంగుల సత్యనారాయణ, మండల ప్రధాన కార్యదర్శి బత్తిని రామ్మూర్తి, ఉపాధ్యక్షులు తిరుమల ప్రభాకర్‌రెడ్డి, యూత్ అధ్యక్షులు బానోత్ లక్ష్మన్‌నాయక్, యూత్ ప్రచార కార్యదర్శి రేపాకుల వెంకన్న, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు ఇస్లావత్ వీరన్న, ఉప్పలపాడు మాజీ సర్పంచ్ బానోత్ రంగిలాల్, ప్రచార కార్యదర్శి దార రఘుపతి, పొట్టి కృష్ణ, కృష్ణారెడ్డి, జాల లింగన్న, నాగన్న, కృష్ణ, రాము తదితరులు పాల్గొన్నారు.


శ్రీరాములు మృతి పార్టీకి తీరని లోటు



నవతెలంగాణ-కొత్తగూడ

శ్రీరాములు అకాల మరణం బీఆర్ఎస్ పార్టీకి తీరని లోటని ములుగు జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి అన్నారు. మండలంలోని గుంజేడు గ్రామానికి చెందిన గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి సిరబోయిన శ్రీరాములు గురువారం గుండెపోటుతో మరణించడంతో మండల అధికార ప్రతినిధి బానోతు నెహ్రూ ద్వారా సమాచారం తెలుసుకొని మహబూబాబాద్ జిల్లా కేంద్రం నుండి హుటాహుటిన గుంజేడు గ్రామానికి చేరుకొని సిరబోయిన శ్రీరాములు మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పార్టీ కోసం అహర్నిశలు కృషి చేసిన మాపార్టీ నాయకుడు శ్రీరాములు కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామన్నారు. వారి కుటుంబానికి ఏసమస్య వచ్చినా అందుబాటులో నేనున్నానని చెప్పారు. అనంతరం శ్రీరాములు కుటుంబసభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వారి వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షులు కొమ్మనబోయిన వేణు, మండల అధికార ప్రతినిధి బానోత్ జవహర్ లాల్ నెహ్రూ, సర్పంచ్ అజ్మీర రజిత రమేష్ నాయక్, ఉప సర్పంచ్ సిరబోయిన శ్రీను, బీఆర్ఎస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు ఈసం స్వామి, ఎస్సీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి సిరిగిరి సురేష్, ఆవుల రమేష్, దారం సమ్మయ్య, దస్తగిరి, పసుల గట్టయ్య, జిమ్మిడి శ్రీనివాస్, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అర్హులైనవారందరికీ గృహలక్ష్మీ రేషన్ కార్డులివ్వాలి



నవతెలంగాణ-బయ్యారం

రాష్ట్రంలో అర్హులైన నిరుపేదలందరికి గృహలక్ష్మి పథకం వర్తింప చేయాలని, రేషన్‌కార్డులు లేని వారికి కార్డులు ఇవ్వాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యవర్గ సభ్యులు మండ రాజన్న, మండల కార్యదర్శి నంబూరి మధులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం స్థానిక వేజేళ్ళ సైదులు రావు భవనంలో తుడుసు యాదగిరి అధ్యక్షతన మండల కమిటీ సమావేశం జరిగింది. ఈసమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ వచ్చి పది సంవత్సరాలు కావస్తున్నా పేదవాడి సొంత ఇంటి కల కలగానే మిగిలిందని ఆవేదన వ్యక్తం చేశారు. డబుల్ బెడ్ రూం ఇండ్లు కట్టిస్తామని చెప్పిన కెసిఆర్ మాట నిలుపుకోలేదన్నారు. ఇప్పుడు గృహలక్ష్మి అంటూ పేద ప్రజల్లో కొత్త ఆశలు రేకిస్తున్నారని తెలిపారు. ఈపథకాన్నయినా అర్హులైనవారందరికీ వర్తింపజేయాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా ఇండ్ల నిర్మాణానికి కనీసం రూ.ఐదు లక్షలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో కనీసం రేషన్ కార్డులు కూడా జారీ చేయలేని ప్రభుత్వమని వారు ఎద్దేవా చేశారు. తెలంగాణ వచ్చిన తర్వాత పుట్టిన పిల్లవాళ్ళకి నేటికీ రేషన్ కార్డులో పేరు నమోదు కాలేదని, ప్రతి పనికి మీ-సేవకు లింకు పెట్టి సంబంధిత సైట్ ఓపెన్ కాకుండా పిన్‌లాక్ పెట్టడం జరుగుతోందని, ప్రతి కార్యక్రమం, ప్రతి పథకం నిరంతర ప్రక్రియ అంటూ కాలయాపన చేస్తూ ప్రజల్ని మభ్యపెడుతున్నారని, రాబోయే ఎన్నికల కాలం కాబట్టి తక్షణమే అర్హులైన వారందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈసమావేశంలో నాయకులు నిడికొండ చంటి, వల్లాల వెంకన్న, ఎస్.కే యాకూబ్, వెన్ను మోహన్, కడారి విజయ, బజ్జూరి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

వెంకటేశ్వర స్వామి పురాతన విగ్రహం లభ్యం



నవతెలంగాణ-గూడూరు

మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం అయోధ్యపురం గ్రామంలో పురాతన గుడి శుభ్రపరుస్తున్న సమయంలో శ్రీవెంకటేశ్వర స్వామి విగ్రహం లభ్యమైంది. అట్టి విగ్రహాన్ని గ్రామ పెద్దలు, భక్తులు కలిసి పునప్రతిష్ఠించారు. ఈనెల 19వ తేదీన శనివారం వెంకటేశ్వర స్వామి విగ్రహానికి అభిషేకం చేయుటకు నిర్ణయించారు. కావున గ్రామ ప్రజలు, భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు. గ్రామ పెద్దలు బీరవెల్లి భరత్ కుమార్ రెడ్డి, కంకటి ఉప్పలయ్య, గ్రామ సర్పంచ్ తులసి రామ్‌నాయక్, గ్రామస్తులు బీరవెల్లి వేణుగోపాల్‌రెడ్డి, ఆగారెడ్డి, రాములు గ్రామస్తులు ముత్యం సుధాకల్, బొడ్డుపల్లి శ్రీనివాస్ కోలా శ్రీధర్‌లు పాల్గొన్నారు.

పెరిక కుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఉపేందర్

నవతెలంగాణ-లింగాలఘనపురం



తెలంగాణ రాష్ట్ర పెరిక కుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా లింగాల గణపురం మండలం నవాబుపేట గ్రామానికి చెందిన ముత్తినేని ఉపేందర్ నియ మితులయ్యారు. రాష్ట్ర అధ్యక్షుడు మద్దే లింగయ్య గురువారం ప్రకటించారు.

ఆరోగ్య తెలంగాణే లక్ష్యం: మంత్రి సత్యవతి రాథోడ్

నవతెలంగాణ-మహబూబాబాద్



తెలంగాణ రాష్ట్రంలో అన్నివర్గాల ప్రజలు ఆరోగ్యంగా జీవించడానికి ఎన్ని నిధులైనా ఇవ్వడానికి ముఖ్యమంత్రి కేసీఆర్ సిద్ధంగా ఉన్నారని మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు గురువారం మహబూబాబాద్‌లో అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆస్పత్రులలో చికిత్స పొందిన పలువురు పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజురైన ఆర్థిక సహాయాన్ని(చెక్కులు) రాష్ట్ర గిరిజన స్త్రీ, శిశు సంక్షేమ శాఖల మంత్రి సత్యవతి రాథోడ్ పంపిణీ చేశారు. మహబూబాబాద్ జిల్లాలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో 93 మంది లబ్దిదారులకు రూ.62 లక్షల 44 వేల 500 విలువగల చెక్కులను మంత్రి అందచేశారు. అనంతరం మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత అన్ని వర్గాల సంక్షేమానికి సీఎం కేసీఆర్ పెద్దపీట వేస్తున్నారన్నారు. పేద ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా జిల్లా వ్యాప్తంగా వేలాది మంది పేద, మధ్య తరగతి ప్రజలకు ఏటా సీఎం సహాయ నిధి ద్వారా ఆర్థిక చేయూతనందించడం జరుగుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో నాయకులు, లబ్దిదారులు, తదితరులు పాల్గొన్నారు.

19న ఓటు హక్కు ఆవశ్యకతపై 5 కె రన్



నమోదుపై యువతకు అవగాహన కల్పించాలి
కలెక్టర్ ఆదేశం

నవతెలంగాణ-జనగామకలెక్టరేట్

ఓటు హక్కు వినియోగం, ఆవశ్యకతపై ఈనెల 19న నిర్వహించే 5కే రన్ ప్రతి ఒక్కరు విజయవంతం చేయాలని, ఓటు హక్కుపై యువతకు అవగాహన కల్పించాలని, క్షేత్రస్థాయిలో పోలింగ్ కేంద్రాలను పరిశీలించాలని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఎన్నికల జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య అధ్యక్షతన జిల్లాలో జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్, పాలకుర్తి నియోజకవర్గం ఈఆర్ఓస్, ఏఈఆర్ఓస్, స్వీఫ్ నోడల్ ఆఫీసర్, ఎన్నికల విభాగం సిబ్బందితో ఆయన ఓటరు నమోదు, ఎన్నికల విధులు తదితర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ 19వ తేదీన ఉదయం 6 గంటలకు ఓటర్ నమోదు, అవశ్యకత, ఓటు హక్కు వినియోగంపై జనగామ పట్టణంలోని శామీర్‌పేట దుర్గమ్మ గుడి నుండి 5కే రన్ ప్రారంభమవుతుందని, అక్కడి నుండి కోర్టు సెంటర్ మీదుగా నెహ్రూపార్కు జనగామ చౌరస్తా నుండి కలెక్టరేట్ భవన సముదాయం ద్వారా బతుకమ్మ కుంటలో ముగుస్తుందని, జిలాలోని మూడు నియోజకవర్గాల్లో నిర్వహించే 5కే రన్‌లో జిల్లాలోని యువతీయువకులు, అన్ని వర్గాల ప్రజలు, అధికారులు పాల్గొనాలని కోరారు. ఓటర్ నమోదు కార్యక్రమంలో భాగంగా 18, 19 సంవత్సరాల మధ్యలో ఉన్న యువతకు ఓటు ఆవశ్యకత పై అవగాహన కల్పించి, సంబంధిత డిగ్రీ కాలేజీలు, ఇంజనీరింగ్ కాలేజీలు తదితర విద్యాసంస్థల్లో ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేసి ఇప్పటి వరకు ఓటర్‌గా నమోదు చేసుకోని వారిని గుర్తించి, నమోదు చేసేందుకు చర్యలు తీసుకోవాలని, విద్యార్థినీ విద్యార్థులు ప్రత్యేక బందాలుగా ఏర్పడి ఓటు ఆవశ్యకత నమోదులో పాల్గొనాలని ఆయన తెలిపారు. స్పెషల్ సమ్మరీ రివిజన్‌లో కొనసాగే కార్యక్రమాలు ఓటర్ జాబితా సవరణలు, చనిపోయిన ఓటర్ల తొలగింపు, ఫోటో ఓటర్ కార్డు, ఆడ, మగ, ట్రాన్స్ జెండర్స్ ఓటరులను గుర్తించి ఓటరుగా నమోదు కాని వారిని నమోదు చేయాలని, 80 సంవత్సరాలు పైబడిన వారు పీడబ్ల్యూడి, సీనియర్ సిటిజన్స్ ఓటర్లను గుర్తించి వారికి తగిన ఏర్పాటు చేయాలన్నారు. చునావ్ పాఠశాల కార్యక్రమాన్ని నిర్వహించాలని తెలిపారు. పోలింగ్ బూత్‌లను బూతు స్థాయి అధికారులతో కలిసి పరిశీలించాలని, ఎన్నికలకు సంబంధించి విధుల్లో ఎలాంటి జాప్యం లేకుండా అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా ఉప ఎన్నికల అధికారిని సుహాసిని, స్టేషన్‌ఘన్‌పూర్, జనగామ వీఆర్వోలు రామ్మూర్తి, మురళీకృష్ణ, స్వీఫ్ మోడల్ ఆఫీసర్ వినోద్ కుమార్, సిపిఓ ఇస్మాయిల్, ఎన్నికల విభాగం తహసిల్దార్ ఏతేసం అలీ, డిటి శంకర్, ఎన్నికల విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

పోరాట వీరుడి విగ్రహం పోలీస్‌స్టేషన్‌లో బంది

రోడ్డు విస్తరణలో సర్వాయి పాపన్న విగ్రహం తొలగింపు
విగ్రహ పునర్ ప్రతిష్ఠాపనకు నామమాత్రపు పనులు
నేడు సర్దార్ సర్వాయి పాపన్న 373వ జయంతి

నవతెలంగాణ-పాలకుర్తి



బహుజన పోరాట వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని గత రెండు సంవత్సరాలుగా పోలీస్‌స్టేషన్ లో బంధించారు. బహుజన కులాలను ఐక్యం చేసి బహుజన విప్లవ వీరుడుగా పేరుగాంచిన సర్దార్ సర్వాయి పాపన్న బహుజన రాజ్య స్థాపన కోసం రాజ్యాన్ని విస్తరించుకున్నాడు. 1650 ఆగస్టు 18న జనగామ జిల్లా రఘునాథ్‌పల్లి మండలం కిలాసాపురం గ్రామంలో సామాన్య గీతా కార్మిక కుటుంబంలో జన్మించిన పాపన్న గీతా వృత్తి చేసుకునే క్రమంలో ఆర్థిక అసమానతలను ఎదుర్కొన్నాడు. ఆర్థిక అసమానతలను తిప్పికొట్టేందుకు బహుజన వర్గాలను ఏకం చేసి ప్రజల సహాయంతో పోరాటం నిర్వహించాడు. రాజ్య స్థాపనలో భాగంగా భువనగిరి నుండి గోల్కొండ కోటపై దృష్టి సాధించి గోల్కొండ కోటపై విజయ బావుటా ఎగురవేశారు. బహుజన విప్లవ వీరుడిగా రాజ్య స్థాపన కోసం కృషి చేసిన పాపన్న విగ్రహం పాలకుర్తి చౌరస్తాలో సర్దార్ సర్వాయి పాపన్న ట్రస్ట్ పేరుతో ఏర్పాటు చేశారు. పాలకుర్తి పర్యాటక రంగం అభివృద్ధిలో భాగంగా రోడ్డు విస్తరణలో పాపన్న విగ్రహాన్ని తొలగించి పోలీస్ స్టేషన్‌లో బంధించి రెండు సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ విగ్రహాన్ని పునర్ ప్రతిష్టాపించడంలో నిర్లక్ష్యం వహించడంతో పాపన్న విగ్రహం పోలీస్ స్టేషన్‌లోనే బందీకాబడ్డది. పాలకుర్తి రాజీవ్ చౌరస్తాలోని జనగామ రోడ్డులో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని పునర్ ప్రతిష్టాపించేందుకు చేస్తున్న పనులు నామమాత్రంగానే సాగుచున్నాయి. సర్దార్ సర్వాయి పాపన్న కాశ్య విగ్రహం ఉన్నప్పటికీ గత రెండు సంవత్సరాలుగా నిర్వహిస్తున్న జయంతి వేడుకలు చిత్రపటాలకే పరిమితమయ్యాయి. నేడు సర్దార్ సర్వాయి పాపన్న 373వ జయంతి వేడుకలను నిర్వహించేందుకు గౌడ సంఘాల ఆధ్వర్యంలో గౌడ సంఘాల ఐక్య వేదికను ఏర్పాటు చేసుకొని జయంతి వేడుకలు నిర్వహించేందుకు సమాయత్తమవుతున్నారు. బహుజన పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న 373 వ జయంతి వేడుకలు జరుపుకున్నప్పటికీ పాపన్న విగ్రహం ట్యాంక్‌బండ్ పై లేకపోవడం బాధాకరమని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు కమ్మగాని నాగన్న గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న పేరు పెట్టాలని ప్రతి గీతా కార్మికుడికి ద్విచక్ర వాహనాలను ప్రభుత్వం అందించాలని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ రాష్ట్ర కోఆర్డినేటర్ మొలుగూరి యాకయ్య డిమాండ్ చేశారు. పాపన్న 373 వ జయంతి వేడుకలకు గీతా కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని గౌడ సంఘాల ఐక్యవేదిక మండల అధ్యక్షుడు మాటూరి యాకయ్య గీత కార్మికులను కోరారు.

మిద్దెపాక సుధాకర్ ఆకస్మిక మృతి



నవతెలంగాణ-జనగామ

వీర తెలంగాణ సాయుధ పోరాట యోధులు కామ్రేడ్ మిద్దెపాక సిద్దయ్య కుటుంబానికి చెందిన మిద్దెపాక సుధాకర్ మృతి సీపీఎం పోరాటాలతో పాటు ప్రజా ఉద్యమాలకు తీరనిలోటని సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి అన్నారు. అనారోగ్యంతో జనగామ పట్టణంలో లోని ఇంటి వద్ద మృతి చెందిన మిద్దెపాక సుధాకర్ భౌతిక కాయానికి సీపీఎం నాయకులు కేవీపీఎస్ నాయకులు ఎర్ర జెండా కప్పి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కనకా రెడ్డి మాట్లాడుతూ సీపీఎం పార్టీ లో ఉండి కార్మిక వర్గానికి పేద ప్రజల పక్షాన నిలబడి వారి హక్కుల కోసం ఉద్యమించడంలో సుధాకర్ అగ్ర భాగంలో ఉండేవారన్నారు. సీపీఎం పార్టీ పట్టణ కమిటీ సభ్యులుగా, కేవీపీఎస్ జనగామ డివిజన్ కార్యదర్శిగా పీఎస్ఎం జిల్లా అధ్యక్షులుగా పార్టీకి అనేక సేవలు అందించారన్నారు. పేదల ఇండ్ల కోసం ఉద్యమించడంలో ప్రజా పోరాటంలో ముందు భాగాన ఉన్నారన్నారు. ప్రజలు సీపీఎం ఉద్యమానికి ప్రజా ఉద్యమాలకు అమరజీవి సుధాకర్ మృతి తీరని లోటని ఆయన విడిచి వెళ్లిన ఆశయాలను ముందుకు తీసుకుపోతామని సంతాప సభలో అన్నారు. ఈకార్యక్రమంలో సీపీఎం సీనియర్ నాయకులు బొట్ల శ్రీనివాస్. సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సాంబరాజు యాదగిరి, ఇర్రి అహల్య పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్, జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి, బోడ నరేందర్, పుతుకునూరి ఉపేందర్, మునిగాల రమేష్, బెల్లంకొండ వెంకటేష్. సీనియర్ నాయకులు పిట్టల కుమార్, ఎండి దస్తగిరి, పట్టణ కమిటీ సభ్యులు కళ్యాణం లింగం, పల్లెల లలిత పందిళ్ళ కళ్యాణి, కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు తుటి దేవదానం, పల్లెల శంకర్, బొట్ల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

సీతారామ ప్రాజెక్టు నిర్మాణంపై మాట తప్పిన కేసీఆర్

నవతెలంగాణ-గార్ల



ఇల్లందు సమీపంలోని రోళ్ల పాడు వద్ద రిజర్వాయర్ నిర్మాణం చేపట్టి సీతారామ ప్రాజెక్ట్ ద్వారా బయ్యారం, గార్ల మండలాలకు సాగునీరు అందిస్తామని ప్రకటించిన సీఎం కేసీఆర్ రీడిజైన్ పేరు తో ఈరెండు మండలాలకు అన్యాయం చేస్తున్నారని అఖిలపక్షం నాయకులు జడ సత్యనారాయణ, జి.సక్రులు అన్నారు. స్థానిక మంగపతిరావు భవనంలో అఖిలపక్షం ఆధ్వర్యంలో కందునూరి శ్రీనివాస్ అధ్యక్షతన గురువారం నిర్వహించిన సీతారామ ప్రాజెక్టు సాధన సదస్సులో వారు మాట్లాడుతూ నీళ్లు, నిధులు, నియామకాల కోసం ఆంధ్ర పాలకులకు వ్యతిరేకంగా అవిశ్రాంతంగా రాష్ట్ర ప్రజలు పోరాటం చేసి రాష్ట్రం సాధించుకున్నారన్నారు. భద్రాది కొత్తగూడెం, మానుకోట జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాలు సరైన నీటి సౌకర్యం లేక పంటలు ఎండిపోతున్న దశలో రైతాంగం, రాజకీయ పార్టీల పోరాటం ఫలితంగా సీతారామ ప్రాజెక్టు సాధించటం జరిగిందని రోళ్ల పాడు వద్ద రిజర్వాయర్ నిర్మించి బయ్యారం చెరువు, కోండలమ్మ చెరువు, గార్ల పెద్ద చెరువులకు నీళ్లు మళ్లించి బీడు భూములను సస్యశ్యామలం చేస్తామని శంకుస్థాపన చేశారు కాని రీ డిజైన్ మార్చి నీళ్ల ఏజెన్సీ ప్రాంతాలకు దక్కకుండా మైదానప్రాంతాలకు రాకుండా ఆంధ్ర ప్రాంతానికి తరలించడానికి కేసీఆర్ పన్నాగం పన్నుతున్నాడని ఆవేదన వెలిబుచ్చారు. జిల్లాలలో మంత్రులు, ఎమ్మెల్యేలు ఉన్నా జల దోపిడి పట్ల మౌనం వహిస్తున్నారని అందోళన వ్యక్తం చేశారు. గార్ల, బయ్యారం మండలాలకు సాగు నీటిని అందించేందుకు జరిగే ఈ పోరాటంలో రైతులు, వ్యవసాయ కూలీలు, ప్రజలు, అఖిలపక్షం నాయకులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈకార్యక్రమంలో అఖిల పక్షం నాయకులు ఎం.గిరిప్రసాద్, జి.మురళి తారక్, జె.వెంకన్న, టి.కృష్ణ గౌడ్, సర్పంచ్ కుసిని బాబురావు, రైతులు జి.రాజారావు, పి.సుజ్ఞాన్ ప్రసాద్, శంకర్, శ్రీనివాస్, మాన్య మనో హర్, కోలా కుమార్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు మంత్రి ఎర్రబెల్లి పరామర్శ



నవతెలంగాణ-పాలకుర్తి

మండలంలోని మల్లంపల్లి గ్రామ ఉప సర్పంచ్ తంగేళ్ళపల్లి యాకయ్య తల్లి యాదమ్మ (60) అనారోగ్యంతో గురువారం మృతి చెందగా రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖామంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు కుటుంబ సభ్యులను ఓదార్చి అమె భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా మంత్రి దయాకర్ రావు మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటూ వారికి అండగా ఉంటానన్నారు. అనంతరం అదే గ్రామానికి చెందిన కోతి సోమ య్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా మృతుడి కుటుంబ సభ్యులను మంత్రి పరామర్శించారు. ఆయన వెంట ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ శ్రీనివాసరావు, పాలకుర్తి సొసైటీ సహకార బ్యాంకు చైర్మన్ బొబ్బల అశోక్‌రెడ్డి, తొర్రూర్ సొసైటీ సహకార బ్యాంకు చైర్మన్ మైసిరెడ్డి, కొడకండ్ల వ్యవ సాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్‌ఎర్రబెల్లి రాఘవరావు, బీఆర్ఎస్ పార్టీ మం డల ప్రధాన కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య, సంపతి శ్రీపాల్‌రెడ్డి, ఉరుమడ్ల రాజన్న, చింతం సురేందర్, బీఆర్ఎస్ పార్టీ గ్రామ నాయకులు గుగులోతు సంతోష్, దేవా, తదితరులు ఉన్నారు.

ఆర్థికాభివృద్ధికి కుట్టుమిషన్ శిక్షణ ఉపయోగపడుతుంది



నవతెలంగాణ- కొడకండ్ల

ఆర్థికంగా మహిళల కుటుంబ అభివృద్ధికి కుట్టు మిషన్ శిక్షణ ఎంతగానో ఉపయోగపడుతుందని పంచాయతీరాజ్ శాఖామంత్రి ఎర్రబెల్లి దయాకర్ అన్నారు. గురువారం మండలంలోని రామవరం గ్రామంలో ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కుట్టుమిషన్ నేర్చుకొని అర్హత పొందిన మహిళలకు అర్హత పత్రాలు అందించడంతోపాటు చీరలు పంపిణీ చేశారు. అనంతరం రెండో విడతలో శిక్షణ పొందే మహిళలకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాసేవకే మా కుటుంబం అంకితంగా పనిచేస్తుందని, 2023లో మళ్లీ పాలకుర్తి నుంచే గెలుపొంది ప్రజలకు మరిన్ని సేవా కార్యక్రమాలు అందిస్తామన్నారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు రామోజీ, జడ్పిటిసి సత్తెమ్మ ఎంపీపీ జ్యోతి, స్థానిక సర్పంచ్ శిరీష మల్లేష్, ఎంపిటిసి మన్నెమ్మ రాజిరెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

భవన నిర్మాణానికి స్థలం కేటాయించాలని కలెక్టర్‌కు వినతి



నవతెలంగాణ-బచ్చన్నపేట

జిల్లా పెరిక సంఘ కుల భవన నిర్మాణానికి స్థలం కేటాయించాలని జిల్లాలోని వివిధ గ్రామాలలోని పెరిక సంఘీయులు గురువారం జిల్లా కలెక్టర్ శివలింగయ్యను కలసి మెమోరండం అందించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం జిల్లా కేంద్రాలలో కూడా కుల సంఘాలకు కుల భవనాలు నిర్మించుకోవడానికి ఆయా జిల్లా కేంద్రాలలో అందుబాటులో ఉన్న ప్రభుత్వ స్థలాలు కేటాయిస్తున్న క్రమంలో మీయొక్క వినతిని కూడా కేబినెట్ ఆమోదానికి పంపిస్తానని జిల్లా కలెక్టర్ శివలింగయ్య అన్నారు. ఈసందర్భంగా జిల్లా అధ్యక్షులు ముత్తినేని వెంకటరమణ మాట్లాడుతూ జిల్లా కమిటీ, గ్రామ సభ్యుల ఆధ్వర్యంలో జిల్లా సంఘం తరఫున స్థానిక ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డిని, పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్ర బెల్లి దయాకర్ రావు, మాజీ ప్రభుత్వ చీఫ్ విప్ బోడకుంటి వెంకటేశ్వర్లను కలవడం జరిగిందని వారు అందించిన ప్రోత్సాహం మేరకు స్థలాన్ని జిల్లా కేంద్రంలో కేటాయించడానికి తమవంతు సహాయసహకారాలు అందిస్తామని తెలిపారని మునుముందు కూడా ఇలాగే సహాయసహకారాలు అందిస్తారని ఆకాంక్షిస్తున్నామన్నారు. ఈసందర్భంగా కలెక్టర్‌ను సన్మానించి పూల బొకే అందించారు. ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ముత్తినేని వెంకటరమణ, గౌరవాధ్యక్షులు పేరం రాము, రాష్ట్ర ఉపాధ్యక్షులు మాడిశెట్టి కృష్ణమూర్తి, ఉపేందర్, కార్యనిర్వహణ కార్యదర్శి సందెల బాలసిద్ధులు, జిల్లా యూత్ అధ్యక్షులు మల్యాల హరినాథ్, ఆర్థిక కార్యదర్శి సుంకరి దిలీప్, బచ్చన్నపేట గ్రామ అధ్యక్షుడు మంచాల వెంకటయ్య, రాష్ట్ర కార్యదర్శులు కానుగంటి బాలచందర్, శ్రీరామ్ శ్రీనివాస్, సందెల వెంకటేష్, ముత్తినేని కర్ణాకర్, గుండ నాగరాజు పేరం కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసేవకే పాలకుర్తికి వచ్చా
కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ ఝాన్సీరెడ్డి



నవతెలంగాణ-పాలకుర్తి

ప్రజల కష్టసుఖాల్లో పాలు పంచుకునేందుకు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉండేందుకు ప్రజాసేవకే పాలకుర్తి కి వచ్చానని కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో గల రెడ్డి ఫంక్షన్ హాల్ లో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ అనుబంధ సంఘాల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ భుజం మీద చేయి వేసి ప్రజలను మోసం చేయడం మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు కే సాధ్యమన్నారు. తనకు ప్రజలను మోసం చేసే నైజం లేదని స్పష్టం చేశారు. ప్రజలతో పాటు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల గుండె చప్పుడు విని వారికి కుటుంబ సభ్యురాలుగా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. పాలకుర్తి గ్రామానికి చెందిన గాయాల యాకయ్య ఇటీవలే మృతి చెందడంతో ఝాన్సీ రెడ్డి మృతుని కుటుంబానికి ఆర్థిక సాయాన్ని అందించి, కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలాల అధ్యక్షులు గిరగాని కుమారస్వామి గౌడ్, పెద్ది కష్ణమూర్తి గౌడ్, ధారావత్ సురేష్ నాయక్, ముద్దసాని సురేష్, జక్కుల రామ్ రెడ్డి, ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు జలగం కుమార్, సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు గుగ్గిళ్ళ ఆదినారాయణ, తొర్రూర్ బ్లాక్ అధ్యక్షుడు హమ్య నాయక్, జిల్లా నాయకులు నిరంజన్ రెడ్డి, మల్లారెడ్డి, సోమ నరసయ్య, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు ధారావత్ రాజేష్ నాయక్, తొర్రూరు బ్లాక్ మహిళా అధ్యక్షురాలు ఉష, నాయకులు మనెమ్మ భాస్కర్ నాయక్, భాస్కర్, హరీష్, అనిల్, ఐలేష్, భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు చేయూత



నవతెలంగాణ-శాయంపేట

శాయంపేట గ్రామానికి చెందిన ధైనంపల్లి సరోజన, వనం సుభాష్ అనారోగ్యాలతో బాధపడుతూ ఇటీవల మరణించగా, బాధిత కుటుంబాలను గురువారం ఎంపిటిసి ధైనంపల్లి జమున, ఉప సర్పంచ్ సుమన్ సందర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి ఒక్కొక్క కుటుంబానికి క్వింటాల్ సన్న బియ్యాన్ని అందజేశారు. వంగరి శంకర్, ఈసంపల్లి బాలమ్మ కుటుంబాలకు 50 కిలోల బియ్యాన్ని, మార్త వెంకటయ్య కుటుంబానికి రెండు వేల ఆర్థిక సహాయం, పరకాల పోచమ్మ కుటుంబానికి మూడు వేల నగదు ఆర్థిక సహాయం అందించారు. వారి వెంట నాయకులు మారపల్లి మోహన్, బత్తుల కార్తీక్, అల్లం శ్రీధర్, ధైనంపల్లి కరణ్ బాబు, పాపయ్య, నరేందర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

అక్రమ అరెస్టు ఖండిస్తూ ఎదుట నిరసన

నవతెలంగాణ- నెక్కొండ

సమగ్ర శిక్ష రాష్ట్ర జేఏసీ పిలుపుతో ఎస్పిడి కార్యలయం ముట్టడిలో జేఏసీ నాయకుల అక్రమ అరెస్టు ఖండిస్తూ నెక్కొండ ఎమ్మార్సీ కార్యాలయం ఎదుట భోజన సమయంలో ఎమ్మార్సీ కాంట్రాక్టు ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలతో నిరసన చేపట్టారు. మండల నాయకులు మాట్లాడుతూ 13 సంవత్సరాలుగా సమగ్ర శిక్షలో కాంట్రాక్ట్ ప్రాతిపదికన వివిధ శాఖలలో పని చేస్తూ విద్యాకార్యక్రమాలు విజయవంతంగా నిర్వహిస్తూ రాష్ట్ర విద్యా వ్యవస్థను ఉన్నత సాధనంలో నిలుపుటకు అహర్నిషలు కషి చేస్తూ అతి తక్కువ వేతనాన్ని పొందుతున్నామన్నారు. ప్రభుత్వం సమాన పనికి సమాన వేతనం చెల్లించకపోగ మినిమం టైం స్కేల్ అందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండల జెఎసి అద్యక్షులు పానకంటి అంజయ్య, ప్రధాన కార్యదర్శులు పసుల అశోక్ , కార్యవర్గ సభ్యులు జాటోత్ రమేష్, జ్యోతి, శ్రీనివాసచారి, రమేష్, లావణ్య, సుమలత, దేవేందర్, వసంత, లక్ష్మి మహేశ్వర్ పాల్గొన్నారు.

క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు

ఒలంపిక్ అసోసియేషన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు అజీజ్ ఖాన్



నవతెలంగాణ-హన్మకొండ

క్రీడల్లో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించిన వారికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఒలంపిక్ అసోసియేషన్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు ఎండి.అజీజ్ ఖాన్ అన్నారు. గురువారం హనుమకొండ జేఎన్ఎస్ స్టేడియంలో రీజినల్ స్పోర్ట్స్‌హాస్టల్ ఎంపికలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న అజీజ్ ఖాన్ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు పెద్ద పీట వేస్తుందని తెలిపారు. హన్మకొండ జిల్లా యువజన, క్రీడాభివద్ధి అధికారి గుగులోత్ అశోక్‌కుమార్ మాట్లాడుతూ రీజినల్ స్పోర్ట్స్ హాస్టల్ ఎంపికలు రెండు రోజుల పాటు నిర్వహిస్తున్నామని తెలిపారు. మొదటి రోజు ఎంపికలో 24 మంది బాలురు, 18 మంది బాలికలు పాల్గొన్నారని తెలిపారు.ఇందులో ప్రతిభ చూపిన వాళ్లని రీజినల్ స్పోర్ట్స్ హాస్టల్ కు ఎంపిక చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సాట్ అబ్జర్వర్ జి.అలెగ్జాండర్ ఫ్రాన్సిస్, తెలంగాణ రాష్ట్ర అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి కె.సారంగపాణి, డీఎస్ఏ కోచ్ లు, కార్యాలయ సిబ్బంది, యువజన కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పోచంపల్లిని విమర్శించే అర్హత మొలుగూరికి లేదు

నవతెలంగాణ-హనుమకొండ

వరికోల్ గ్రామానికి వచ్చి వరికోల్ అభివృద్ధి ప్రదాత ఉమ్మడి జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డిని విమర్శించడం సిగ్గుచేటని బిఆర్ఎస్ పార్టీ యువజన నాయకుడు పోచంపల్లి రఘుపతి అన్నారు. హనుమకొండ భీమారంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పోచంపల్లి రఘుపతి మాట్లాడుతూ గ్రామంలో భారీ వర్షాల కారణంగా రోడ్డు చెరువుల మరమ్మత్తు కోసం ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆదేశాల మేరకు అధికారులు ప్రతిపాదనలు సిద్ధంచేసి పంపించడం జరిగింది. పనులు ప్రారంభమయ్యే సమయానికి వచ్చి ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి విమర్శించడం సిగ్గుచేటు అన్నారు. తమ ఉనికి కోసమే పరకాల నియోజకవర్గం పర్యటిస్తూ ప్రజలను మొలుగూరి మభ్యపెడుతున్నారన్నారు. వరికోల్‌గ్రామాన్ని రాష్ట్రస్థాయిలోనే ఆదర్శంగా తీర్చిదిద్దిన నాయకుడు పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి అని ఏ విధంగా అభివద్ధి చేశారో మీ కళ్ళతో చూసి మాట్లాడాలన్నారు. ఎమ్మెల్సీ శ్రీనివాస్ రెడ్డి విమర్శించే ముందు మీరు ఆత్మ విమర్శ చేసుకొని మాట్లాడాలన్నారు. ఎమ్మెల్సీ పోచంపల్లికి బేషరతుగా క్షమాపణలు చెప్పాలని లేదంటే వరికోలు గ్రామ ప్రజలు గ్రామంలో మిమ్మల్ని అడుగుపెట్టనివ్వరు అదేవిధంగా పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తుంటే మీ ఉనికి కోసం గ్రామాల్లో తిరిగి ఎమ్మెల్యేను విమర్శించడమే పనిగా పెట్టుకున్న బిక్షపతికి రాబోయే రోజుల్లో పరకాల ప్రజలు తగిన గుణపాఠం చెబుతారన్నారు.

డ్రగ్ ఇన్‌స్పెక్టర్ కిరణ్‌కుమార్‌కు రాష్ట్ర స్థాయి ఉత్తమ అవార్డు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



హనుమకొండ జిల్లా డ్రగ్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్ ఉత్తమ రాష్ట్ర స్థాయి అవార్డు అందుకున్నారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా అత్యుత్తమ సేవలు అందించినందుకు నాకు రాష్ట్రస్థాయి లో ఉత్తమ డ్రగ్ ఇన్స్పెక్టర్ గా అవార్డు లభించింది. రాష్ట్ర కార్యాలయంలో జరిగిన స్వాతంత్ర్య వేడుకలలో ఈ అవార్డు ను డైరెక్టర్ జనరల్ కమల్ హాసన్ రెడ్డి చేతుల మీదుగా ఈ అవార్డు రావడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు సిబ్బంది అభినందనలు తెలియజేశారు. ఆఫీసు స్టాఫ్ కు కతజ్ఞతలు తెలిపారు. ఈ అవార్డు తీసుకోవడం తనకు మరింత బాధ్యత పెరిగిందన్నారు.

మామునూరు ఏసీపీని కలిసిన మంద శ్యామ్

నవతెలంగాణ-కాశిబుగ్గ



మామునూరు ఏసిపి సతీష్ బాబును గురువారం బహుజన సమాజ్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు మందశ్యామ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సంద ర్భంగా ఏసీపీకి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక మంలో మనోజ్, కిరణ్, సురేష్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో వ్యక్తికి తీవ్ర గాయాలు

నవతెలంగాణ-పర్వతగిరి



మండల కేంద్రంలో కరెంటు లైన్‌మెన్ ,జూనియర్ లైన్మెన్ నిర్లక్ష్యం వల్ల జిల్లా యాకయ్య(ఖాన్) అనే ప్రైవేటు వ్యక్తికి గురువారం విద్యుదాఘాతంతో తీవ్ర గాయాలయ్యాయి. ఎల్‌సి ఇవ్వడంలో నిర్లక్ష్యం వహించడంతో తనకు షాక్‌కొట్టి తీవ్ర గాయాలయ్యాయని బాధితుడు విలపించాడు. సిబ్బంది ఉన్నప్పటికీ ప్రైవేటు వ్యక్తుల చేత కరెంటు మరమ్మత్తు పనులు నిర్వహించడం వలన తరచూ ఇలాంటి ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని, కరెంటు సిబ్బంది చేత పనులు నిర్వహించేలా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని, బాధితుడు యాకయ్యకు న్యాయం చేయాలని స్థానికులు కోరుతున్నారు.

ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఈసీ మెంబర్‌గా వక్కల కుమార్ మాదిగ

నవతెలంగాణ-కాజీపేట



మాదిగ రాజకీయ పోరాటసమితి ఉమ్మడి జిల్లాల స మావేశం కాజిపేట్ విద్యానగర్ అంబేద్కర్ భవన్లో శుక్రవా రం జరిగింది ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్య క్షులు బిఎన్.రమేష్‌కుమార్ మాదిగ హాజరై రాష్ట్ర ఎగ్జి క్యూటివ్ మెంబర్గా వక్కల కుమార్ మాదిగను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్గా ఎన్నికైన వక్కల కుమార్ మాదిగ మాట్లాడుతూ జాతి కోసం నిరంతరం కషి చేస్తానని, సహకరించిన జాతీయ ప్రధాన కార్యదర్శి పిల్లి కష్ణఫర్ మాదిగ, జాతీయ, రాష్ట్ర కమిటీలకు కతజ్ఞతలు తెలపడం జరుగుతుందన్నారు.

సర్పంచ్ సుష్మకు సన్మానం

నవతెలంగాణ-పర్వతగిరి

మండలం లోని చింత నెక్కొండ గ్రామ సర్పంచ్ గటిక సుష్మ మహేష్ కు మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు.గ్రామం లో గురువారం మహిళా సంఘాల మహాసభ నిర్వహించారు.గ్రామం లో వివో భవనం కోసం కషి చేసినందుకు గాను మహిళా సంఘాల సభ్యులు అందరూ కలిసి సర్పంచ్ సుష్మ ను గారిని సన్మానించారు. ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ దేవేందర్, 3 వి ఓ సంఘాల డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

అగ్రవర్ణ అహంకార మాటలు మానుకో రేవంత్



ఎమ్మార్పీఎస్ యువసేన జిల్లా అధ్యక్షులు చాతాళ్ల రమేష్ మాదిగ

నవతెలంగాణ-సంగెం

కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి అగ్రవర్ణ అహంకార పూరిత మాటలు మానుకోవాలని మంద కృష్ణమాదిగ గురించి మాట్లాడే నైతికత నాలుగు పార్టీలు మారిన రేవంత్‌రెడ్డికి లేదని ఎమ్మార్పీఎస్ యువసేన జిల్లా అధ్యక్షుడు చాతాళ్ళ రమేష్ మాదిగ అన్నారు.గురువారం మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ పదవుల కోసం ప్రాకులాడే రేవంత్ రెడ్డికి ప్రజల కోసం జీవితాన్ని త్యాగం చేస్తున్న మంద కష్ణమాదిగ గురించి మాట్లాడే నైతికత లేదన్నారు. రేవంత్‌రెడ్డి ముందు చరిత్ర తెలుసుకొని మాట్లాడాలి.ఈ దేశంలో అత్యధికంగా మాదిగలను మోసం చేసిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది. సుప్రీంకోర్టులో కేస్ వేయించింది కాంగ్రెస్‌పార్టీ, ఉషమెహ్రా కమీషన్ వేయించి,కమీషన్ చేసిన సూచనలు పాటించని పార్టీ కాంగ్రెస్ పార్టీ, 10 ఏండ్లు అధికారంలో ఉండి,పార్లమెంట్లో బిల్లు పెట్టకుండా మాదిగలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడడం సిగ్గు చేటని అన్నారు.ప్రతిపక్షంలో ఉండి ఒక్కనాడు కూడా మీ నాయకుడు రాహుల్ గాంధీ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ గురించి బిజేపీ పార్టీని నిలదీయలేదు. దేశంలో అన్ని పార్టీలు వర్గీకరణ చేయాలని లేఖలు రాసిన,వర్గీకరణ చేయకుండా మాదిగలను మోసం చేసింది కాంగ్రెస్ పార్టీనే అని అన్నారు.ఇన్ని మోసాలు చేసింది కాబట్టే కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో అంత ధైర్యంగా, కాంగ్రెస్ చిత్త శుద్దిని మంద కష్ణమాదిగ ప్రశ్నించారు .. ప్రశ్నిస్తారు.బేషరతుగా రేవంత్ రెడ్డి మంద కష్ణమాదిగ కు, అలాగే మాదిగ సమాజానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.లేకుంటే తగిన గుణపాఠం చేపుతాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎమ్మార్పీఎస్ నాయకులు మెట్టుపల్లి బాబు మాదిగ, లవ్ కుమార్, జన్నుశంకర్ మాదిగ, గుండేటి నారాయణ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

న్యాయమూర్తులే ధర్మాన్ని బ్రతికించారు

జీవితాంతం ఆత్మకూరు ప్రజలకు సేవ చేస్తా : పర్వతగిరి రాజు

నవతెలంగాణ-ఆత్మకూర్



ఎవరు ఎన్నికుట్రలు చేసినా.. అధికార దుర్వినియోగానికి పాల్పడిన న్యాయమూర్తులు ధర్మం వైపు ఉండడం వల్లనే ఈరోజు నేను సర్పంచ్ బాధ్యతలు చేపట్టానని సర్పంచ్ పర్వతగిరి రాజు అన్నారు. గురువారం ఆత్మకూరు మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచుగా పదవి బాధ్యతలు చేపట్టినఅనంతరం వార్డు సభ్యులు, మద్దతు దారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలతో సర్పంచ్ రాజు మాట్లాడుతూ అధికారులు ప్రజాప్రతినిధుల ఒత్తిళ్లకు తలోగ్గి అధర్మంగా నన్ను తప్పించాలని ప్రయత్నం చేసిన న్యాయమే గెలిచిందని ఆయన అన్నారు.కొందరు వెన్నుపోటు పొడిచినప్పటికీ న్యాయం గెలిచిందని అన్నారు. ఆత్మకూరు గ్రామ ప్రజలు ఎవరు అధైర్య పడవద్దని ప్రతి ఒక్క కుటుంబ కష్ట సుఖాల్లో పాల్గొంటూ తనకు అండగా నిలిచిన ఆత్మకూరు ప్రజలకు నా జీవితం ఉన్నంతవరకు సేవచేస్తానన్నారు.న్యాయాన్ని గెలిపించిన న్యాయమూ ర్తులకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నానని అన్నారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పరికరాల వాసు,గ్రామ అధ్యక్షులు భయ్యాకు మారస్వామి,మాజీ ఎంపిటిసిల ఫోరం జిల్లా కార్యదర్శి మానగాని శంకర్,ఓబీసీ జిల్లా కోఆర్డినేటర్ చిమ్మని దేవరాజు, మత్స్య శాఖ చైర్మన్ భయ్యా తిరుపతి,ప్యాక్స్ డైరెక్టర్ రేవూరి జయపాల్ రెడ్డి,పూజారి రాము, వార్డు సభ్యులు రవి,పద్మశాలి సంఘం మండల అధ్యక్షులు వెల్దే వెంకటేశ్వర్లు,జిన్న వెంకన్న,గుండెబోయిన శ్యామ్, ఆటో యూనియన్ అధ్యక్షుడు పొగాకుల రాజు, అల్వాల రవి, బరుపట్ల అయోధ్య, తనుగుల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్ని అడ్డంకులు సృష్టించినా ధర్మమే గెలుస్తుంది

కాంగ్రెస్ ఇంచార్జి ఇనగాల వెంకట్రాంరెడ్డి

నవతెలంగాణ -ఆత్మకూర్

అధికారాన్ని అడ్డుపెట్టుకొని ఎన్ని అధర్మాలు సష్టించిన,ఎన్ని ఇబ్బందులకు గురిచేసిన చివరకు ధర్మమే గెలుస్తుందని మళ్లీ సర్పంచిగా పదవి బాధ్యతలు చేపట్టడం అభినందనీయమని కాంగ్రెస్ పార్టీ పరకాల నియోజకవర్గ ఇన్చార్జి ఇనగాల వెంకట్రాంరెడ్డి అన్నారు. గురువారం సాయంత్రం సర్పంచ్ పర్వతగిరి రాజు ను నాయకులతో కలిసి ఘనంగా సన్మానించారు. అనంతరం మాట్లాడుతూ బిఆర్ఎస్ నేతలు అధికారం ఉందని అవినీతి, అక్రమాలకు పాల్పడ్డ అవినీతిపరుల పై చర్యలు తీసుకోరు గానీ నిజాయితీపరులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు. తమ పార్టీలోకి చేరాలని ఒత్తిడి చేస్తే తలొగ్గని రాజు పై అవినీతి ఆరోపణ లు మోపి ఇబ్బందులకు గురిచేసి తమ పార్టీలోకి తీసుకోవాలని కుట్రలు పన్నినా కూడా తలోగ్గని రాజుకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని అన్నారు. పర్వతగిరి రాజులాంటి వ్యక్తులే తెలంగాణ ప్రజలకు అవసరమన్నారు. ఇకనైనా ప్రజలు గమనించి నిజాయితీపరులకు పట్టం కట్టాలని అవినీతిపరులకు గుణపాఠం చెప్పాలని ఇనగాల వెంకట్రాంరెడ్డి పిలుపునిచ్చారు. ఈ సన్మాన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పరికరాల వాసు,పాక్స్ చైర్మన్ ఏరుగొండ అరవింద్,గ్రామ అధ్యక్షులు బయ్య కుమారస్వామి,డైరెక్టర్ గుండెబోయిన శ్యామ్,ఓబిసి కోఆర్డినేటర్ చిమ్మని దేవరాజు, బయ్య తిరుపతి, మండల యూత్ అధ్యక్షులు ఓరుగంటి మైపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు ఉప్పల సుదర్శన్ అల్వాల రవి తదితరులు పాల్గొన్నారు.

మహా ధర్నాను జయప్రదం చేయాలి

రెడ్డి జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు గోపి జైపాల్ రెడ్డి

నవతెలంగాణ-శాయంపేట

బీఆర్ఎస్ ప్రభుత్వము 2018 లో హామీ ఇచ్చిన విధంగా రెడ్డి కార్పొరేషన్ ను 5 వేల కోట్లతో సత్వరమే ఏర్పాటు చేయాలనే డిమాండ్ తో ఈ నెల 19 న హనుమకొండ జిల్లా కలెక్టరేట్ ఎదురుగా సుమారు పదివేల మంది రెడ్డి కుల స్తులచే నిర్వహించ తలపెట్టిన మహా ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రెడ్డి జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు గోపు జైపాల్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కామిడి సతీష్ రెడ్డి, మండల అధ్యక్షులు దూదిపాల తిరుపతిరెడ్డి లు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో గురువారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయడంలో పూర్తిజాప్యం చేస్తున్నదని, ఎన్నికలలోపు ప్రకటించాలని, ప్రభుత్వ మేనిఫెస్టోలో పెట్టిన రెడ్డి కార్పొరేషన్ గురించి గత నాలుగు సంవత్సరాలుగా వివిధ దశలలో ఉద్యమాలు చేస్తున్నాప్రభుత్వం పట్టించుకోకపోవడం బాధాకరమ న్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి రూ.5,000 కోట్లతో రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ నెల 19న జరిగే ధర్నాకు ఉమ్మడి వరంగల్ జిల్లాలోని,శాయంపేట మండలంలోని రెడ్డి కులస్తులు కుటుంబ సమేతంగా తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

బీఆర్ఎస్‌ను భూస్థాపితం చేయండి : పెసరు

నవతెలంగాణ-ఆత్మకూర్

మాయ మాటలు చెప్పి తెలంగాణ ప్రజలను మోసం చేసి అందలమెక్కిన బిఆర్ఎస్ ప్రభుత్వం అవినీతి,అక్రమాలలో కోరుకుపోయిందని.. వనరులను దోచుకుంటూ మోసం చేస్తున్న బిఆర్ఎస్ నేతలను అడ్రస్ లేకుండా చేసి బిఆర్ఎస్ పార్టీని భూస్థాపితం చెయ్యాలని బిజెపి పరకాల నియోజకవర్గ ఇన్చార్జి పెసరు విజయచందర్ రెడ్డి పిలుపునిచ్చారు.గురువారం బిజెపి అధిష్టానం పిలుపుమేరకు ఆత్మకూరు మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షులు ఇర్సడ్ల సదానందం అధ్యక్షతన రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలపై,నెరవేర్చని హామీలకు నిరసనగా తహసిల్దార్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి ఇన్చార్జి పెసరు విజయచందర్ రెడ్డి పాల్గొని మాట్లాడు కెసిఆర్ ప్రభుత్వం హామీలు ఇచ్చి 9 సంవత్సరాలు గడుస్తున్నా అర్హులకు ఇంతవరకు డబుల్ బెడ్రూమ్ ఇండ్లు, నిరుద్యోగులకు నిరుద్యోగ భతి, దళితులకు మూడెకరాల భూమి ఇవ్వలేదని మండిపడ్డారు. ప్రజలకు రేషన్ కార్డులు,దళిత బంధు ఇవ్వడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు.వైన్స్ టెండర్లపై ఉన్న తొందర ఉద్యోగ నోటిఫికేషన్లపై లేదని ఆయన ధ్వజమెత్తారు.

కేంద్ర ప్రభుత్వ నిధులతోనే గ్రామాలు అభివృద్ధి

ప్రతిగ్రామంలో వాడవాడలా సిసి రోడ్లు,పల్లె ప్రకతి వనాలు,స్మశాన వాటికలు, హరితహారం వంటి అభివద్ధి పథకాలు కేంద్ర ప్రభుత్వ నిధులతోనే అభివద్ధి కార్యక్రమాలు జరుగుతూ గ్రామాలు అభివద్ధి చెందుతున్నాయని విజయచందర్ రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే నిధులు ఎన్ని వేల కోట్లు తెచ్చి గ్రామాలను అభివద్ధి చేశారో పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి శ్వేత పత్రం విడుదల చేయాలని సవాల్ విసిరారు. నిధులు కేంద్రానివి..ప్రచారం బిఆర్ఎస్ ప్రభుత్వాన్నిదని మండిపడ్డారు. ప్రజలు ఇప్పటికైనా గమనించి మోసపూరిత బిఆర్ఎస్ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలని అన్నారు. ఈ నిరసనలో కాచం గురు ప్రసాద్,సిరంగి సంతోష్ కుమార్, ముత్యాల శ్రీనివాస్ గౌడ్, కౌన్సిలర్లు దేవునూరి మేగ నాథ్,కొలనుపాక భద్రయ్య, ఉప్పుగళ్ల శ్రీకాంత్‌రెడ్డి, సముద్రాల రవి, బుచ్చిరెడ్డి, శ్రవణ్ కుమార్, వెల్దే సదానందం, పోరెడ్డి ప్రదీప్ రెడ్డి, భయ్యా పైడి, జిట్ట మధు, అధిక సంఖ్యలో మహిళలు,యువకులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల్లో గ్రామాన్ని ఆదర్శంగా నిలపాలి



నవతెలంగాణ-నడికూడ

స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో హనుమకొండ జిల్లాలోని నడికుడ మండలం చర్లపల్లి గ్రామం ఉత్తమ గ్రామ పంచాయతీగా ఎన్నికవ్వడంతో చర్లపల్లి గ్రామ సర్పంచ్ చాడ తిరుపతిరెడ్డి, పంచాయతీ సెక్రెటరీ శ్వేత హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ చేతుల మీదుగా అవార్డు, ప్రశంసా పత్రాలను అందుకున్నారు. ఈ సందర్భంగా చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో చర్లపల్లి ప్రధానోపాధ్యాయుడు అచ్చ సుదర్శన్, ఉపాధ్యాయ బందం అలాగే అంగన్వాడీ టీచర్స్ ఆధ్వర్యంలో ఘనంగా శాలువాలు కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అచ్చ సుదర్శన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా పథకాలను, ప్రజల్లోకి తీసుకు వెళ్లడంలోను, అభివద్ధి పనులు చేయడంలో గ్రామాన్ని ముందు వరుసలో నిలిపిన సర్పంచ్ చాడ తిరుపతిరెడ్డి, చర్లపల్లి గ్రామ అభివద్ధి ప్రదాతగా అని అభివర్ణించారు. అదేవిధంగా ప్రభుత్వ అభివద్ధి పనులను త్వరితగతంగా పూర్తి చేపిస్తున్న గ్రామ పంచాయతీ సెక్రెటరీ శ్వేతా ని కూడ అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్, ఉపాధ్యాయుడు పోలంపల్లి విజేందర్, అంగన్వాడీ టీచర్స్ భీముడి లక్ష్మీ, నందిపాటి సంధ్య, పరిషవేని జ్యోతి బాబురావు, ఆయాలు అరుణ, సుశీల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ఎస్‌బీఐ ఆర్ఎస్ఈటీలో ఉచిత ఉపాధి శిక్షణ

నవతెలంగాణ-హసన్‌పర్తి

భారతీయ స్టేట్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో మగ్గం వర్క్స్, బ్యూటీపార్లర్ మేనేజ్‌మెంట్ కోర్సులో 30 రోజుల పాటు ఉచిత ఉపాధి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సంస్థ డైరెక్టర్ బాస రవి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరంగల్ రూరల్, హనుమకొండ, ప్రొఫెసర్ జయశంకర్ భూపాలపల్లి, జనగామ, ములుగు, మహబూబాబాద్ జిల్లాల అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. తెలుగులో చదవడం, రాయడం, తెలుపు రేషన్ కార్డు కలిగి 18 నుంచి 45 సంవత్సరాల వయస్సు కలిగిన అభ్యర్థులు అర్హులన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు 4 పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు, రేషన్‌కార్డు, ఆధార్‌కార్డు, విద్యార్హత జిరాక్స్ కాపీలతో ఈ నెల 24వ తేదీలోపు భారతీయ స్టేట్ బ్యాంక్, గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ సంస్కృతి విహార్ టీటీడీసీ హసన్‌పర్తి, హనుమకొండ జిల్లా చిరునామాలో పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. ఈనెల 25 నుంచి శిక్షణ తరగతులు ప్రారంభమవుతాయని, శిక్షణ కాలంలో ఉచిత భోజన, వసతి, సదుపాయాలతో పాటు కోర్సు మెటీరియల్ ఉచితంగా అందజేస్తారని తెలిపారు. శిక్షణ పూర్తి చేసిన అభ్యర్థులకు యోగ్యతా పత్రాన్ని అందజేస్తామని తెలిపారు.

మరిన్ని వివరాలకు సెల్ నెం.9704056522, 9849307873, 6281260878, 9949108934లలో సంప్రదించాలని కోరారు.

విశ్వకర్మ యోజనతో చేతివృత్తులకు మహర్దశ

నవతెలంగాణ-మట్టెవాడ

విశ్వకర్మ యవజన పథకంను కేంద్ర క్యాబినెట్ బుధవారం ఆమోదం తెలిపిన సంధర్భంగా నగరంలోని విశ్వకర్మ వ్యాపారా వాణిజ్య కులవత్తుల కార్మికులు వరంగల్ చౌరస్తాలో దేశ ప్రధాని నరేంద్రమోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి కతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ బాబు పాల్గొని పాలాభిషేకం నిర్వహించి స్వీట్లు పంచి సంభరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ విశ్వకర్మ యోజన పథకంతో విశ్వ బ్రాహ్మణులు తదితర కులవత్తుల వారికి 2లక్షల వరకు రుణం ఇవ్వనుందని గరిష్టంగా 5శాతం వడ్డీతో ఈ రుణాన్ని అందించ నుందని తెలిపారు. చేతివత్తుల వారికి రోజుకు 500ఉపకార వేతనంతో పాటు శిక్షణ ఇచ్చిన తర్వాత పరికరాల కొనుగోలుకు 15వేల ఆర్థిక సాయం అందిస్తుందని తెలిపారు. ఈ అవకాశాన్ని అర్హులైన ప్రతి ఒక్కరూ వినియోగించు కోవాలని చేతి వత్తుల కార్మిక సోధరులకు విజ్ఞప్తిచేశారు.

ఈ కార్యక్రమంలో విశ్వకర్మ ఎంవిశ్వబ్రాహ్మణ వరంగల్ జిల్లా కన్వీనర్ శ్రీ రామోజు మోహనా చారి, గ్రేటర్ వరంగల్ విశ్వబ్రాహ్మణ అధ్యక్షులు ఉల్లి వెంకట్, కట్ల ఈశ్వర్ ప్రసాద్ వరంగల్ విశ్వబ్రాహ్మణ మాజీ జిల్లా అధ్యక్షులు జిల్లా నాయకులు వంగాల శ్రీనివాస్, గ్రేటర్ వరంగల్ విశ్వబ్రాహ్మణ కార్యదర్శి కందుకూరి రాజు బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అర్హులకు డబుల్‌బెడ్ రూములు మంజూరు చేయాలి

నవతెలంగాణ-మట్టెవాడ

అర్హులైన లబ్ధిదారులందరికీ డబుల్ బెడ్రూమ్ ఇళ్లను మంజూరు చేయాలని ప్రధాన డిమాండ్తో వరంగల్ బిజెపి పార్టీ అర్జీ దారులతో కలిసి ఖిలా వరంగల్ తహసిల్దార్ ఆఫీస్ వద్ద ధర్నాలో పాల్గొన్నారు . ఈ ధర్నాను ఉద్దేశించి బిజెపి రాష్ట్ర నాయకులు, వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు , తూర్పు కంటెస్టెంట్ అభ్యర్థి కుసుమ సతీష్ లు మాట్లాడుతూ కల్వకుంట్ల పాలనలో తెలంగాణ సమస్యల తెలంగాణ గా మారిందని అన్నారు. అనంతరం డిప్యూటీ రెవెన్యూ అధికారి వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రత్నం సతీష్ సా, కుసుమ సతీష్, బిజెపి నాయకులు గంట రవి కుమార్, బాకం హరిశంకర్, కనుకుంట్ల రంజిత్,పొట్టి శ్రీనివాస్ గుప్త, కాసు శిల్ప మాదాసి రాజు, మార్టిన్ లూథర్, తాబేటి వెంకట్ గౌడ్, ఆడెపు వెంకటేష్, మంద్రాతి వెంకటేశ్వర్లు, కొప్పుల క్రాంతి, గోకె వెంకటేష్, ఇనుముల అరుణ్, కోమాకుల నాగరాజు, టేకుమట్ల రేణుక, బిజెపి నాయకులు, కార్యకర్తలు, డబుల్ బెడ్ రూం ఇండ్లకు ఆశావహులు పాల్గొన్నారు.

నల్లబెల్లి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ పేర్లతో ప్రజలను దగా చేస్తుందని, అర్హులైన ప్రతి ఒక్కరికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేసి ఇంటి నిర్మాణానికి 10 లక్షలు అందించాలని బిజెపి మండల అధ్యక్షుడు రేవూరి నరసింహారెడ్డి అన్నారు. మండల కేంద్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి డబుల్ బెడ్ రూమ్ అందించాలని బిజెపి మండల కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో మెమొరండం అందించారు. గతంలో కేసీఆర్ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మిస్తానని, అనంతరం ఐదు లక్షల రూపాయలు ఇల్లు కట్టిస్తానని మాట మార్చి నేడు మూడు లక్షలతో ఇల్లు కట్టిస్తానని ప్రజలను మభ్యపెడుతున్నాడని, ఇంటి స్థలం లేని బీద ప్రజలకు మూడు లక్షలతో ఇల్లు ఎలా నిర్మించుకోవడం జరుగుతుందని ప్రశ్నించారు. స్థలం లేని బీద ప్రజలకు స్థలాన్ని కేటాయించి ఇంటి నిర్మాణం కోసం తక్షణ సహాయం చేయాలని అన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ ప్రజలను మోసం చేయడమే కెసిఆర్ ఆలోచన అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటి నిర్మాణానికి 10 లక్షల వారి అకౌంట్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను నెరవేర్చని బీఆర్ఎస్ నాయకులను నిలదీయాలని ప్రజలకు కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి బొట్ల పవన్, ఉపాధ్యక్షుడు వేముల రాజు, మామిండ్ల ఐలయ్య, శక్తి కేంద్ర ఇన్చార్జి ఓదెల అశోక్, ఎస్సీ మోర్చా అధ్యక్షుడు మామిడి కష్ణ, మండల నాయకులు నారాయణ, రాజిరెడ్డి, కుమార్, సారంగం, శ్రీనివాస్, ప్రభాకర్, ఇతర పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

శాయంపేట : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారం చేపట్టి తొమ్మిదేళ్లు గడుస్తున్న ఎన్నికల ముందు ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయకుండా కాలయాపన చేస్తుందని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రాయరాకుల మొగిలి ప్రభుత్వాన్ని విమర్శించారు. బిజెపి రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు టిఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తూ గురువారం బిజెపి మండల ప్రధాన కార్యదర్శి నరహరిశెట్టి రామకష్ణ ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మొగిలి మాట్లాడుతూ నిరుద్యోగ భతి, దళితులకు మూడెకరాల భూ పంపిణీ, దళిత బంధు, బీసీ బంధు, మైనార్టీ బంధు లాంటి పథకాలను అమలు చేయలేదని మండిపడ్డారు. ఎన్నికల సమయం దగ్గర పడుతుండడంతో ప్రభుత్వం గహలక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టి ప్రజలను మోసం చేస్తుందని మండిపడ్డారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలే అధికార పార్టీకి తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాసాని విద్యాసాగర్, దేవరాజ్, నవీన్, సుమన్, రాజశేఖర్, రాకేష్ రెడ్డి పాల్గొన్నారు.

నెక్కొండ : తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించడంపై బీజేపీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నెక్కొండ తాసిల్దార్ కార్యాలయం ముందు బిజెపి నాయకులు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. బిజెపి నాయకులు, మాజీ ఎంపీపీ గటిక అజయ్ కుమార్ మాట్లాడుతూ 2014 నుండి కేసీఆర్ అనేక హామీలు ఇచ్చి వాటిని నెరవేర్చకపోగా మళ్లీ ఎన్నికల ముందు వాగ్దానాలు చేసి ప్రజలను మరొకసారి మోసం చేయడానికి ప్రయత్నిస్తున్నారన్నారు. కేసీఆర్ హామీలలో దళిత ముఖ్యమంత్రి, దళితులకు, గిరిజనులకు మూడు ఎకరాల భూమి, నిరుద్యోగ భతి, రైతులకు ఉచిత ఎరువులు, పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, విదేశీ విద్యకు ఆర్థిక సహాయం, బీసీ బంధు, రెడ్డి కార్పొరేషన్, మైనార్టీ బంధు, యాదవులకు గొర్రెల పంపకం ఇలాంటి అనేక హామీలు మరచిన కేసీఆర్ని గద్దె దించే అవకాశం ప్రజలు వినియోగించుకోవాలన్నారు . అవినీతి రహిత మోడీ సారధ్యంలోని బిజెపి ప్రభుత్వ ఏర్పాటుకు ప్రజలు ముందుకు రావాలని పిలుపునిచారు. అనంతరం తహసిల్దార్ కు వినతి పత్రంమిచారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు అంబాల రాంగోపాల్ గౌడ్ , వేణుగోపాల్ రెడ్డి, అప్పల్ రావు పేట సర్పంచి వడ్డే రజిత సురేష్, పులి ప్రసాద్, కక్కర్ల అనిల్, దయ్యాల వెంకన్న, సూలం సారయ్య, ఎం సతీష్, కాసు మల్లికార్జున్ రెడ్డి ,గోపగాని శ్రీకాంత్ గౌడ్, వినోద్ యాదవ్ పాల్గొన్నారు.

వేలేరు : ప్రజా సమస్యలు పరిష్కరించాలని మండల బిజెపి పార్టీ అధ్యక్షులు కాట్రేవుల రాజుయాదవ్ అధ్యక్షతన పార్టీ శ్రేణులు వేలేరు తహశీల్దారు కొమీకి గురువారం వినతి పత్రం అందజేసారు. ఈ సందర్భంగా రాజుయాదవ్ మాట్లాడుతూ బిజెపి బస్తీ బాటలో బాగంగా వేలేరు మండలంలోని ప్రజలను కలిస్తే ప్రజలు ఎదుర్కోంటున్న పలు సమస్యలు తమ దష్టికి వచ్చాయన్నారు. డబుల్ బెడ్ రూం, పెన్షన్ , గుంతల రోడ్లు, సిసిరోడ్లు లేని కాలనీలు, నిరుద్యోగభతి, గ్రామ, మండల కార్యాలయాల నిర్మాణం లేకపోవడం, అధిక బస్ చార్జీల మూలంగా ప్రజలు పలు సమస్యలు దుర్కోంటున్నారన్నారు. వెంటనే వీటి పరిష్కారానికి ప్రభుత్వం పై తహశీల్దార్, అధికారులు వత్తిడి తీకురావాలని వినతిపత్రం సమర్పిస్తూ పరిష్కరించాలని డిమాండ్ చేసారు. కార్యక్రమంలో సతీష్, రాజు, అరవింద్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

నడికుడ : తెలంగాణ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు, కేంద్ర మంత్రి వర్యులు కిషన్ రెడ్డి, హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ ఆదేశాల మేరకు నడికూడ మండల అధ్యక్షుడు గోగుల రాజిరెడ్డి ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను నిరసిస్తూ బిజెపి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్ణ చారి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల ఇస్తామని హామీ ఇచ్చి గద్దెనెక్కిన బీఆర్ఎస్ ప్రభుత్వం పేదలను మాత్రం పట్టించుకోవడంలేదని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుజ్జల సత్యనారాయణ, మేకల రాజవీరు, దండు సురేష్, సింగవేన రవీందర్, గొనెల కోటి, మొర్రి మొగిలి, సాంబరెడ్డి, ఇంద్రసేనారెడ్డి, దండు సురేష్, 200 మంది బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ఎన్‌జీవోస్ కాలనీ : వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోనిఅర్హులైన పేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళ పంపిణీ చెయ్యాలి అని దళిత బంధును 100శాతం అమలు చెయ్యాలి అని, దళిత బంధులో కమిషన్ తీసుకున్న రాబందులను అరెస్ట్ చేసి చీటింగ్ కేసు పెట్టాలి అని నిరుద్యోగులకు లక్ష ఉద్యోగాలతో పాటు, నిరుద్యోగ భతి ఇవ్వాలని ఏనుగుల రాకేష్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ గురువారం రోజున హన్మకొండ లోని హనుమకొండ తాసిల్దార్ కార్యాలయం ఎదుట బీజేపీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించి, హనుమకొండ డిప్యూటీ తహసిల్దార్ కి వినతి పత్రం ఇచ్చినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పల్లెబాటలో ప్రజల నుండి ప్రజా సమస్యలపై వినతులు తీసుకున్నాం, అని ఆ వినతి పత్రాలతో కేసీఆర్ ఫామ్ హౌస్ నిండి పోతుందన్నారు. కెసిఆర్ 2015 లో డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తామని వరంగల్ కు వచ్చినప్పుడు చెప్పారు కానీ ఇప్పటివరకు ఏ ఒక్కరికి ఇల్లు ఇవ్వలేదని పేదల సొంతింటి కళ నెరవేరలేదు అన్నారు. కట్టి సిద్ధంగా ఉన్న ఇళ్లను కూడా ప్రజలకు ఇవ్వడానికి బి ఆర్ ఎస్ నాయకులకు మనసు రావడం లేదు అన్నారు. వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ ఆయన అనుచరులు పూర్తిగా కమిషన్ కింగ్ లుగా మారిపోయి పేద ప్రజలకు డబుల్ బెడ్ రూం ల ఇళ్ళ ఆశ చూపి కమిషన్లు గుంజుతున్నారన్నారు.

నాలుగుసార్లు ఎమ్మెల్యే గా గెలిచిన దాస్యం వినయ్ భాస్కర్ కనీసం 4 ఇల్లు కూడా పంపిణీ చెయ్యకుండా ఏ మొహం పెట్టుకొని మళ్ళీ ప్రజల్లో తిరగాలని చూస్తున్నాడో అర్థం కావడం లేదు అన్నారు. బి ఆర్ ఎస్ నాయకులకు నిజాంగా దమ్ముంటే ముఖ్యమంత్రి కెసిఆర్ ని ఒప్పించి బాలసముద్రం లో కట్టి సిద్ధంగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పంపిణీ చెయ్యాలి అన్నారు.

ఇల్లు లేకపోవడం వల్ల కిరాయి ఇళ్లలో ఉండే సుమారు 40 వేల మంది ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు అన్నారు. కనీసం చనిపోతే శవాలను వెయ్యడానికి కిరాయి ఇళ్లలోకి రానివ్వకపోవడంతో నరకయాతన అనుభవిస్తున్నారు అని బ్రతికి ఉన్నప్పటి కంటే చనిపోయాకే ఇళ్లులేని పేదలు ఎక్కువ ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.బీజేపీ సీనియర్ నాయకులు, రావుల కిషన్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి దేశిని సదానందం లు మాట్లాడుతూ 9 ఏళు గడుస్తున్నా హన్మకొండ లో ఒక్క ఇల్లు కూడా పంపిణీ చెయ్యలేదని,దళిత బందులో ఎమ్మెల్యే లు లంచాలు తీసుకుంటున్నారని స్వయంగా సీఎం కేసిఆరే అంటున్నాడని ఇక దళిత బందుకు అర్థం ఏముందని, కేవలం ఎమ్మెల్యే లను బతికించడానికి దళితులను దగా చేసి దోచుకోవడానికే దళిత బంధు పథకం పెట్టారని అన్నారు. నిరుద్యోగులకు నిరుద్యోగ బతితో పాటు, లక్ష ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అమర్ నాథ్ రెడ్డి, రాజేంద్ర ప్రసాద్, ఓం ప్రకాష్, సంతోష్, సారంగపాణి, బైరి శ్రావణ్, జన్ను మధు, బాపు, ఎల్లారెడ్డి, అనిల్, రాజేష్, లక్ష్మణ్ శివరాం, నితిన్ లు పాల్గొన్నారు.

వరద బాధితులకు ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ-పెద్దవంగర

ఇటీవలి కాలంలో కురిసిన భారీ వర్షాలకు మండల పరిధిలోని పోచంపల్లి గ్రామానికి చెందిన పిండి యాకయ్య, పిండి శ్రీను వరదలో చిక్కుకుని ఒకే కుటుంబానికి చెందిన అన్నదమ్ములు ఇద్దరూ మతి చెందిన విషయం తెలిసిందే. బాధిత కుటుంబాలను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లేగ రామ్మోహన్ రెడ్డి గురువారం పరామర్శించి, రూ. 10 వేలు ఆర్థిక సాయం అందించారు. బాధిత కుటుంబ సభ్యులకు బీజేపీ అన్ని విధాల అండగా ఉంటుందన్నారు. ప్రభుత్వం వెంటనే ఆ కుటుంబాలకు 10 లక్షల చొప్పున ఎక్స్ గ్రేషియా చెల్లించి ఆదుకోవాలన్నారు. కార్యక్రమంలో జాయింట్ కన్వీనర్ సుంకరనేని కోటేశ్వర్ రావు, మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షుడు రంగు రాములు, మండల అధ్యక్షుడు బొమ్మరబోయిన సుధాకర్, తలారి సోమయ్య, సాయిని ఝాన్సీ రవి, దేవరుప్పుల ప్రధాన కార్యదర్శి కాసాని సత్తన్న యాదవ్, రాజు, యాకాంబ్రం, కవిరాజు, సాయి, తరుణ్, అనిల్ ,రాకేష్, మహేష్, సంపత్, శ్రీకాంత్, సుమన్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బ్యాగ్స్, కుర్చీలు అందజేత

నవతెలంగాణ-బయ్యారం

మండలంలోని పంది పంపుల ప్రాథమిక ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు లయన్స్ క్లబ్ మహబూబాబాద్ వారి ఆధ్వర్యంలో వారి విద్యాభివద్ధికి తోడ్పాటుగా 15 వేల రూపాయలు విలువ చేసే స్కూల్ బ్యాగులు మరియు వారు కూర్చోడానికి కుర్చీలను గురువారం లయన్స్ క్లబ్ కార్యాలయం మహబూబాబాద్ నందు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీకాంత్ నాయక్ కు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు శ్రీకాంత్ మాట్లాడుతూ...గిరిజన నిరుపేద విద్యార్థుల మెరుగైన విద్య కోసం తోడ్పాటు అందించిన లయన్స్ క్లబ్ వారికి అలాగే దీనికి సహకరించిన గోపు లక్ష్మీకాంత్ కు ప్రత్యేక కతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జిల్లా అధ్యక్షుడు వెంకట్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, ట్రెజరర్ కాలినాద్, డా.జగన్మోహన్ రావు, పి. రమేష్, పివీ. ప్రసాద్, రవిచంద్ర రెడ్డి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా ఝాన్సీరెడ్డి



నవతెలంగాణ-పెద్దవంగర

కాంగ్రెస్ కార్యకర్తల కుటుంబాలకు పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ నాయకురాలు హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి అన్ని విధాల అండగా నిలుస్తుందని ఆ పార్టీ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్ అన్నారు. మండల పరిధిలోని గంట్లకుంట గ్రామానికి చెందిన తేలుకుంట్ల వజ్రమ్మ (85) ఇటీవల వద్ధాప్యంతో మతి చెందారు. గురువారం కాంగ్రెస్ నాయకులు ఝాన్సీ రెడ్డి సహకారంతో బాధిత కుటుంబానికి రూ. 5 వేలు ఆర్థిక సాయం అందించారు. బాధిత కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. అనంతరం సురేష్ మాట్లాడుతూ.. కార్యకర్తలు ఎవ్వరూ అధైర్య పడొద్దని, రాష్ట్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని జోస్యం చెప్పారు. ఝాన్సీ రెడ్డి గెలుపు కోసం పార్టీ కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎండీ ముక్తార్ పాషా, దాసరి శ్రీనివాస్, సీతారాం నాయక్, సైదులు, జాను, కర్ణాకర్, బండి బుచ్చి రాములు, ఎరుకలి యాకయ్య, మునగాల సోమ నర్సయ్య, కొండ్రాతి కొమరమల్లు, ముత్తినేని సోమన్న, సాయిని వీరయ్య తేలుకుంట్ల సోమయ్య, తేలుకుంట్ల మహేష్, చింతల నర్సయ్య, గుర్రం శ్రీశైలం, బండి లచ్చయ్య, తాటిపాముల సంపత్, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

టీపీటీఎఫ్ సభ్యత్వ నమోదు

నవతెలంగాణ- నరసింహులపేట

తెలంగాణ ప్రోగ్రెస్ టీచర్స్ ఫెడరేషన్ నరసింహుల పేట మండల శాఖ ఆధ్వర్యంలో నరసింహుల పేట, మండలంలోని ప్రాథమికోన్నత పాఠశాల వంతడుపుల ,ప్రాథమిక పాఠశాల నరసింహులపేట స్టేజి, కస్తూరిబా బాలిక విద్యాలయం, పిచ్చి రాము తండా, ప్రాథమికోన్నత పాఠశాల రామన్నగూడెం ,ముంగిమడుగు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నరసింహుల పేట, బొజ్జన్నపేట ,కంసల్యదేవిపల్లి, బీముల తండా, అజ్మీర తండా తదితర పాఠశాలల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టడం జరిగింది .ఈకార్యక్రమము టి పి టి ఎఫ్ నరసింహుల పేట మండల అధ్యక్షులు వేణుగోపాల్ మరియు ప్రధాన కార్యదర్శి వై క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దంతాలపల్లి మండల అధ్యక్షులు టి రవీందర్,మోహన్, బాలాజీ రవికుమార్, నరసింహారావు సురేష్ ,టి రాజు తదితరులు పాల్గొన్నారు.

దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాడిన పాపన్న

నవతెలంగాణ-మహబూబాబాద్ దోపిడీ దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాడిన మహావీరుడు సర్దార్ సర్వాయి పాపన్న అని కేజీ కేప జిల్లా ప్రధాన కార్యదర్శి గౌనీ వెంకన్న అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న 373 వ జయంతి ఉత్సవాల సందర్భంగా గురువారం మహబూబాబాద్ మండలం వీధిలో పోసేపల్లి గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న ఫోటోకు పూలదండలు వేసినారు సర్దార్ సర్వాయి పాపన్న జయంతి ఉత్సవ కార్యక్రమం జరిగింది. ఈ జయంతి సభకు ముఖ్య అతిథులుగా కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గోని వెంకన్న నాయకులు సుదగాని మురళి మాట్లాడుతూ 350 సంవత్సరాలకితమే దోపిడీ దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాడిన మహావీరుడు సర్దార్ సర్వాయి పాపన్న అన్నారు. ఆయన గౌడ కులంలో పుట్టినప్పటికీ అనగారిక వర్గాలకు నాయకత్వం వహించి బహుజనులు ఐక్యం చేసి 12 మందితో మొదలుపెట్టి 12000 సైనికకులను ఏర్పాటుచేసి కళాశాపురం నుంచి మొదలుకొని గోల్కొండ కోటను జయించి రాజ్యమేరిన యోధుడు అని కొనియాడారు. ఆయన ను స్ఫూర్తిగా తీసుకొని యువకులంతా ముందుకు రావాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు కోల యాదగిరి కుల పెద్దమనిషి బత్తిని నరసయ్య దూపటి వీరన్న దొంతు లక్ష్మణ్ బబ్బూరి ఐలయ్య బత్తిని సతీష్ గునిగంటి లింగమూర్తి దొంతు వీరన్న చింతనూరు శ్రీనివాస్ బత్తిని వెంకన్న కోల సుధాకర్ గౌని దర్గయ్య బొమ్మ గాని మల్లయ్య మోటపోతుల దుర్గయ్య గీత గాని శ్రీనివాస్ తదితరులుపాల్గొన్నారు.

పేదలకు వెంటనే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలి: బీజేపీ

నవతెలంగాణ-పెద్దవంగర

అర్హులైన పేదలందరికీ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయించాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లేగ రామ్మోహన్ రెడ్డి, మహబూబాబాద్ జిల్లా జాయింట్ కన్వీనర్ సుంకరనేని కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. గురువారం బీజేపీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలని కోరుతూ మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో డీటీ రాజు కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రామ్మోహన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు రంగు రాములు గౌడ్ తో కలిసి మాట్లాడారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పూర్తయిన చోట ఏండ్లు గడుస్తున్న అర్హులకు అందించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. మరికొన్నిచోట్ల ఇప్పటివరకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం అసంపూర్తిగా ఉన్నదని వాటిని పూర్తి చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. 9 ఏళ్ల కేసీఆర్ పాలనలో రాష్ట్రంలోని పేద ప్రజలకు ప్రభుత్వం గూడు కట్టించకపోవడం బాధాకరం అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద పేదలకు ఇళ్ల నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వానికి తన వాటాగా కోట్లాది రూపాయలు విడుదల చేసినా నేటికీ ఎందుకు కేటాయించడం లేదని ప్రశ్నించారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని అన్నారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు బొమ్మరబోయిన సుధాకర్, జిల్లా నాయకులు తలారి సోమన్న, సాయిని ఝాన్సీ రవి, జలగం ఆనంద్, దేవరుప్పుల ప్రధాన కార్యదర్శి కాసాని సత్తన్న యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

బాల వికాస సేవలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-పెద్దవంగర

సామాజిక సేవ దక్పథంతో గ్రామాల్లో బాలవికాస స్వచ్ఛంద సంస్థ అందిస్తున్న సేవలు గొప్పవని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఉప్పరగూడెం సర్పంచ్ దుంపల జమున సమ్మయ్య అన్నారు. తొర్రూరు డివిజన్ కేంద్రానికి చెందిన శ్రీలక్ష్మి హాస్పిటల్ సాకారంతో డాక్టర్ గోవర్ధన్ నాయక్ ఆధ్వర్యంలో గ్రామంలో గురువారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ..సమాజ సేవలో బాల వికాస సంస్థ ఎన్నో స్వచ్ఛంద సంస్థలకు ఆదర్శంగా నిలుస్తుందన్నారు. ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించినప్పుడే ఆరోగ్యంగా ఉంటారన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో బాలవికాస ప్రధాన కోఆర్డినేటర్ మద్దెల రమ, కోఆర్డినేటర్లు శోభ, సరిత, మాజీ ఉప సర్పంచ్ మేకల శ్రీనివాస్, హాస్పిటల్ సిబ్బంది నజీర్, మాధవి, వినీష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

నవతెలంగాణ-కొత్తగూడ

ముఖ్యమంత్రి కెసిఆర్ ఎన్నికల ముందు రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలన్నిటిని నెరవేర్చాలని బిజెపి రాష్ట్ర పాలసీ రీసర్చ్ ఇంచార్జ్ భూక్య రాజు నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం బిజెపి మండల కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసిల్దార్ కార్యాలయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇల్లు లేని ప్రతి కుటుంబానికి డబుల్ బెడ్ రూమ్ మంజూరు చేయాలన్నారు. అంతేకాకుండా ప్రతి నిరుద్యోగి 3016 నిరుద్యోగ భతి చెల్లించాలన్నారు. దళితులకు మూడెకరాల భూమి ఇంటికో ఉద్యోగం తోపాటు కేజీ టు పీజీ ఉచిత నిర్బంధ విద్యను పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు వాసం మునిందర్, మండల ప్రధాన కార్యదర్శి తోటకూరి మధు, యాదగిరి మురళి, వన బంధు రాష్ట్ర కన్వీనర్ బోడ నవీన్ నాయక్, బీజేవైఎం జిల్లా కార్యదర్శి వజ్జ రవి, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు, కొత్తగూడ ఉపసర్పంచ్ ఈసం నరేష్, బీజేవైఎం మండల అధ్యక్షులు కొట్టే శ్రీనివాస్, మండల నాయకులు యాకయ్య, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

కొత్త ఓటర్లను గుర్తించండి: కలెక్టర్ శశాంక

నవతెలంగాణ-మహబూబాబాద్

18 సంవత్సరాల కొత్త ఓటర్లను గుర్తించాలని జిల్లా కలెక్టర్ శశాంక అధికారులను ఆదేశించారు.గురువారం ఐడిఓసి లోని కలెక్టర్ సమావేశ మందిరంలో 18 సంవత్సరంల ఓటర్ల ను గుర్తించేందుకు సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ఈనెల 19వ తేదీన 5 కే రన్ చేపడుతున్నందున ఏర్పాటు చేసిన కేంద్రాలలో ఓటర్ నమోదు కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. 18 సంవత్సరముల యువ ఓటర్లను గుర్తించేందుకు వారికి కొత్తగా ఓటు హక్కు కల్పించేందుకు కళాశాలల్లోనూ వసతి గహాలల్లోనూ అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ఓటు హక్కు నమోదు చేసుకునేందుకు ఫారం- 6 లను ఇచ్చి సమగ్ర వివరాలను సేకరించాలన్నారు.విద్యాసంస్థలన్నిటికీ సమాచారం ఇవ్వాలని సమగ్ర నివేదికలు అందించాలన్నారు ఆగస్టు 21 సోమవారం నాడు ఓటర్ల జాబితా ముసాయిదా ను పబ్లిష్ చేస్తామన్నారు. 50 మంది కంటే అధికంగా ఉంటే ఆయా ప్రాంతంలోనే కేంద్రాన్ని ఏర్పాటు చేసి దరఖాస్తులు స్వీకరించాలన్నారు.ఆర్డీవోలు నియోజకవర్గం ఓటర్ల జాబితా వివరాల నివేదిక తీసుకోవాలన్నారు.పూర్తి చేసిన దరఖాస్తులను ఈ నెల 19వ తేదీ వరకు స్వీకరిస్తామన్నారు.ఓటరు జాబితాలో నమోదు చేసుకుని ఇతర పోలింగ్ కేంద్రాలకు మార్చుకునేందుకు ఫారం 8 ద్వారా అందజేయాలన్నారు. క్రీడల్లో గుర్తింపు పొందినవారిని బ్రాండ్ అంబాసిడర్లుగా తీసుకోవాలని



చెప్పారు.స్వీప్ నోడల్ అధికారులు కార్యక్ర మానాలను ముమ్మరంచేసి 18 సంవత్సరముల ఓటర్లను అధిక సంఖ్యలో గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డేవిడ్ గిరిజన సంక్షేమ అధికారి ఎర్రయ్య బీసీ సంక్షేమ అధికారి నరసింహ స్వామి షెడ్యూల్ కులాల సంక్షేమ అధికారి స్వీప్ ప్రజలు పాల్గొన్నారు నోడల్ అధికారి సన్యాసయ్యా మైనారిటీ సంక్షేమ అధికారి శ్రీనివాస్ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ రాజు ఇంటర్మీడియట్ అధికారి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి: ఎమ్మెల్యే రాజయ్య



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

నియోజక వర్గ ప్రజలు సుభిక్షంగా ఉండాలని, మూడో సారి కేసీఆర్ ప్రభుత్వం అధికారంలోకి రావాలని కోరుకున్నట్లు మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే డా తాటికొండ రాజయ్య అన్నారు. గురువారం చిల్పూర్ బుగులు వెంకన్న దేవస్థాన చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే భద్రకాళి అమ్మవారి సన్నిధిలో రాజశ్యామల యాగం వేదపండితుల మంత్రోచ్చరణలతో ప్రత్యేక శ్రద్ధతో నిర్వహించారు. కాకతీయుల రాజుల కాలం నుంచి ఇలవేల్పుగా ఎంతో ప్రసిద్ధి గాంచినదని అన్నారు. రాష్ట్రం మరింత అభివద్ధి పథంలో ముందుకు సాగాలంటే కేసీఆర్ నాయకత్వాన్ని ప్రజలు ఆదరించాలని, నియోజక వర్గ ప్రజలు నాలుగు సార్లు ఎమ్మెల్యే గా గెలిపించారని, ఐదోసారి కూడా గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో నియోజక వర్గ ప్రజా ప్రతినిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

19న కొమ్మూరి ప్రమాణ స్వీకారం

నవతెలంగాణ-జనగామకలెక్టరేట్

కాంగ్రెస్ పార్టీ జిల్లా శాఖ అధ్యక్షులుగా నియమింపబడ్డ, పిసిసి సభ్యులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఈనెల 19న పదవీ బాధ్యతలు చేపట్టనున్నట్లు పాలకుర్తి నియోజకవర్గ పార్టీ నాయకురాలు, ఎన్నారై ఝాన్సీ రెడ్డి తెలిపారు. గురువారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆమె మాట్లాడుతూ శనివారం జనగామ మండలంలోని పసరమడ్ల స్టేజి వద్ద ఉన్న నవోదయ ఫంక్షన్ హాల్ నుండి కార్యకర్తల బైక్ ర్యాలీ ప్రారంభమై ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నుండి నెహ్రూ పార్కు జనగామ చౌరస్తా మీదుగా భ్రమరాంబ ఫంక్షన్ హాల్ వరకు చేరుకుంటుందని, అక్కడ ప్రమాణస్వీకార కార్యక్రమం ఉంటుందని అనంతరం కార్యకర్తల సమావేశం ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భువనగిరి పార్లమెంట్ సభ్యులు, పిసిసి స్టార్ కాంపెయినర్ కోమటిరెడ్డి వెంకటరెడ్డి పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు జిల్లెలా సిద్దారెడ్డి, ఉడత రవి, డిసిసి కార్యదర్శి



గంగ నర్సి రెడ్డి, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బనుక శివరాజ్ యాదవ్, 9వ వార్డు కౌన్సిలర్ ముస్తాల చందర్, పట్టణ కిసాన్ అధ్యక్షుడు శ్రీనివాస్, మీడియా ఇన్చార్జ్ పిట్టల సతీష్, దాసరి క్రాంతి, వేముల మల్లేష్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే ప్రజలకు సుభిక్షమైన పాలన



ఏఐసీసీ నాయకులు డాక్టర్ బొల్లపల్లి క్రిష్ణ

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

కాంగ్రెసుతోనే ప్రజలజు సుభిక్షమైన పాలన అందుతుందని ఏఐసీసీ నాయకులు డా. బొల్లపల్లి క్రిష్ణ అన్నారు. కాంగ్రెస్ జెండా నియోజక వర్గ కేంద్రంలో ఎగరేయాలని పటట్టుదలతో జోడో యాత్ర ప్రారంభించారు. గురువారం మండలంలోని శివుని పల్లికి చేరింది. ఈ సందర్భంగా ప్రజలు పెద్దయెత్తున అహ్వానం పలికారు. కూడలిలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూరాష్ట్రంలో ప్రజల పాలన కుంటుపడిందని అన్నారు. నియంతను తలపిస్తూ అన్ని వర్గాల ప్రజలను అణచి వేసే ధోరణితో కేసీఆర్ పాలన సాగిస్తున్నారని ధ్వజమెత్తారు. కేసీఆర్ 9యేండ్ల పాలనలో ప్రజలకి ఒరగబెట్టిందేమీ లేదని ఆరోపించారు. ప్రజా ఆస్తుల్ని అప్పనంగా అమ్ముతూ కోట్ల రూపాయలను దండుకుంటూ కేవలం కుటుంబ పాలన లక్ష్యంగా పాలిస్తున్నారని , ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. కేవలం కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు తెచ్చిన పథకాలు తప్ప, అమలుకు నోచుకోని హామీలు ఇచ్చి ప్రజల్ని మభ్యపెడుతున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని, గతంలో కాంగ్రెస్ పార్టీ బడుగు బలహీన వర్గాలకు మేలు చేసిన తీరుగా, మళ్లీ రేవంత్ నాయకత్వంలో అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తంచేశారు. జోడో యాత్రలో భాగంగా ప్రజలు పలకరిస్తే ఎవ్వరూ చూసిన తమ కష్టాల్ని ఏకరువు పెడ్తున్నారని, గ్రామ స్థాయిలో ఏ ఒక్కరూ సంతోషంగా లేరని అన్నారు. నియోజక వర్గంలో ఎక్కడా చూసిన అభివద్ధి శూన్యమని ఇద్దరూ ఉప ముఖ్యమంత్రి స్థాయికి చేరిన కడియం, రాజయ్య లు ప్రజలకు చేసిన ఏ ఒక్కటి లేదని, అధికార యావతో ఒకరినొకరు విమర్శలు చేసుకోవడం తప్ప, ప్రజలు పట్టించుకునే నాథుడే కరువయ్యాడని అన్నరున్ రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గంలో జెండా ఎగరేయడం ఖాయమని అన్నారు. రానున్న ఎన్నికల్లో ఈ కార్యక్రమంలో జఫర్గడ్ మండల మాజీ జడ్పిటిసి పట్టపూరి సదయ్య గౌడ్, మాజీ అధ్యక్షులు తూటి నరసింహ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు నీల రాములు, సీనియర్ నాయకులు చింత దేవదాస్, నీల లింగం, జిల్లా ఓబీసీ జాయింట్ కోఆర్డినేటర్ కోల శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు కుంభం ఉపేందర్, ఎర్రం శ్రీను, నీల రాకేష్, షాకీర్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీలో సర్పంచ్ భర్తలకున్న విలువ ఉపసర్పంచులకు లేదా..?

ఉపసర్పంచులకు అవమానం

పట్టించుకోని ఎమ్మెల్యే

నవతెలంగాణ-నర్సింహులపేట బిఆర్ఎస్ పార్టీలో సర్పంచ్ భర్తలకున్న విలువ ఉప సర్పంచ్లకు లేదా. డోర్నకల్ నియోజకవర్గంలోని నరసింహ పేట. మరిపెడ. చిన్న గూడూర్. దంతాలపల్లి. డోర్నకల్. కొరివి. గ్రామపంచాయతీలుండగా అందులో స్త్రీలు సర్పంచులుగా40 శాతం మంది ఉన్నారు. గ్రామపంచాయతీలో ఉపసర్పంచులు 10% స్త్రీలు. 25 శాతం పురుషులు ఉన్నారు.2019 తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం ఉప సర్పంచ్లకు చెక్ పవర్ ప్రకటించిన సంగతి విధితమే. పార్టీ పరమైన మీటింగ్లలో సర్పంచులు కంటికి కానరారు వారి భర్తలనే సర్పంచులుగా చలమణి చేస్తూ పార్టీ కార్యక్రమాలలో పాల్గొంటున్నారు. ఈ తతాంగం పార్టీ ముఖ్య నాయకులకు తెల్వదా అని అన్నారు. ప్రజెంట్ పదవిలో ఉన్న ఉప సర్పంచ్ లకు బిఆర్ఎస్ పార్టీ కార్యక్రమాలలో సముచిత న్యాయం కరువైందని అన్ని మండలాలు ఉప సర్పంచ్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు సర్పంచుల తో సహా పార్టీ మీటింగ్లకు, పండుగలకు పబ్బాలకు ఉప సర్పంచ్లు ఖర్చు చేస్తున్నామని వారు అన్నారు. ఇప్పటివరకు డోర్నకల్ నియోజకవర్గంలోని ఒక్క గ్రామంలో ఒక్క ఉప సర్పంచ్ కైనా, గడిచిన నాలుగు సంవత్సరాలలో ఎంపీ మాలోత్ కవిత, డోర్నకల్ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ కోటాలో వచ్చిన నిధులు ఎవ్వరికీ ఇవ్వలేదని అన్నారు. ఉపసర్పంచ్ కావాలంటే ఎన్నికల్లో వార్డ్ మెంబర్గా గెలిచి మళ్లీ వార్డ్ మెంబర్లచే ఎన్నుకోబడడం కత్తి మీది సాము లాంటిదని ఉప సర్పంచ్లు ఆవేదనతో అన్నారు. ఒకే ఒక్కసారి ఎన్నికల్లో గెలిచిన సర్పంచ్ భర్తలకి విలువ ఇస్తుంటే ఒకే ఎన్నికల్లో రెండో సార్లు గెలిచిన ఉప సర్పంచ్లకు విలువ ఇవ్వడం లేదు ఏమిటని ప్రశ్నించారు.బిఆర్ఎస్ పార్టీకి ఉప సర్పంచ్ల సేవలు అవసరం లేదా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా నియోజకవర్గం లో ఉన్న బిఆర్ఎస్ ముఖ్య నాయకులు ఆలోచించి పార్టీ కార్యక్రమాలలో సర్పంచులతో సహా ఉపసర్పంచులను సముచిత గౌరవించాలని ఉప సర్పంచ్ డిమాండ్ చేశారు.అనంతరం రాబోయే ఐదు నెలలలో ఎలక్షన్లు రావడం వలన ఉపసర్పంచ్ లకు న్యాయం జరిగిన ఎమ్మెల్యే స్పందించి ఉపసర్పంచ్ లకు కూడా ఎమ్మెల్యే కోటాల నుండి నిధులు విడుదల చేసి వారికి కూడా పని కల్పించాలని డోర్నకల్ నియోజకవర్గంలో ఉన్న ఉప సర్పంచ్లుఅందరూ కోరారు సర్పంచులకు ఇచ్చిన మర్యాద మా కూడా ఇవ్వాలని స్టేజి మీదకి మమ్ములను కూడా పిలవాలని ఉప సర్పంచ్ లు ఎమ్మెల్యేకు కోరారు..

డాక్టర్ సుధాకర్ రావుకు శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

నవతెలంగాణ-దేవరుప్పుల

రాష్ట్ర ఆరోగ్యశ్రీ ట్రస్ట్ చైర్మన్ గా నియమితులైన మాజీ ఎమ్మెల్యే, డాక్టర్.నెమరుగొమ్ముల సుధాకర్ రావుని గురువారం హైదరాబాదులో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి ఘనంగా సత్కరించి పుష్పగుచ్చం అందజేసి మండల బిఆర్ఎస్ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు మొలుగూరి రమేష్, పిఎసిఎస్ మాజీ చైర్మన్ పాము మోహన్, సీతారాంపురం సర్పంచ్ రెడ్డిరాజుల రమేష్, కామారెడ్డి గూడెం ఎంపీటీసీ మహ్మద్ జాకీర్, పెద్దమడూరు మాజీసర్పంచ్ బోనగిరి, నరసింహ, పులిపంపుల భాస్కర్, షబ్బీర్, మహేష్, ముత్తయ్య, రమణారెడ్డి, జంపన్న,తుల్లా, ప్రవీణ్,నాగేష్, తదితరులు.పాల్గొన్నారు.



చిన్న పారిశ్రామికవేత్తలకు నైపుణ్య అభివృద్ధి శిక్షణ

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

2023-24 సంవత్సరానికి గాను ఖాదీ గ్రామీణ పరిశ్రమల మిషన్, సూక్ష్మ, మధ్య తరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే నైపుణ్య అభివద్ధి, శిక్షణ పరికరాల పంపిణీ కోసం ఆసక్తిగల చిన్న పారిశ్రామికవేత్తల నుండి దరఖాస్తు స్వీకరిస్తున్నట్లు జిల్లా పరిశ్రమల శాఖ మేనేజర్ రమేష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అగరుబత్తుల తయారీ, పేపర్ ప్లేట్స్ తయారీ, లేజర్ ఫుట్వేర్, తేనెటీగల పెంపకం, చింతపండు ప్రాసెసింగ్, పండ్లు కూరగాయల ప్రాసెసింగ్, కుండల తయారీ, టీ తయారీ సైకిల్ పంపిణీ, ప్లంబర్, ఎలక్ట్రిషన్ తదితర వత్తుల్లో నైపుణ్యత పెంచుకునేందుకు 18 ఏళ్ల నుండి 55 సంవత్సరాల మధ్య ఉన్న వారరు అర్హులని పేర్కొన్నారు. ఒక కుటుంబం నుండి ఒక సభ్యుడికి మాత్రమే ఈ అవకాశం ఉంటుందని, దరఖాస్తుదారుడు గతంలో ఏదైనా ప్రభుత్వ పథకం నుండి ప్రయోజనాలు పొంది ఉండొద్దని, సంభవిత పరిశ్రమలలో ఇప్పటికే శిక్షణ పొందిన వ్యక్తులు అర్హులని, దరఖాస్తు చేసుకునే సమయంలో పూర్తి సమాచారం చిరునామా ఆధార్, మొబైల్ నెంబరు, కులతవీకరణ పత్రము, వాటిని ధవపరిచి పత్రాల జిరాక్స్ కాపీలను విధిగా సమర్పించాలని, పూర్తి చేసిన దరఖాస్తులను ఆగస్టు18 లోపు హైదరాబాదులోని గ్రామీణ పరిశ్రమల మిషన్ కార్యాలయంలో అందజేయాలని సూచించారు.

పిఆర్‌సి ని వెంటనే ప్రకటించాలి

నవతెలంగాణ-పాలకుర్తి

ఉపాధ్యాయులకు ప్రభుత్వం వెంటనే పి.ఆర్.సిని ప్రకటించాలని టిడిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎం యాదయ్య డిమాండ్ చేశారు. టి డి టి ఎస్ ఐదవ రాష్ట్ర వైజ్ఞానిక రజోత్సవ మహాసభల కార్యక్రమాల్లో భాగంగా గురువారం మండలంలోని పలు పాఠశాలల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమంతో పాటు విరాళాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా యాదయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయులకుపి ఆర్ ఇవ్వాలని, సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని తక్షణమే పునర్ధరించాలని అన్నారు. సంవత్సర కాలంగా పెండింగ్లో ఉన్న ఉపాధ్యాయ, ఉద్యోగుల డిపి బిల్లులు మెడికల్ బిల్లులు జిపిఎఫ్ పార్ట్ ఫైనల్ బిల్లులు తక్షణమే అమలు చేయాలని, బదిలీలు, పదోన్నతులు కల్పించి నూతన నియామకాలు చేపట్టి విద్యావ్యవస్థలోని సమస్యలన్నిటిని తీర్చాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన విద్యా విధానాన్ని రద్దు పరచాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు చిదురాల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఎం డి షరీఫ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు పీ కమలాకర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు దేవగిరి సూర్య ప్రకాష్, ఏ శ్రీకాంత్ రమేష్ బాబు, మధుకర్, వేదవతి తదితరులు పాల్గొన్నారు.

ఉచిత బీమా, హెల్త్ కార్డు సౌకర్యం కల్పించాలి

నవతెలంగాణ-పాలకుర్తి రూరల్సమాజంలో అన్ని వర్గాల వారికి మూల కేంద్రంగా ఉండి చేతివత్తుల సేవలు అందించే విశ్వబ్రాహ్మణకమ్యూనిటీకి పది లక్షల రూపాయల విలువగల హెల్త్ కార్డు, ఉచిత బీమా సౌకర్యం కల్పించాలని విశ్వబ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షులు పప్పోజు యాక స్వామి డిమాండ్ చేశారు. పాలకుర్తి మండల కేంద్రంలో గురువారం వారు మాట్లాడుతూ సమాజానికి మూల ఆధారమైన వ్యవసాయంతో పాటు, గహ నిర్మాణం మొదలు అనేక వత్తి రంగాల లో విశ్వబ్రాహ్మణులు కీలకమైన భూమిక పోషిస్తున్నారని వారు పేర్కొన్నారు. వీరిలో విశ్వబ్రాహ్మణులని పేరుతో చలామణి లో ఉన్నాను ఐదు వత్తి కుల వత్తి రంగాలకు సంబంధించిన వారు ఉన్నారన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతంలో ఉన్నటువంటి వారిలో వడ్రంగి కమ్మరి వత్తి వారి యొక్క సేవలు గణనీయమైన అని అన్నారు. పేరులో చివరన బ్రాహ్మణులని ఉన్నను ఈ రంగంలో ఉన్న వారందరూ కూడా శ్రమజీవులేనని వారు పేర్కొన్నారు. ముఖ్యంగా ఐదు కుల వత్తులకు సముదాయమైనటువంటి విశ్వబ్రాహ్మణులకు గుర్తించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించే సంక్షేమ పథకాలలో ప్రత్యేక రిజర్వేషన్ సౌకర్యం కల్పించాలని వారు కోరారు.

పాపన్న జయంతి ఉత్సవాల్లో జెండా ఆవిష్కరణ

నవతెలంగాణ-బచ్చన్నపేట

మండలంలోని కేసిరెడ్డిపల్లి కల్లుగీత కార్మిక సొసైటీ ఆధ్వర్యంలో గురువారం సొసైటీ అధ్యక్షుడు యాదండ్ల శ్రీనివాస్ అధ్యక్షతన సర్దార్ సర్వాయి పాపన్న 373 వ జయంతి సందర్భంగా జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్నే వెంకట మల్లయ్య ముఖ్యఅతిథిగా హాజరైన సర్దార్ సర్వాయి పాపన్న ఫోటోకు పూలమాల వేశారు, అనంతరం సొసైటీ అధ్యక్షుడు జెండా ఆవిష్కరణ చేశారు,ముఖ్య అతిథులుగా జనగామ జిల్లా కమిటీ ఉపాధ్యక్షులు బండపల్లి శంకరయ్య మండల కార్యదర్శి బైరగోని వెంకటయ్య జనగామ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ పోతుల అంజయ్య కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు, ఈ కార్యక్రమంలో కేసిరెడ్డిపల్లి కల్లు గీత కార్మిక సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు

బాధిత కుటుంబానికి రూ.పదివేల ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ-దేవరుప్పుల



మండలంలోని కడవెండి గ్రామానికి చెందిన బిట్ల కష్ణమూర్తి (48) బ్రెయిన్ డెత్ తో బుధవారం మతి చెందగా రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశానుసారం బిఆర్ఎస్ మండల నాయకుడు ఏల సోమసుందర్ గురువారం గ్రామానికి వెళ్లి మతుడి కుటుంబానికి తన ప్రగాడ సానుభూతి తెలియజేసి ఆ కుటుంబానికి 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షులు నల్ల ఉమేష్, గ్రామ పార్టీ అధ్యక్షులు తాటిపల్లి మహేష్, ఉప సర్పంచ్ కాశబోయిన నగేష్, కో-ఆప్షన్ సభ్యులు ఎండి మజార్ పాషా, గుమ్మడవెల్లి శ్రీనివాస్, గుమ్మడవెల్లి ఎలేందర్, నల్ల యాదగిరి, నల్ల ఉపేందర్, నల్ల వీరస్వామి, భీఆర్ఎస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

దాడికి పాల్పడ్డ డాక్టర్ పై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ- లింగాలగణపురం

తమ భూమి దున్నతో దాడికి పాల్పడ్డ డాక్టర్ వెంకటేశ్వర పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని బాధితులు తాటిపాముల బాలకష్ణ తాటిపాముల వెంకటేశ్ లు పోలీసు స్టేషన్ లో పిర్యాదు చేసినట్లు తెలిపారు.గురువారం మండలం లోని కళ్లెం గ్రామంలో ని సర్వే నెంబర్లు 417,418,419,420,421,422,423 మా తండ్రి, సోదరి పేర్ల మీద భూమి ఉంది. వ్యవసాయ సాగు చేసుకుని జీవనం సాగిస్తున్నాం జనగామ కు చెందిన డాక్టర్ వెంకటేశ్వర్లు మరో ఐదుగురు తో నెంబర్ లేని ట్రాక్టర్ తో మాభూమి దున్నుతున్నారు.తమ భూమి ని ఎందుకు దున్నుతావా అని అడుగుతుంటే ట్రాక్టర్ తో పై పైకి తీసుకుని వచ్చి భయభ్రాంతులకు గురి చేశారు. తమపై దాడి చేసి గాయపచ్చారు.డాక్టర్ వెంకటేశ్వర్లు తోపాటు ఐదుగురు పై చట్టపరమైన చర్యలు తీసుకోని న్యాయం చేయాలని కోరారు.

ప్రజా యుద్ధనౌక గద్దర్ ఒక తాత్వికుడు

నవతెలంగాణ-పాలకుర్తిప్రజా యుద్ధనౌక గద్దర్ ఒక తాత్వికుడు అని సామాజిక ఉద్యమ కారుడు గుమ్మడిరాజుల సాంబయ్య అన్నారు. బుధవారం రాత్రి మండలంలోని గూడూరు లో గుగ్గిళ్ళ ఎల్లయ్య అధ్యక్షతన జరిగిన గద్దర్ యాది సభ సభలో సీపీఐ (యంయల్) లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రమేష్ రాజా, సీపీఎం మండల కార్యదర్శి మాచర్ల సారయ్య, కాంగ్రెస్ నాయకులు ఆదినారాయణ, జన సాంస్కృతిక మండలి జిల్లా కార్యదర్శి మాన్యపు బుజేందర్ లతో కలిసి ఆయన మాట్లాడుతూ గద్దర్ మూడు తరాలను ప్రభావితం చేసిన వ్యక్తి అని, సాయుధ విప్లవోద్యమం నుంచి సామాజిక ఉద్యమాల వరకు అనేక ఉద్యమాలను నిర్వహించారని తెలిపారు. ప్రజల కోసమే తమ గొంతును, తమ కలను, తన గలాన్ని జీవితాన్ని అర్పించిన వ్యక్తి అని కొనియాడారు. గద్దర్ను అనుసరించి పిల్లలందరినీ చదివించి గొప్ప వ్యక్తులుగా తీర్చిదిద్దాలని, రాబోయే తరాలకు రాజకీయాలతో పాటు ఉన్నత విద్యలో రాణించాలని పిలుపునిచ్చారు. అప్పుడే గద్దర్ కు నిజమైన నివాళి అర్పించినట్లు అవుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల చైర్మన్ నక్క సంజీవ, గౌరవ అధ్యక్షులు పోన్నం యాకయ్య, ప్రధాన కార్యదర్శి గడ్డి సమ్మయ్య, సభ్యులు బషీర్, మార్కండేయ, లోకనాథం, ఎల్లయ్య, సతీష్ నాయకులు మాజీ సర్పంచులు, యువకులు, కళాకారులు, ఉద్యమకారులు పాల్గొన్నారు.

19న జిల్లా కేంద్రంలో 5 కే రన్ : కలెక్టర్

నవతెలంగాణ-భూపాలపల్లి



ఈ నెల 19న జిల్లా కేంద్రంలో 5కే రన్ ఓటు ప్రాముఖ్యత పై అవగాహన నిమిత్తం అంబేద్కర్ స్టేడియం నుండి. ప్రొఫెసర్ జయశకర్ విగ్రహం మీదుగా నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ...రాష్ట్ర ఎన్నికల సంఘం సూచనల మేరకు ఆగస్టు 19న ఓటర్ ప్రాముఖ్యతపై అవగాహన కల్పించే విధంగా ఐ ఓట్ ఫర్ ష్యూర్ అనే నినాదంతో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో 5 కే నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ప్రతి ఒక్కరూ వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో తమ ఓటు హక్కు వినియోగించుకునే విధంగా ప్రచారం కల్పిస్తూ 5కే రన్ ను నిర్వహిస్తామని ఆయన తెలిపారు.

5కె రన్ విజయవంతం చేయాలి : కలెక్టర్

నవతెలంగాణ - ములుగు



భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈ నెల 19న ఉదయం 6 గంటలకు జిల్లా కేంద్రంలో ఐ ఓట్ ఫర్ షఉర్ అనే నినాదంతో నిర్వహించనున్న 5కె రన్ ను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆగస్టు 19న జిల్లా కేంద్రంలో 5కే రన్ ఓటు ప్రాముఖ్యత పై అవగాహన నిమిత్తం జిల్లా కేంద్రం లోని బస్ స్టాండ్ సర్కిల్ నుండి గటమ్మ దేవాలయం వద్ద ఉన్న ప్రభుత్వ అతిథి గహం, జూనియర్ కళాశాల వరకు ఐ ఓటు ఫర్ షూర్ అనే నినాదంతో నిర్వహించనున్న 5కె రన్ కార్యక్రమంలో ఎన్నికల అధికారులు, సహాయ ఎన్నికల అధికారులు, అన్ని శాఖల అధికారులు, యువత, విద్యార్థినీ, విద్యార్థులు, ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని ఆమె కోరారు.



జిల్లా ఎస్పీని కలిసిన నాయకులు

నవతెలంగాణ-గణపురం

జయశంకర్ భూపాలపల్లి జిల్లా నూతన సూపరెంటెంట్ ఆఫ్ పోలీస్ గా బాధ్యతలు స్వీకరించిన ఎస్పీ పుల్ల కర్ణాకర్‌ను గురువారం గణపురం మండల నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. గణపురం సొసైటీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, చెల్పూర్ ఎంపీటీసీ-2 చెన్నూరి రమాదేవి మధూకర్ మాజీ ఎంపీటీసీ దాసర రవీందర్, టీఆర్వికేస్ రాష్ట్ర నాయకులు వావిలాల తిరుపతి ఎమ్మెస్పి వరంగల్ జిల్లా ఇన్‌చార్జి అంబాల చంద్రమౌళి కలిసి సన్మానించారు.



జిల్లా గ్రంథాలయ చైర్మెన్ పరామర్శ

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండల కేంద్రంలో సర్పంచ్ లౌడియ లక్ష్మీ జోగ్యా నాయక్ గారి అత్తగారు లౌడియ రాజమ్మ 90 గురువారం అనారోగ్యంతో మరణించాడు. ములుగు జిల్లా గ్రంథాలయం చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, గోవిందరావుపేట మండల అధ్యక్షులు సూరపునేని సాయికుమార్ వెళ్లి మృతదేహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యంగా ఉండాలని వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ప్రధాన కార్యదర్శి లకావత్ నరసింహ నాయక్, పథ్వీరాజ్ ఉట్ల గోవిందరావుపేట మీడియా కోఆర్డినేటర్, గోవిందరావుపేట ఉపసర్పంచ్ ఏ హనుమంతురావు, భుక్య దేవా నాయక్, కటారి విజయభాస్కర్, వెంకటేశ్వరరావు ఉన్నారు. దుంపలగూడెం గ్రామానికి చెందిన అజ్మీర్ కస్నా నాయక్ మృతిచెందగా పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతుడి కుమారులు సాంబయ్య, గోపి సింగ్, మృతుడి కుటుంబ సభ్యులను ఓదార్చి అండగా ఉంటామని హామీ ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో సర్పంచ్ వాణి రాజు నాయక్ ,లౌడియా రాజు, అజ్మీర సాంబయ్య, అజ్మీర సురేష్ గోవిందరావుపేట ఉద్యమకారుల సంఘం అధ్యక్షులు, వార్డ్ నెంబర్ తుమ్మల శివ, భూక్య వెంకట స్వామి, తదితరులు పాల్గొన్నారు.

రైతుల ఖాతాల్లో రుణమాఫీ జమ

నవతెలంగాణ -మహాముత్తారం

తేది 11.12.2018 లోపు మహముత్తారం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం నందు లక్ష రూపాయల లోపు పంట రుణం తీసుకున్న 357 మంది రైతులకు మొత్తం రూ.1,38,06,607 రైతుల రుణ ఖాతాలలో రాష్ట్ర ప్రభుత్వం జమచేసింది. కసీఆర్ రైతు పక్షపాతి అని రైతు రుణమాఫీ ద్వారా మరొకమారు నిరూపించుకున్నారని పీఏసీఎస్ చైర్మన్ తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం రైతులకు ఋుణ మాఫీ చేసిన ముఖ్యమంత్రికి, వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, జిల్లా జెడ్పీ చైర్‌పర్సన్ జక్కు హర్షిని రాకేష్, పెద్దపల్లి జెడ్పీ చైర్‌పర్సన్ పుట్ట మధుకర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

గృహ'లక్ష్మీ'లు ఎవరో....?

కొనసాగుతున్న పరిశీలన

మండలంలో 2,599 దరఖాస్తులు

19 లోగా నివేదిక

నవతెలంగాణ-మల్హర్‌రావు

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన గహలక్ష్మీ పథకం పరిశీలన వేగవంత మైన కీలక దశకు చేరుకొంది. మండల వ్యాప్తం గా 15 గ్రామపంచాయతీల నుంచి 2,599 దరఖాస్తులు రాగా లబ్ధిదారుల పరిశీలన, ఎంపిక ప్రక్రియ కొనసాగుతోంది.వచ్చిన దరఖాస్తుల ఆధారంగా ఉదయం 7 గంటల నుంచే ఆయా గ్రామాల పంచాయతీ కార్యద ర్శుల ఆధ్వర్యంలో సర్వే టీమ్‌లు ఇంటింటా వెళ్లి క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నారు. గృహలక్ష్మీ పథకానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా ఈ పరిశీలన కొనసాగుతోంది. కాగా క్షేత్రస్థాయిలో పర్యటించే అధికారులు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల తహసీల్దార్ శ్రీనివాస్ దిశా నిర్దేశం చేశారు.

మండలంలో ఇలా....

మండలంలో మొత్తం 2,599 దరఖాస్తులు రాగా తాడిచెర్లలో 657, మల్లారం లో 271, పెద్దతూండ్లలో 227, చిన్నతూండ్ల లో 108, అడ్వాలపల్లిలో 170,దుబ్బపేటలో 45, కొయ్యూర్‌లో 120, వళ్లెంకుంటలో 224, కొండంపేటలో 72, ఇప్పలపల్లిలో 38, ఎడ్లపల్లిలో 144, మల్లంపల్లిలో 7,నాచారంలో 143, అన్ సాన్ పల్లిలో 121, రుద్రారంలో 252 వచ్చాయి.



సొంత స్థలం ఉంటేనే...?

నిరుపేదల సొంతింటి కలను నిజం చేసే క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం గహలక్ష్మీ పథకం ప్రవేశపెట్టడం తెలిసిందే. సొంత స్థలం ఉండి ఇంటి నిర్మాణం చేసుకునే వారికి రాష్ట్ర ప్రభుత్వం తిరిగి చెల్లించే అవసరం లేకుండా రూ.3లక్షల ఆర్థిక సహాయాన్ని అందించడమే ఈ పథక ఉద్దేశ్యం. మహిళల పేరిటన ఆర్థిక సహాయం అందించనుండటంతో ఈ పథకానికి గహలక్ష్మీ అనే నామకరణం చేశారు. ఈ పథకా నికి అర్హుల నుంచి తహశీల్దార్ కార్యాలయంలో ఇటీవల దరఖాస్తులు స్వీకరించారు.ఈ నెల 19వ తేదీలోగా పరిశీలన పూర్తి చేసి తుది నివేదిక అందజేయాలని ఆదేశించారు. ఆ నివేదికను కలెక్టర్ కు పంపించి 20వ తేదీ తరువాత రాష్ట్ర ప్రభుత్వం ప్రొసీడింగ్ అందజేయునట్లుగా తెలిసింది.



మహిళలపై జరుగుతున్న అత్యాచారాలను నియంత్రించడంలో ప్రభుత్వాలు విఫలం

ఎన్ఎఫ్ఐడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి కొరిమి సుగుణ

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

దేశంలో రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న హత్యాచారాలు దాడులను నియంత్రించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలం చెందాయని ఎన్ఎఫ్ఐ డబ్ల్యు భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కొరిమి సుగుణ విమర్శించారు. గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఏఐటియుసి కొమురయ్య భవన్ లో భారత జాతీయ మహిళా సమాఖ్య పట్టణ మహిళ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ప్రధాన కార్యదర్శి కొరిమి సుగుణ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. మణిపూర్ లో జరిగిన మహిళల అత్యాచార దాడులు యావత్తు భారతావని సిగ్గుతో తలదించుకునే సంఘటన అని గుర్తు చేశారు. అట్లాగే కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం మతతత్వాలను కులాలను రెచ్చగొడుతూ ప్రజాస్వామ్యానికి తూట్లు పొడిచే విధంగా వ్యవహరిస్తుందని మండిపడ్డారు. మణిపూర్ ఘటన యావత్ భారత వాణిని కదలిచ్చిందని, మహిళల పట్ల ప్రభుత్వాలు చిన్న చూపు చూస్తున్నాయని అన్నారు. మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని మహిళలకు రాజకీయ రంగాల్లో రిజర్వేషన్లు కల్పించి ఇంకా తగిన ప్రాధాన్యత కల్పించాలని కోరారు. మహిళలపై జరుగుతున్న దాడు ను నివారించేందుకు కఠినమైన చట్టాలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేయాలని డిమాండ్ చేశారు. దేశంలో, రాష్ట్రం లో చిన్నారులపై మహిళలపై ఎక్కడో చోట హత్యాచార ఘటనలు పునరావతం అవుతున్నాయని అన్నారు. మహిళల పట్ల ప్రభుత్వాలు చిత్తశుద్ధితో దాడులు, హత్యాచా రాలు అరికట్టాలని డిమాండ్ చేశారు.



సెకండ్ ఏఎన్ఎంలను పర్మినెంట్ చేయాలి

ఎంపీపీ, పీహెచ్‌సి చైర్మన్ మలహల్ రావు

నవతెలంగాణ-మల్హర్‌రావు

తమను రెగ్యులర్ చేయాలని నిరువధిక సమ్మె చేపట్టిన సెకండ్ ఏఎన్ఎం లను వెంటనే ప్రభుత్వం పర్మినెంట్ చేయాలని మండల ఎంపీపీ, తాడిచెర్ల ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చైర్మన్ చింతలపల్లి మలహల్‌రావు డిమాండ్ చేశారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నోటిఫికేషన్ నెం.02/2023ను క్యాన్సిల్ చేసి కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న ఎంపిహెచ్(ఫిమేల్) సర్వీసులను క్రమబద్ధీకరిం చాలని, 11వ పిఆర్‌సి. ప్రకారం కనీస వేతనం (బేసిక్)రూ.31,040తోపాటు డిఏ, హెచ్ఆర్ఏ, ఇతర అలవెన్సులు ఇవ్వాలని అన్నారు. పెండింగ్ ఎరియర్స్ వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. వ్యాక్సిన్ అలవెన్స్ రూ.500 తో పాటు, యూనిఫాం అలవెన్స్ రూ.2,500 ఇవ్వాలన్నారు. 180 రోజుల వేతనంతో కూడిన మెటర్నటీ లీవులు, మెడికల్ లీవులు ఇవ్వాలి.నైట్ డ్యూటీలు, ఓ.పి. డ్యూటీలు రద్దు చేసి బదిలీకి అవకాశం కల్పించాలని, విధి నిర్వహణలో చనిపో యిన వారికి ఎక్స్ గ్రేషియా ఇవ్వడంతో పాటు ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలన్నారు. ఫీల్డ్ డ్యూటీ చేస్తున్నందున ఎఫ్‌టిఏ. సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.



జీఎం గారు... నాకు న్యాయం చేయండి

సింగరేణి భూ నిర్వాసితుడు ఎర్రయ్య

నవతెలంగాణ -కోల్‌బెల్ట్

భూపాలపల్లి ఏరియా ఓపెన్ కాస్ట్ గనిలో భూమి కోల్పోయిన జిల్లా కేంద్రానికి చెందిన ఆకుదారి ఎర్రయ్య తనకు న్యాయం చేయాలని సింగరేణి అధికారులను వేడుకుంటున్నాడు. గురువారం ఎర్రయ్య తన గోడు విలేకరులకు వెళ్ళబోసుకుంటూ సింగరేణి భూనిర్వాసితులకు టెండర్ ప్రక్రియ ద్వారా వాహనాలు నడుపుకునే అవకాశం ఉంటుందని, దానిలో భాగంగా తనకు టెండర్ లో అవకాశం దక్కిందని, నాలుగు సంవత్సరాలకు గాను టీఎస్ 25 టీ 4330 వాహనాన్ని ఏర్పాటు చేసుకున్నానని తెలిపారు. తనకు నాలుగు సంవత్సరాల కాల పరిమితి ఉండగా ఇంకా తన వాహన గడువును ముగియకముందే ఆరు నెలల ముందుగా తన వాహనాన్ని పక్కనపెట్టి వేరొక వాహనాన్ని నడిపిస్తున్నారని ఆరోపించారు. జీఎం దష్టికి ఈ విషయాన్ని తీసుకువెళ్లినా ప్రయోజనం లేకుండా పోయిందని వాపోయారు. వ్యవసాయ భూమి పోవడంతో కేవలం వాహనం మీదనే బ్రతుకీడుస్తున్నానని , ఇప్పుడు జీవనాధారాన్ని కోల్పోయిన పరిస్థితి ఏర్పడిందని కన్నీటి పర్యంతమయ్యాడు. ఇకనైనా వెంటనే జీఎం ,అధికారులు తనకు న్యాయం చేసి తన కుటుంబాన్ని నిలబెట్టాలని వేడుకుంటున్నాడు.



విద్యార్థి ఉన్నతంగా రాణించినప్పుడే....

గురువుకు సంతోషం : విశ్రాంత ఆచార్యులు సోమ వెంకటేశ్వర్లు

ఇష్టంతో చదివి విజయం సాధించాలి : సర్పంచ్ శ్రీపతిబాపు

నవతెలంగాణ-మహాదేవపూర్

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలికలు) ఆవరణలో సర్పంచ్ శ్రీపతిబాపు సౌజన్యంతోగురువారం 2022-2023 విద్యా సంవత్సరంలో 10వ తరగతి ఫలితాల్లో ప్రతిభావంతులైన విద్యార్థుల అభినందన సన్మాన కార్యక్రమం కనుల పండుగగా జరిగింది. ముఖ్య అధితిగా విశ్రాంత తెలుగు పండితులు సోమ వెంకటేశ్వర్లు హాజరయ్యారు. అనంతరం విద్యార్థులను అభినందిస్తూ శాలువాలతో ఘనంగా సన్మానించి నగదు ప్రోత్సాహక బహుమ తులు అందజేశారు. పది లో పది గ్రేడ్ పాయింట్లు సాధించిన తెలుగు మాస్టారు దారం రాజబాపుని ఘనంగా సన్మానించారు. 9.7గ్రేడ్ పాయింట్లు సాధించిన శివ కష్ణ పాటశాల టాపర్‌గా ప్రభుత్వ పాఠశాలల విభాగంలో మండల స్థాయి టాపర్ గా నిలిచారని, బాసర ఐఐటి లో సీటు సాధించడం సాధించడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బొల్లం సతీష్ అన్నారు. అన్ని దానాల్లో కెల్లా విద్యాదానం గొప్పదని, పాఠశాల అభివద్ధికి సర్పంచ్ శ్రీపతిబాపు ప్రోత్సాహం అందించడానికి ముందువరుసలో ఉంటాడని అన్నారు. సర్పంచ్ గారి కషిని అభిందిస్తున్నామని తెలుగు ఉపాధ్యాయులు దారం రాజబాపు అన్నారు. బాసర ఐఐటిలో ఐదు మండలాలస్థాయిలో ఒకే విద్యార్థికి సీటు రావడం, మహాదేవపూర్ ప్రభుత్వ స్కూల్ విద్యార్థి శివ కృష్ణ కు రావడం గ్రామానికే గర్వకారణమని సర్పంచ్ శ్రీపతిబాపు అన్నారు. ఇష్టంతో చదవాలని పదిలో పది గ్రేడ్ పాయింట్లు సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. తన విద్యార్థి ఉన్నతంగా రాణించినప్పుడే గురువుకు సంతోషంగా ఉంటుందని అన్నారు. విద్యార్థులు శ్రద్ధతో చదువుకొని వద్ధిలోకి రావాలని,తల్లిదండ్రుల కల సాకారం చేయాలని విశ్రాంత ఆచార్యులు సోమ వెంకటేశ్వర్లు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయులు బొల్లం సతీష్, ఉపాధ్యాయులు, జిల్లా గ్రంధాలయ సంస్థ డైరెక్టర్ వెన్నంపల్లి మహేష్, తదితరులు పాల్గొన్నారు.



గృహలక్ష్మి దరఖాస్తులపై ఇంటింటి సర్వే

నవతెలంగాణ-గణపురం

గణపురం మండల కేంద్రంలో గృహలక్ష్మి దరఖాస్తులు చేసుకున్న వాటిపై ముమ్మరంగా ఇంటింటి సర్వే చేపట్టారు. గురువారం ఏఈఓ మౌనిక, అప్పయ్యపల్లి పంచాయతీ కార్యదర్శి పుష్పాల శ్రీకాంత్ ఆధ్వర్యంలో సర్వే ముమ్మురంగా సాగుతోంది. మూడు రోజుల నుండి మూడు టీమ్‌లుగా ఏర్పడి మండల కేంద్రంలో ఇంటింటికి వెళ్లి సర్వే కొనసాగిస్తున్నారు. ఎప్పటికప్పుడు తహసీల్దార్ సతీష్‌కుమార్, ఎంపీడీవో అరుంధతి పర్యవేక్షిస్తున్నారు.



కొయ్యూర్ ఎస్సైకి సన్మానాల వెల్లువ

నవతెలంగాణ-మల్హర్‌రావు

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వరదల్లో చిక్కుకుపోయిన మండలంలోని కొయ్యూరు గ్రామ పంచాయతీపరిధిలోని పివి నగర్‌కు చెందిన ఇద్దరు యువకులను ప్రాణాలకు తెగించి రక్షించినందుకు కొయ్యూరు ఎస్సై వడ్లకొండ నరేష్ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా సీఎం కేసీఆర్ చేతుల మీదుగా స్పెషల్ అవార్డు అందుకున్నందుకున్నారు. గురువారం కొయ్యూరు పోలీస్ స్టేషన్‌లో మర్యాద పూర్వకంగా కలిసి పలువురు శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, నాయకులు,యూత్ నాయకులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ధన్యవాదాలు

తహసీల్దార్ శ్రీనివాస్

నవతెలంగాణ-మల్హర్‌రావు

ఓటు అవగాహన కార్యక్రమంలో భాగంగా ఈనెల 19న మంథనిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి 5కె రన్ కార్యక్రమాన్ని మంథని రెవెన్యూ డివిజన్ అధికారి ఆదేశాల మెరుకు నిర్వహించడం జరుగుతుందని మండల తహశీల్దార్ వై శ్రీనివాస్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలో అన్ని గ్రామాల్లోని ఉత్సాహం ఉన్న యువతి,యువకులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల తహశీల్దార్ వై. శ్రీనివాస్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అలాగే 18 సంవత్సరాలు దాటిన యువత ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు.



అంగన్‌వాడీల్లో పౌష్టికాహారం : సూపర్వైజర్ జయప్రద

నవతెలంగాణ-చిట్యాల

బాలింతలకు, పిల్లలకు అంగన్వాడి సెంటర్‌లో పౌష్టికాహారాన్ని అందుతుందని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూపర్వైజర్ జయప్రద అన్నారు. గురువారం మండలంలోని ఇలేటి రామయ్య పల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. గర్భిణులు, బాలింతలు జిల్లా కలెక్టర్ ఇచ్చిన కుర్చీలలో కూర్చొని అంగన్వాడి భోజనం చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అంగన్వాడీ సెంటర్లో పౌష్టికాహారం దొరుకుతుందని దీనిని సద్వినియం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్‌కు టీచర్స్ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ ప్రతిభ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చని రాష్ట్ర ప్రభుత్వం : బీజేపీ

నవతెలంగాణ-చిట్యాల

బీఆర్ఎస్ ప్రభుత్వం ఎలక్షన్ ముందు ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని చిట్యాల మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం ముందు భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం చేపట్టి తాసిల్దార్ సుమన్‌కు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. బిజెపి మండల అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకొని స్వరాష్ట్రంలో పేద బడుగు బలహీన వర్గాలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి కేసీఆర్ ప్రభుత్వం కుటుంబ పాలన రాష్ట్రంలో కొన సాగుతుందని అన్నారు. ఇటీవల చేసిన రుణమాఫీ వల్ల రైతులకు ఒరిగిందేమీ లేదని లక్ష రూపాయలు రుణమాఫీ చేస్తే ఇంట్రెస్ట్‌లకే పోతుందని అన్నారు. ఎలక్షన్లో ఓట్లు దండుకోవడం కోసమే ఏదో తూతూ మంత్రంగా రుణమాఫీ చేసి గహలక్ష్మి పథకం ద్వారా ప్రజలను మరోసారి మోసం చేయడానికి కేసీఆర్ మెగా ప్లాన్ వేశారని ప్రజలు గమనించాలని కోరారు. రాష్ట్ర సాధన సందర్భంగా రాష్ట్రం ఏర్పడితే నిధులు నియామకాలు నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు మెండుగా వస్తాయని సబ్బండవర్ణాలు ఏకమై రాష్ట్ర సాధనలో పాల్గొని రాష్ట్రాన్ని సాధించడం జరిగిం దన్నారు. అనంతరం ఉద్యమ పార్టీ రాజకీయ పార్టీగా ఏర్పడి తెలంగాణ రాష్ట్రాన్ని దోచుకుంటూ పేద ప్రజా నీకానికి తీవ్ర అన్యాయం చేస్తున్నారని పేర్కొన్నారు కేసీఆర్ ఇచ్చిన హామీల్లో రైతు రుణమాఫీ సంపూ ర్ణంగా చేయలేదని పేర్కొన్నారు. నిరుద్యోగ భృతి దళి తులకు మూడెకరాల భూమి దళిత బంధు లాంటి హామీలను విస్మరించి కుటుంబ పాలన కొనసాగిస్తూ రాష్ట్రంలో నియంత పాలన కొనసాగుతుందని



ఎద్దేవా చేశారు. ఇటీవల అధిక వర్షాల కారణంగా పంట నష్టపోయిన రైతు లను ఇప్పటివరకు సర్వే చేయకుండా రోడ్లను మర మ్మత్తులు చేపట్టలేదన్నా రు. రానున్న ఎన్నికల్లో తెలంగాణ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల రఘు బిజెపి సీనియర్ నాయకులు గుండ సురేష్ మండల ఉపాధ్యక్షులు గజనాల రవీందర్ సాదా సదానందం యువమోర్చా మండల అధ్యక్షులు మైదం శ్రీకాంత్, మండల ఉపాధ్యక్షులు ఆవుల ఐలయ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి : బీజేపీ

నవతెలంగాణ - ములుగు

ముఖ్యమంత్రి కేసీఆర్ 2014,2018 ఎన్నికల సందర్భంగా రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని బీజేపీ జిల్లా అధ్యక్షులు చింతలపూడి భాస్కర్ రెడ్డి డిమాండ్ చేశారు. ములుగు మండల కేంద్రంలో మండల అధ్యక్షులు ఇమ్మడి రాకేష్ ఆధ్వర్యంలో గురువారం మండల ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించారు. భాస్కర్ రెడ్డి హాజరై మాట్లా డుతూ రాష్ట్రంలో కల్వకుంట్ల చంద్రశేఖర రావు 2014, 2018 ఎన్నికల సందర్భంగా అనేక హామీ లు ఇచ్చి విస్మరించారన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి డబుల్ బెడ్ రూము ఇస్తామని మోసగించాడన్నారు. నీళ్ల నిధులు నియమాకల నినాదాలతో లక్షలాది మంది పోరాటం చేసి తొలి మలి దశ ఉద్యమంలో ప్రాణ త్యాగం చేస్తే నేడు నోటిఫికేషన్లు లేవన్నారు. తెలంగాణ వస్తే ప్రతి ఒక్కరికి ఉద్యోగ అవకాశాలు ఉంటాయని ఇంటింటికి ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పిన కేసీఆర్ ఉద్యోగ నోటిఫికేషన్లు వేయకుండా వేసిన అప్లికేషన్లకు కోర్టుల చుట్టూ తిప్పుకుంటూ నిరుద్యో గులను నానా అవస్థలకు గురి చేస్తున్నదన్నారు. దళితులకు మూడు ఎకరాల భూమి కేటాయిస్తానని చెప్పి నేటి వరకు కూడా మూడు ఎకరాల భూమిని కేటాయించని సీఎం కేసీర్ వెంటనే గద్దె దిగాలని డిమాండ్ చేశారు. లేదంటే రాష్ట్ర ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతామని అన్నారు. బీజేపీ భారతీయ జనతా పార్టీకి ఓటు వేసి అధికారంలోకి రావడమే లక్ష్యంగా పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నగరపు రమేష్ జిల్లా



కార్యదర్శి శిలమంతుల రవీంద్ర చారి జిల్లా అధికార ప్రతినిధి దొంతిరెడ్డి వాసుదేవా రెడ్డి జిల్లా కార్యాలయ కార్యదర్శి చల్లూరి మహేందర్, చింతలపూడి కొండరెడ్డి కిషన్ మోర్చా జిల్లా అధ్యక్షులు జినుకల కష్ణరావు, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దొంతి రెడ్డి రాకేష్ రెడ్డి, యువమోర్చా జిల్లా అధ్యక్షులు కొత్త సురేందర్ యువమోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సానుకొమ్ము హరీష్ రెడ్డి, జిల్లా కార్యదర్శి కల్లపు ప్రవీణ్ మండల ప్రధాన కార్యదర్శి కోయిల కవిరాజ్, మండల నాయకులు మొగిలి పాల్గొన్నారు.

జనక్ ప్రసాద్‌కు కాంగ్రెస్ టికెట్ ఇవ్వాలి : ఐఎన్టీయూసీ

మల్లిఖార్జున ఖర్గేకు లేఖ



నవతెలంగాణ -కోల్‌బెల్ట్

కాంగ్రెస్ అధిష్టానం రామగుండం అసెంబ్లీ టికెట్ సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ (ఐ ఎన్ టి యు సి) సెక్రటరీ జనరల్ జన ప్రసాద్ కు కేటాయించాలని ఐఎన్టీయూసీ భూపాలపల్లి బ్రాంచ్ ఉపాధ్యక్షులు జోగ బుచ్చయ్య ఆధ్వర్యంలో ఏఐసీసీ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గేకు లేఖ రాశారు. ఈ సందర్భంగా జయశంకర్ జిల్లా కేంద్రంలోని ఐఎన్టీయూసీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బుచ్చయ్య మాట్లాడుతూ జనక్ ప్రసాద్ కోల్ బెల్ట్ ప్రాంతమైన రామగుండంలో ఒక బలమైన నాయకుడని, కార్మికుల సంక్షేమం కోసం అనునిత్యం పాటుపడే వ్యక్తిని, తను జేబీసీసీఐ సభ్యుడు, ఐ ఎన్ టి సి జాతీయ కార్యదర్శి మాత్రమే కాకుండా 15,000 మంది శాశ్వత ఉద్యోగులు, 15వేల మంది కాంట్రాక్ట్ కార్మికులు, 1,20,000 మంది కార్మిక కుటుంబాల ఓటర్లు తన అభ్యర్థిత్వాన్ని కోరుకుంటున్నారని, కాంగ్రెస్ అధిష్టానం ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని జనక్ ప్రసాద్ కు అసెంబ్లీ సీట్ కేటాయించాలని లేఖలో పేర్కొన్నారు. జనక్ ప్రసాద్ నిబద్ధత గల వ్యక్తిని, అతను ఇటీవల ఉద్యోగులకు 19 శాతం వేతన పెంపుదలతో పాటు రాబోయే 1500 కోట్ల ఏరియర్స్ పంపిణీ చర్చల్లో భాగస్వామ్యుడని, ఐఎన్టియుసికి మార్గదర్శకత్వం వహిస్తున్న డాక్టర్ జి.సంజీవరెడ్డి మద్దతు జనక్ ప్రసాద్ ప్రయత్నాలకు ఉందని , తెలంగాణలోని 119 అసెంబ్లీ స్థానాలకు గాను ఐఎన్టియుసి విభాగం నుండి బలమైన నాయకుడైన జనప్రసాద్ కు ఒక్క స్థానం తప్పక కేటాయించాలని డిమాండ్ చేశారు. రామగుండం విషయానికి వస్తే టౌన్ లో 87% మంది కార్మికులు వారి కుటుంబీకులే ఉన్నారని అది ఐ ఎన్ టి యు సి, కాంగ్రెస్ కు కలిసి వచ్చే అవకాశం అని, గత అసెంబ్లీ ఎన్నికలలో జనక్ ప్రసాద్ అవిశ్రాంత కృషి వల్ల 12 అసెంబ్లీ నాలుగు లోక సభ నియోజకవర్గాలను కలిగి ఉన్న కోల్ బెల్ట్ ప్రాంతంలో ఏడు స్థానాలను గెలుచుకోవడం గమనించాలని గుర్తు చేశారు. కోల్ బెల్ట్ ప్రాంతంలో జనక్ ప్రసాద్ కు మంచి పట్టు ఉందని, అంతేకాక ఐ ఎన్ టి యు సి ప్లీనరీలో రాహుల్ గాంధీ అసెంబ్లీ, పార్లమెంటు స్థానాలలో ఐఎన్టీయూసీకి సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చిన విషయాన్ని జ్ఞప్తికి తెచ్చారు. అన్ని విషయాలను దృష్టిలో పెట్టుకొని కోల్ బెల్టులో బలమైన, మంచి పట్టు ఉన్న నాయకుడైన జనక్ ప్రసాద్ కు సీటు కేటాయించాలని లేఖలో డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఐఎన్టీయూసీ కేంద్ర కమిటీ సభ్యులు రాజేందర్, నాయకులు లక్ష్మీనారాయణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.





మాజీ మంత్రి అజ్మీర చందూలాల్ సేవలు చిరస్మరణీయం

సర్పంచ్ ఇస్లావత్ మౌనిక వినోద్

నవతెలంగాణ-గోవిందరావుపేట

దివంగత మాజీ మంత్రి అజ్మీర చందూలాల్ సేవలు చిరస్మరణీయం అని బాలాజీ నగర్ సర్పంచ్ ఇస్లావత్ మౌనిక వినోద్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో దివంగత మాజీ మంత్రి అజ్మీర చందూలాల్ 69వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. 163 వ జాతీయ రహదారి వెంట బస్టాండ్ సమీపంలో కార్యకర్తల సందడిలో కేక్ కట్ చేసి పంచుకున్నారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వినోద్ మాట్లాడుతూ నేడు మండలంలో అడుగడుగునా ప్రతి వీధిలోను సిసి రహదారులు ఉన్నాయి అంటే అది చందులాల్ పుణ్యమే అని అన్నారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం కంటే ముందు నుండి మండలంతో బంధుత్వ పరంగా రాజకీయపరంగా అనుబంధం ఉందని అన్నారు. దానిలో భాగంగానే తన రాజకీయ జీవితంలో ఎమ్మెల్యేగా ఎంపీగా మంత్రిగా మండలానికి ఎనలేని సేవలందించారని అన్నారు. నేడు చందులాల్ మన మధ్య లేకపోయినా చందూ లాల్ హయాంలో జరిగిన పనులు మనకు పదేపదే గుర్తుకు వస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టిఆర్ఎస్ నాయకులతో పాటు చందులా ల్ డాక్టర్ ప్రహ్లాదుల అభిమానులు పాల్గొన్నారు.

ఘనంగా మంత్రి చందూలాల్ జయంతి

దివంగత నేత మాజీ మంత్రి అజ్మీర చందులాల్ 69వ జయంతి వేడుకలను మండలం లోని చల్వాయి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు నాం పూర్ణ ఆధ్వర్యంలో గురు వారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్య సిబ్బందితోపాటు పలువురు పేదలకు చీరల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చల్లై గ్రామ కమిటీ అధ్యక్షుడు నామ్ పూర్ణ అధికార ప్రతినిధి భూ రెడ్డి మధుసూదన్ రెడ్డి. సీనియర్ నాయకులు మెట్టు అంతి రెడ్డి, గింజుపల్లి వెంకట్రావు, గూడూరి శ్రీనివాసరావు, కొంపెల్లి కష్టారెడ్డి దర్శనాల సంజీవ, బై కాని ఓదేలు, రేండ్ల శ్రీను. చుక్క గట్టయ్య. సామరామిరెడ్డి. గోదా కనక య్య, కందికొండ శ్రీను, పేర బోయిన రమేష్. ధరావత్ రంజిత్ కుమార్, బొడిగ రఘు, విజయ్, గోద కనకయ్య, కంకణాల కనకయ్య, వనుకూరి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

వైద్య సేవలను వినియోగించుకోవాలి

జిల్లా వైద్యాధికారి ఆలం అప్పయ్య



నవతెలంగాణ-ఏటూరు నాగారం ఐటిడిఏ

ఉచిత వైద్య శిబిరాలను రైబంధం గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వైద్యాధికారి ఆలం అప్పయ్య తెలిపారు. ఏటూరు నాగారం మండలంలోని చిన్నబోయినపల్లి సబ్ సెంటర్ పరిధిలోని రాయబంధం గ్రామంలోకొన్ని రోజుల క్రితం మమత 8 అనే బాలిక విష జ్వరంతో మృతి చెందగా మరో కొంతమంది జ్వరాలతో బాధపడు తున్నట్లు అందిన సమాచారం మేరకు అప్పయ్య వైద్య బృందంతో గురువారం గ్రామానికి వెళ్లి గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ వైద్యాన్ని అందించారు. సందర్భంగా అప్పయ్య గ్రామస్తులతో మాట్లాడుతూ భయపడాల్సిన అవసరం లేదని గ్రామంలో సానిటేషన్‌తోపాటు అందరికీ మెరుగైన ఆరోగ్య పరీక్షలు చేసి నాణ్యమైన మందులను అందిస్తామని ప్రజలు భయపడవద్దని తెలిపారు. మరో అబ్బాయి ఉంగయ్య జ్వరం నుంచి కోలుకున్నాడని, ఆరోగ్యంగా ఉన్నట్లు గుర్తించామన్నారు. ఇన్‌చార్జి ఏఎంవో దుర్గారావు సహా తన వైద్య బృందాన్ని వెంటబెట్టుకొని గ్రామంలోని ప్రతి ఇంటి ఇంటిని సందర్శించి, లార్వా పెరుగుదల, ఇంటి చుట్టూ పరిసరాలను పర్యవేక్షించామన్నారు. ఈ క్రమంలో గ్రామంలోని వీధుల వెంట, ఇంటి పరిసరాలలో చాలావరకు గడ్డి మొలిసి ఉండడం, వీధుల వెంట ఇండ్ల చుట్టూ ప్రక్కల నీరు నిలిచి ఉండడంతో, లార్వా వద్ధి చెంది దోమలు పుట్టడాన్ని గమనించామన్నారు. వెంటనే గ్రామపంచాయతీ సిబ్బందిని పిలిపించి వీధుల వెంట బ్లీచింగ్ పౌడర్ చల్లించినట్లు తెలిపారు. నీరు నిల్వ ఉన్నచోట థీమో పాస్ మందును పిచికారి చేయించామన్నారు. అలాగే గ్రామంలో సోడి రాజు కుమార్తె శాంతి 5 సంవత్సరాల పాపా మలేరియా పాసిటివ్ ఉండటాన్ని గుర్తించినట్లు తెలిపారు. 108 అంబులెన్సు ద్వారా ములుగు జిల్లా ఆసుపత్రికి తీసుకువచ్చి మెరుగైన ట్రీట్మెంట్ పొందాలని ఆదేశిస్తూ పండ్లు తినిపించడానికి రూ. 500ల నగదు కుటుంబానికి అప్పయ్య అందజేశారు.

జలగలంచ గొత్తికోయ గూడానికి కరెంట్, మిషన్ భగీరథ నీళ్లు అందించాలి

చైర్మన్‌కు వినతి పత్రం అందజేత

సమస్య పరిష్కరిస్తాం : చైర్మన్ నాగజ్యోతి



నవతెలంగాణ -తాడ్వాయి

మండలంలోని తాడ్వాయి గ్రామ పంచాయితీ పరిధిలోని జలగలంచ గొత్తికోయ గూడానికి కరెంట్, మిషన్ భగీరథ నీళ్ల అందివ్వాలని జలగలంచ గూడెం వాసులు జడ్పీ చైర్మన్ కు గురువారం వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా ములుగు చైర్మన్ బడే నాగజ్యోతి మాట్లాడుతూ ఉన్నత అధికారులతో మాట్లాడి, వచ్చేవిదంగా కృషి చేస్తానని జిల్లా చైర్మన్ బడే నాగజ్యోతి బరోసానిచ్చారు. జలగలాంఛ గుత్తి కోయ గ్రామంలో 36 కుటుంబాల ఆదివాసి ప్రజలు నివాసం ఉంటున్నారని, నేటికి వారికి కరెంట్, మంచినీటి వసతులు లేకపోవడంతో అధికారులకు ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎన్నిసార్లు చెప్పినా వారి మొర ఎవరు ఆలకించలేదని, జలగలంచ వృత్తి కోయ ఆదివాసి గిరిజనలు జడ్పీ చైర్మన్ కు ఫోన్ చేసి మొరపెట్టుకున్నారన్నారు. తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టె ప్రతి సంక్షేమ పథకాలను అందించే విదంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. జిల్లా చైర్మన్ బడే నాగజ్యోతికి జలగలంచ గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు.

ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి దిష్టి బొమ్మ దహనం



నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు ఏమైందని నిరసిస్తూ మండల కేంద్రంలో వేల్పుల రాజ్కుమార్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు కార్యక్రమంలో పాల్గొన్న ప్రాంత కార్య సమితి సభ్యులు వేల్పుల రాజు కుమార్ మాట్లాడుతూ %ఎశ్రీఖ% 2018 ఎన్నికల్లో చిట్యాల లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తా అని హామీ ఇచ్చి ఐదు సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటివరకు డిగ్రీ కళాశాల ఊసే లేదని అన్నారు. జిల్లాలో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో నియామకమైన ఉద్యోగులను తొలగించి ఆయన అనుచరులకే ఇప్పించాలని చూస్తున్నాడని ఆరోపించారు. చిట్యాల టెకుమట్ల మండలం లో ఇసుక దందా చేస్తూ అనే ప్రజల ప్రాణాలు తీస్తున్నారని వెంటనే ప్రభుత్వ డిగ్రీ కళాశాల, నియోజకవర్గంలో నెలకొన్న విద్యారంగ సమస్యలు పరిష్కరించకపోతే రానున్న రోజుల్లో ఎమ్మెల్యే క్యాప కార్యాలయం ముట్టడి చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శివ చరణ్,స్టాలిన్,రాకేష్, రాహుల్, వెంకటేష్, శ్రీకాంత్‌తోపాటు, తదితరులు పాల్గొన్నారు..



ప్రభుత్వ విద్యను ప్రోత్సహించాలి

తీన్మార్ మల్లన్న టీం రాష్ట్ర కమిటీ సభ్యులు, ములుగు జిల్లా ఇన్‌చార్జి అచ్చునూరి కిషన్

నవతెలంగాణ- ములుగు

ప్రభుత్వ విద్యను ప్రోత్సాహించాలని తీన్మార్ మల్లన్న టీమ్ లక్ష్యం ప్రతి పేదవారికి ఉచిత విద్య, వైద్యం, సత్వర న్యాయమే ఏకైక మార్గంగా ముందుకు వెళ్తుందనీ తీన్మార్ మల్లన్న టీం రాష్ట్ర కమిటీ సభ్యులు, ములుగు జిల్లా ఇన్చార్జి అచ్చునూరి కిషన్ తెలిపారు.ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ను మర్యాద పూర్వకంగా గురువారం తీన్మార్ మల్లన్న టీమ్ రాష్ట్ర కమిటీ సభ్యుడు, ములుగు జిల్లా ఇంఛార్జీ అచ్చునూరి కిషన్ కలిశారు. జిల్లాలోని గట్టమ్మ దేవాలయం వద్ద గల ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు నూతనంగా వచ్చిన ప్రిన్సిపాల్ కొప్పుల మల్లేశం ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కిషన్ మాట్లాడుతూ అంత్యత విద్యా ప్రమాణాలు, ఉన్నతమైన విద్యార్హతలు, అనుభవం కలిగిన అధ్యాపకులు ఉన్న విద్యా వ్యవస్థ ప్రభుత్వ విద్యా లయాలు. కావున రాబోయే విద్యార్థి లోకం అంత ప్రభుత్వ విద్యను సద్విని యోగం చేసుకుని అనుభవం గల ఉపాధ్యాయులు, అధ్యాపకులచే విద్యనభ్యసించి ప్రభుత్వ విద్యాలయాలను ప్రోత్సాహించాలన్నారు. భవిష్యత్తులో ఉన్నతమైన స్థాయిలో ఉండాలని తెలిపారు. మారుతున్న ఆర్థిక పరిస్థితులను బట్టి కార్పొరేట్ విద్యా సంస్థలకు స్వస్తి చెప్పి, తల్లిదండ్రులకు భారం కాకుండా ప్రభుత్వ విద్యను ప్రోత్సాహించి సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



పార్టీ బలోపేతానికి కృషి చేయాలి : బీజేపీ

నవతెలంగాణ- కాటారం

బీజేపీ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కషి చేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి అన్నారు. కాటారం మండల కేంద్రంలోని బిజెపి పార్టీ ఆఫీసులో నాలుగు మండల స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చంద్రుపట్ల సునీల్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా సునీల్ రెడ్డి మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల దష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరు కష్టపడి పని చేయాలని అన్నారు. గ్రామ, మండల స్థాయి కమిటీలను పూర్తిస్థాయిలో వేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. రాబోయే ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగరడం ఖాయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ మల్క మోహన్ రావు, జిల్లా కోశాధికారి దుర్గం తిరుపతి, బొమ్మన భాస్కర్ రెడ్డి, పిల్ల మరి సంపత్, సిరిపురం శ్రీమన్నారాయణ, నిరంజన్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి రంజిత్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

భూపాలపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నరసింహారావు



నవతెలంగాణ-గణపురం

భూపాలపల్లి నూతన మార్కెట్ కమిటీ చైర్మన్ గా గణపురం మండల బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు పొలుసాని లక్ష్మి నరసింహారావును నియమిస్తూ గురువారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. గణపురం మండలం బంగ్లా పల్లి గ్రామానికి చెందిన లక్ష్మీనరసింహారావు గతంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షునిగా పనిచేస్తూ భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి కుడి భుజంగా ఉన్నాడు. ఎమ్మెల్యే గండ్ర కాంగ్రెస్ పార్టీ నుండి టిఆర్ఎస్ పార్టీలోకి వెళ్లడంతో ఆయనతోటే ఈయన కూడా వెళ్ళాడు. అప్పటి టిఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు దీవి ప్రసాద్ నాయుడు గుండె పోటుతో మృతి చెందడంతో ఆయన స్థానంలో బిఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షునిగా లక్ష్మీ నరసింహారావును నియమించారు అప్పటినుండి టిఆర్ఎస్ పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం పనిచేసిన లక్ష్మీనరసింహారావుకు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు వరంగల్ రూరల్ జడ్పీ చైర్మన్ జ్యోతి ఆశీస్సులతో ముఖ్యమంత్రి కేసీఆర్, కేటీఆర్, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి, జిల్లా మంత్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

చిట్యాల మార్కెట్ కమిటీ చైర్మన్‌గా కొడారి రమేష్



నవతెలంగాణ చిట్యాల

చిట్యాల మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా కొడారి రమేష్ ను నియామకం చేసినట్లు ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి ప్రకటించారు గురువారం వెలువడిన వివరాల ప్రకారం జిల్లా స్థాయిలో వివిధ మార్కెట్ కమిటీ చైర్మన్గా నియామకంలో భాగంగా మొగుళ్ళపల్లి మండలం ఇసిపేట గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ నాయకులు కోడారి రమేష్‌ను నియామకం చేసినట్లు తెలిపారు. వైస్ చైర్మన్ గా కూర మైపాల్ రెడ్డి నియామకమయ్యారు. తమ నియామకం పట్ల కృషిచేసిన మండల జిల్లా టిఆర్ఎస్ నాయకులకు కార్యకర్తలకు ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన సునిత



నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

మొగుళ్ళ పల్లి మండలం తహసీల్దార్‌గా జాలి సునీత గురువారం బాధ్యతలు స్వీకరించారు. హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలో డిప్యూటీ తహశీల్దార్‌గా విధులు నిర్వహించిన సునీత పదోన్నతిపై మొగుళ్ళ పల్లి తహశీల్దార్‌గా వచ్చారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది డిటి వేణుగోపాల్, అర్ ఐ సురేందర్ రెడ్డి, రమేష్ లు నూతన తహశీల్దార్ కు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మండలంలోని ప్రజలకు సేవలందించేందుకు ముందుంటానని ప్రజల అవసరాలకనుగుణంగా, రెవెన్యూ సమస్యల పరిష్కారానికి, ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా కృషి చేస్తానన్నారు.



వరద బాధితులకు వంట పాత్రలు, వస్తువులు పంపిణీ

నవతెలంగాణ -తాడ్వాయి

ఇటీవల విస్తారంగా కురిసిన వర్షాలకు జంపన్న వాగు అభివృద్ధికి మిస్సయిలైన ఊరట్టం గ్రామపంచాయతీ పరిధిలోని ఊరట్టం, కన్నెపల్లి, కొత్తూరు గ్రామాల్లోని 150 వరద బాధిత కుటుంబాలకు గురువారం హైదరాబాద్ లోని అకౌంట్స్ జనరల్ కేంద్ర కార్యాలయం ఉద్యోగులు నడిపే స్వచ్ఛంద సంస్థ చేయూత ఫౌండేషన్ ద్వారా పంపిణీ చేశారు. చేయూత ఫౌండేషన్ కార్యదర్శి అభిషేక్ మాట్లాడుతూ వరదలను మీడియా లో చూసి, ములుగు ఎమ్మెల్యే సీతక్క సోషల్ మీడియా లో వీడియోలు చూసి వంట పాత్రలు గిన్నెలు బోళ్ళు పంపిణి చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో ములుగు ఎంపీటీసీ మావురపు తిరుపతి రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవిచందర్, సీతక్క యువసేన జిల్లా అధ్యక్షులు చేర్ప రవీందర్, అకౌంట్స్ జనరల్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

నూతన తాసిల్దార్ లక్ష్మిరాజయ్య ప్రత్యేక పూజలు



నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ మండలం నూతన తాసిల్దార్ లక్ష్మిరాజయ్య గురువారం శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామివారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేయగా అనంతరంవేద పండితులు ఘనంగా సన్మానించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆయన వెంట రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

రైతుల ఖాతాల్లో రుణమాఫీ జమ

పీఏసీఎస్ చైర్మన్ సల్ల తిరుపతయ్య

నవతెలంగాణ-మహాదేవపూర్

తేది 11.12.2018 లోపు మహాదేవపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం నందు లక్ష రూపాయల లోపు పంట రుణం తీసుకున్న 186 మంది రైతులకు మొత్తం రూ 74,07,616 రైతుల రుణ ఖాతాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జమచేయడం జరిగిందని పీఏసీఎస్ చైర్మెన్ చల్ల తిరుపతయ్య తెలిపారు. కేసీఆర్ రైతు పక్షపాతి అని రైతు రుణమాఫీ ద్వారా మరొమారు నిరూపించుకున్నారన్నారు. ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు, వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, జయశంకర్ భూపాలపల్లి జిల్లా జెడ్పీ చైర్ పర్సన్ జక్కు శ్రీహరి శిని రాకేష్, పెద్దపల్లి జెడ్పీ చైర్ పర్సన్ పుట్ట మధుకర్‌కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. గురువారం సింగల్ విండో కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మహాదేవ పూర్ పాలకవర్గం తరపున కృతజ్ఞతలు తెలిపారు. డైరెక్టర్లు ఇబ్రహీం సుధాకర్ సిఓ రాజబాబు ఉన్నారు.

అభిషేకం రుసుం చెల్లింపుల నిర్ణయం

నవతెలంగాణ-మహాదేవపూర్

మండల పరిధి కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవస్థానంలో శ్రావణ మాసం సందర్భంగా గురువారం నుండి నెల రోజులు స్వామి వారికి ప్రాతఃకాలంలో నిర్వహించు మహాన్యాస పూర్వక రుద్రాభిషేకంలో భక్తుల గోత్ర నామాలతో అభిషేకం చేపించుకొనుటకు అభిషేకానికి రుసుం రూ.5,116, కుంకుమార్చనకు రూ.2,116గా నిర్ణయించినట్టు దేవస్థానం చైర్మన్ లింగంపల్లి శ్రీనివాసరావు, ఈవోమహేష్ పాలకవర్గ సభ్యులు ప్రకటనలో తెలిపారు. భక్తులు శ్రావణ మాసం నెలలో ఏదైనా ఒక్క రోజు ప్రత్యేకంగా అభిషేకం చేసుకోవచ్చుచని, ఈ అవకాశంను గ్రామస్తులు, భక్తులు వినియోగించుకోవాలని వారు కోరారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత ఒకరిపై కేసు నమోదు

నవతెలంగాణ చిట్యాల

అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రక్టర్ను పట్టుకొని ఒకరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై జె రమేష్ గురువారం తెలిపారు. మండలంలోని నవాబుపేట గ్రామం నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న పప్పు శ్రీను చెందిన ట్రాక్టర్లను పట్టుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఏలాంటి అనుమతి పత్రాలు లేకుండా ఇసుక రవాణా చేస్తే చట్టపైన చెర్లెలు ఉంటాయని ఎస్సై రమేష్ హెచ్చరించారు. తనిఖీలో పోలిస్ సిబ్బంది నవీన్, సిద్దార్ద పోలీసులు పాల్గొన్నారు

పేకాట ఆడుతున్న 9 మంది పై కేసు నమోదు

నవతెలంగాణ-గణపురం

మండల కేంద్రంలో పాత తహసిల్దార్ ఆఫీస్ ప్రాంతం లో పేకాట ఆడుతున్న 9మందిని పట్టుకొని వారి నుండి 8000 రూపాయలను స్వాధీనపరచుకొని వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై సాంబమూర్తి తెలిపారు బుధవారం రాత్రి పక్కా సమాచారంతో పేకాట శిబిరంపై దాడులు చేసి తొమ్మిదిమందిని అదుపులోకి తీసుకున్నట్లు ఆయన తెలిపారు మండలంలో ఎవరైనా పేకాట ఆడినట్లయితే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకొని కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. పేకాట ఆడిన వారిలో శ్రీపతి బిక్షపతి, పల్నాటి రాజు, వంకుడోత్ సతీష్, మునిగంటి రజనీకాంత్. ఎడ్ల మల్లేష్. పావుశెట్టి లక్ష్మణ్, దుర్గం సదానందం, దేవ సురేష్, తిప్పని సారయ్య ఉన్నట్లు ఎస్ఐ తెలిపారు.


ఎస్వీపీ కింద కార్యకలాపాలు పగడ్బందీగా చేపట్టాలి

18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలి

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నవతెలంగాణ - ములుగు

సిస్టమాటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్టోరల్ పార్టిసిపేషన్ (ఎస్వీఈఈపి) ప్రోగ్రామ్ కింద కార్యకలాపాలు, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించే దిశగా పగడ్బందీగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రాబోయే ఎన్నికల సందర్భంగా సంబంధిత ఈఆర్ఓ, ఏఈఆర్ఓస్, బిఎల్ఓ సూపర్వైజర్స్ తో ఎస్వీఈఈపి ప్రోగ్రాం పై సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు ఓటర్ నమోదు పై అవగాహన కల్పించాలని అదేవిధంగా ఓటు వేయడానికి మోటివేట్ చేయాలని, ఈవీఎంలపై నైతిక విలువలతో ఓటింగ్ పై అవగాహన కార్యక్రమాలు ప్రణాళిక బద్ధంగా చేపట్టాలన్నారు. ఎస్ఎస్ఆర్ 02, తేదీ ఆగస్ట్ 21 నుండి స్టార్ట్ అవుతుందని జిల్లాలో ఉన్న విద్యా సంస్థలలో ప్రత్యేక ఎలక్టోరల్ క్లబ్స్ ఏర్పాటు చేయాలని, ఓటరు ప్రాముఖ్యత పై విస్తత ప్రచారం కల్పించాలని, 01 అక్టోబర్ 2023 నాటికి యువత ఎవరైతే 18 సంవత్సరాలు నిండి ఉన్నారో(01 అక్టోబర్ 2005 కి ముందు జన్మించినవారు) వారికి ఓటు హక్కు కల్పించే విధంగా కాలేజీ వారిగా లిస్టు ప్రిపేర్ చేసుకుని వారు చదువుకునే



కాలేజీలోనే ఆన్లైన్లో దరఖాస్తు చేసుకునేలా చర్యలు చేపట్టాలన్నారు. క్షేత్రస్థాయిలో పంచాయతీ సెక్రెటరీ, బూత్ లెవెల్ ఆఫీసర్స్, విలేజ్ ఆర్గనైజేషన్ మహిళలు సమన్వయంగా పనిచేస్తే ఎన్నికలకు సంబంధించిన అన్ని పనులు పూర్తి చేయవచ్చు అన్నారు.నూతన ఓటరు నమోదు అంశంలో లింగ నిష్పత్తి తక్కువ కాకుండా ప్రత్యేక శ్రద్ధ వహించి నూతన మహిళా ఓటర్ల నమోదు విస్తతంగా జరిగేలా చూడాలని అన్నారు. ట్రాన్స్ జెండర్ వాటర్స్ పై దష్టి పెట్టాలన్నారు. అర్హత గల ప్రతి ఒక్క ఓటర్ ను ఎన్రోల్మెంట్ చేయాలన్నారు. అలాగే పిల్లలకు మాక్ పార్లమెంట్ కండక్ట్ చేయాలని ఎతికల్ ఓటింగ్ గురించి అవగాహన కల్పించాలని ఈవీఎం ద్వారా ఓటు హక్కు నమోదు గురించి కూడా తెలియపరచాలన్నారు. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఓటరు టర్న్ ఔట్ పెరిగే దిశగా అవగాహన కార్యక్రమాల నిర్వహణకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని, ప్రజలలోకి ఎన్నికల కమీషన్ సందేశం విస్తతంగా వెళ్ళే విధంగా వినూత్న రీతిలో ప్రచారం చేయాలని అన్నారు. జిల్లాలో చదువుకున్న విద్యార్థుల జాబితా ఆగస్టు 19 లోపు అందించాలని, ప్రైవేటు విద్యాసంస్థల్లో చదువుకున్న విద్యార్థుల వివరాలు సైతం అందించాలని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటుహక్కు కల్పించే దిశగా పకడ్బందీ చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ ప్రైవేట్ విద్యా సంస్థల్లో పనిచేస్తున్న సిబ్బంది టీచర్లు ఓటర్లుగా నమోదు చేసుకున్నారా లేదో పరిశీలించాలని, ఓటరుగా నమోదు చేసుకొని పక్షంలో వెంటనే నమోదు చేసి ఓటర్ ఐడి కార్డులు అందించే దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఆగస్టు 19న ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు జిల్లా కేంద్రం లో ఉదయం ఓటర్ ప్రాముఖ్యతను వివరిస్తూ ఐ ఓట్ ఫర్ షుర్ అనే నినాదానికి ప్రచారం కల్పిస్తూ 5కే రన్ నిర్వహించాలని, 5కే రన్ లో పాల్గొనేందుకు సమీప గ్రామాల నుంచి యువత వచ్చే విధంగా ప్రోత్సహించాలని కలెక్టర్ పేర్కొన్నారు. అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఓటరు టర్న్ ఔట్ పెంచేందుకు అనుసరించే వ్యూహం, చేపట్టే కార్యక్రమాలపై నివేదిక సమర్పించాలని అన్నారు. సామాజిక మాధ్యమాల్లో విస్తత ప్రచారం కల్పించాలని, గ్రామీణ ప్రాంతాల్లో స్థానిక పరిస్థితుల కనుగుణంగా ప్రచారం చేపట్టాలని అన్నారు.రెండవ విడత ఓటర్ జాబితా సవరణలో భాగంగా డ్రాఫ్ట్ ఓటరు జాబితా విడుదల కంటే ముందు రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించాలని, రెండవ ఓటరు సవరణ షెడ్యూల్ పై సమాచారం అందించాలని, ఆగస్టు 21న విడుదల చేస్తామని, సెప్టెంబర్ 19 లోపు అభ్యంతరాలు, నూతన ఓటరు నమోదు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని అన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ డి. వేణుగోపాల్, డిఆర్ఓ కె సత్యపాల్ రెడ్డి,డిపిఓ వెంకయ్య, డిడబ్లుఓ ప్రేమలత, డిపిఆర్ఓ రఫీక్, తహశీల్దార్లు ఎన్. విజయ భాస్కర్, ఖాజా మొయినోద్దీన్, వీరాస్వామి, రమాదేవి, కలెక్టరేట్ ఎన్నికల సూపరింటెండెంట్ మజర్ అలీ, డీటీ విజయ్ కుమార్, అనీజ్ ఫాతిమా, బిఎల్ఓ సూపర్వైజర్స్ తదితరులు పాల్గొన్నారు.

గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పని పనిచేయాలి

కాంగ్రెస్ జిల్లా ఎస్సి సెల్ అధ్యక్షులు దాసరి సుధాకర్

నవతెలంగాణ-గోవిందరావుపేట

సీతక్క గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు సైనికుల వలె పనిచేయాలని కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు దాసరి సుధాకర్ పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయం లో జిల్లా ఎస్.సి.సెల్ ప్రధాన కార్యదర్శి దీకొండ కాంతారావు ఆధ్వర్యంలో ఎస్సి సెల్ మండల అధ్యక్షుల సమావేశం జరిగింది ఈ సమావేశానికి సుధాకర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. అణగారిన వర్గాల ఆశాజ్యోతి, పేదల పెన్నిధి, కష్టాల్లో ఉన్న ప్రతి మనిషికి సహాయం చేసే మానవతవాది సీతక్క ని, వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో మంచి మెజారిటీతో గెలిపించాలని కోరారు. కష్ట కాలంలో ప్రజలకు అండగా నిలబడి, తనకు తోచిన సహాయం చేస్తూ, ప్రజల మన్ననలు పొందిన ఏకైక వ్యక్తి నిత్యం పని చేసే నాయకురాలు దొరకడం మన అదష్టమని ఇంకో నాలుగు నెలలు మనందరం కష్టపడి సీతక్కని గెలిపించాలని కోరారు. ప్రజల కష్టాల్లో ఉన్నప్పుడు, ప్రభుత్వాలు కూడా సహాయం చేయకుండా ఉన్న సమయంలో కూడా, కరోనా కాలంలో ప్రాణాలను సైతం లెక్క చేయకుండా, ప్రజల అవసరాలను తీర్చిన గొప్ప మనిషి సీతక్క అని, పేద ప్రజల ఆకలిని ఎరిగిన నాయకురాలు అని, అలాంటి సీతక్క గారిని గెలిపించుకునే బాధ్యత మనందరిపైన ఉందని అన్నారు. వరదల వల్ల ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరిగినా ప్రభుత్వం పట్టించుకోలేదని, కానీ సీతక్క మాత్రం ప్రతి క్షణం ప్రజల కోసం పరితపించి ప్రభుత్వాలు ఆదుకోవాలని డిమాండ్ చేస్తూనే, వారికి నిత్యావసర సరుకులు అందించి, వరదల వల్ల నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం అందించాలని కోరారని, ప్రజల కష్టాల్లో ఉన్నప్పుడు రాని ప్రభుత్వాలు ఎందుకు అని



ప్రశ్నించారు. మానవత్వానికి నిలువెత్తు రూపం సీతక్క గారని, ఒక పేద కుటుంబంలో పుట్టి తన కష్టాన్ని నమ్ముకుని పేరు,ప్రఖ్యాతులు సంపాదించుకున్న వ్యక్తి అని, సేవాభావంతో ముందుకు సాగుతున్న వ్యక్తి తనని అన్నారు. కావున దళితులందరూ ఏకమై సీతక్క గెలుపే ప్రధాన ఎజెండాగా పని చేయాలని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లాలోని ఎస్.సి.సెల్ మండల అధ్యక్షులు మట్టేవాడ తిరుపతి, మైస ప్రభాకర్, పడిదల సాంబయ్య, తాడ్వాయి వావిలాల రాంబాబు, పల్లికొండ యాదగిరి, కర్నే సత్యం, సునార్కని రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

రాక్షస పాలన కొనసాగిస్తున్న బీఆర్ఎస్

నవతెలంగాణ-గణపురం



రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీ రాక్షస పాలన కొనసాగిస్తుందని రానున్న ఎన్నికల్లో ఆ పార్టీకి ప్రజలు తగిన బుద్ధి చెబతారని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎరుకల గణపతి అన్నారు. గురువారం తహసిల్దార్ కార్యాలయం ముందు బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు జిట్టబోయిన సాంబయ్య ఆధ్వర్యంలో ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన పేదలకు డబుల్ బెడ్రూం ఇండ్లు, బిసి బంధు, దలితబంధు,కొత్త రేషన్ కార్డులు,దళితులకు 3ఎకరాల భూమి, కొత్త పింఛండ్లు ఆరోగ్య శ్రీ పథకం, కేజీ ఊరు టూ పీజీ విద్య, తదితర పథకాలను అందరికీ ఇవ్వాలని డిమాండ్ చేశారు 2014 నుండి కెసిఆర్ తెలంగాణ సేంట్ మెంట్ తో గెలుస్తూ ప్రజలను అన్ని రకాలుగా మోసం చేస్తూ కేవలం వారి కుటుంబం మాత్రమే వేలకోట్లు రాష్ట్ర సంపధను దోచుకుందన్నారు. రాబోయే ఎన్నికలలో బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దింపి తెలంగాణ లో బీజేపీ అధికారం లోకి వస్తుందని జోస్యం చెప్పారు. అనంతరం డిప్యూటీ తహసిల్దార్ వినయ్ కుమార్‌కు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మంద మహేష్,బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి దుగ్గశెట్టి పున్నం చందర్. బీజేవైఎం మండల అధ్యక్షుడు ఆకుల శ్రీనివాస్. మహిళా మోర్చా అధ్యక్షురాలు బొల్లం అరుణ. సోషల్ మీడియా ఇన్చార్జ్ రాజకుమార్. సోషల్ మీడియా ఇన్చార్జ్ జెట్టి శివ సిరికొండ రామారావు. బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు ఆసం సురేష్. నాయకులు సందీప్. వీరేష్. మచ్చ వేణు. శివకష్ణ. చెలుమల ప్రవీణ్. తదితరులు పాల్గొన్నారు.

ములుగులో ఘనంగా గిరిజనుల సాంప్రదాయ పండుగ తీజ్

జిల్లా గ్రంధాల సంస్థ చైర్మన్, ఫీజుఉత్సవాల గౌరవ అధ్యక్షులు గోవింద్ నాయక్

నవతెలంగాణ -ములుగు

గిరిజనుల సాంప్రదాయ పండుగ తీజ్ అని జిల్లా గ్రంధాల సమస్య చైర్మన్,తీజ్ ఉత్సవాల గౌరవ అధ్యక్షులు గోవింద్ నాయక్ అన్నారు.ఈ ప్రపంచంలోనే ఏ తెగకు లేని ప్రత్యేకతలు బంజరా తెగకు ఉన్నదనీ,వారి భాష, వేషాధారణ,సంస్కతి, సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు చాలా ప్రత్యేకంగా ఉంటాయన్నారు.అలాగే వారు జరుపుకునే పండుగల్లో ప్రత్యేకమైనదని తీజ్ పండుగ తీజ్ పండుగ చాలా మటుకు బతుకమ్మ పండుగ లాగానే జరుపుకుంటారన్నారు. తీజ్ పండుగను బంజారులు పవిత్రమైన భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారు.తీజ్ పండుగను 100 సంవత్సరాల క్రితం



ఏ ఆచారాల ప్రకారం పూర్వపు పండుగను చేశారో ఈరోజుల్లో కూడా అదే ఆచారాలను బంజారులు పాటిస్తున్నారు.తీజ్ అంటే మొలకలు,మొలకెత్తిన నారును తీజ్ అంటారని, పెళ్లి కానీ ఆడపిల్లలు తొమ్మిది రోజులు ఉపవాసం ఉంటూ,పచ్చని పైరు(గోధుమ నారును) పూజించే సంస్కతి గిరిజనులందరి ఉంటుందని, పైరు చల్లగా ఉండాలని దేవతలను పూజిస్తూ నియమనిష్టలతో, భక్తి శ్రద్ధలతో దేవతలను వేడుకుంటారు. తీజ్ పండుగ ఎందుకు జరుపుతారంటే వర్షాలు బాగా పడాలని,వేసిన పంటలు బాగా పండాలని, తండా మరియు గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. మేరమ్మ యాడి, సేవాలాల్ మహారాజ్ ఆశీస్సులు అందరికి ఉంటాయని అన్నారు. కార్యక్రమంలో తీజ్ కమిటీ అధ్యక్షులు అంగోత్ వినాయక్,కుమార్ పాడియా,కోశాధికారి పాడ్య రవి,ఉపాధ్యక్షులు రమేష్,సర్ధార్, రాహుల్,రవి,కిషన్ రవికాంత్ కులపెద్దలు సమ్మలు,బాలు,దేవ్ సింగ్,సోమా, జయరాం, సర్వన్ కుమార్,రాజు,శంకర్, మోతిలాల్,మోహన్, సమ్మయ్య, రాజారాం, రవి,స్వామిదాస్,రమేష్, ఆడపడుచులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

విచారణ జరిపి కేసు నమోదు చేయాలి

నవతెలంగాణ- చిన్నగూడూరు

పీడీఎఫ్ బియ్యం రవాణా చేస్తు దొరికిన వాళ్లను విచారణ జరిపి కేసు నమోదు చేయాలని డోర్నకల్ నియోజకవర్గ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గునిగంటి కమలాకర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బుధవారం రాత్రి సమయంలో పక్కా సమాచారంతో పోలీసులు రైడ్ చేసి పీడీఎఫ్ బియ్యాన్ని పట్టుకొని పోలీస్ స్టేషన్ తీసుకెళ్లారు. అధికార పార్టీ నాయకుల అండదండలతో అక్రమ వ్యాపారం చేస్తున్న వాళ్లపై ఎస్సై సంతోష్ కుమార్ విచారణ జరిపి వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మరబోయిన వేంకటేశ్వర్లు, సూదగని నగేష్, గుగులోత్ బిక్కు నాయక్, ఆధామ్, శ్రీనివాస్, ఉప్పలయ్య జీవన్ కిరణ్, సుధాకర్, శ్రీను, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

పీహెచ్ సి ఆకస్మిక తనిఖీ

నవతెలంగాణ- నెల్లికుదురు

మండల కేంద్రంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆకస్మిక తనిఖీ నిర్వహించినట్లు జిల్లా వైద్యాధికారి డాక్టర్ అంబరీష తెలిపారు మండల కేంద్రంలోని వైద్యశాలలో గురువారం రికార్డులను పరిశీలించి వైద్య సిబ్బందికి తగు సూచనలు ఇచ్చే కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాథమిక వైద్యశాల లోకి వచ్చే రోగులను సక్రమంగా వారికి సేవలు అందించాలని మరియు వారి సమస్యను అడిగి తెలుసుకుని వారికి అవసరపడే మందులు అందించాలని అన్నారు అంతే కాకుండా వైద్యశాల పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకొని విధుల నిర్వహణలో వైద్య సిబ్బంది పూర్తిస్థాయిలో విధులు నిర్వహించాలని అన్నారు వైద్యశాల సంబంధించిన సమస్యలు ఏమైనా ఉన్నాయా అని సంబంధిత డాక్టర్ వంశీకష్ణ అడిగి తెలుసుకున్నారు అనంతరం సంబంధిత రికార్డులను పరిశీలించి సంతప్తి వ్యక్తం చెందినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తొర్రూర్ డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ మురళీధర్ , స్థానిక వైద్యాధికారి డాక్టర్ వంశీకష్ణ , సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాస్, స్టాఫ్ నర్స్ పద్మావతి , ఫార్మసిస్ట్ పద్మారాణి , ఏఎన్ఎంలు సిబ్బంది సుభాన్ అలీ భాస్కర్ పాల్గొన్నారు.

పాఠశాలకు మైక్ సెట్ వితరణ



నవతెలంగాణ-పెద్దవంగర

మండల పరిధిలోని బొమ్మకల్లు జెడ్పీ ఉన్నత పాఠశాలకు గురువారం రోటరీ క్లబ్ వరంగల్ వారి ఆర్థిక సహకారంతో మైక్ సెట్, విద్యార్థులకు టై, బెల్ట్, బ్యాడ్జీలను వితరణ చేశారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎండీ రహమాన్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో రోటరి క్లబ్ వరంగల్ అధ్యక్షుడు మామిడాల రమేష్ బాబు, ఉపాధ్యక్షుడు అనంతుల కుమారస్వామి మాట్లాడుతూ.. రోటరీ క్లబ్ ప్రపంచవ్యాప్తంగా 200 పైగా దేశాల్లో సేవా కార్యక్రమాలు చేపడుతుందన్నారు. విద్యార్థులు ప్రాథమిక స్థాయి నుండి ఇతరులకు సహాయం చేసే గుణాన్ని అలవర్చుకోవాలని అన్నారు. పట్టుదల, క్రమశిక్షణతో చదివి విద్యార్థులు సమాజంలో ఉన్నత స్థాయిని అధిరోహించాలని ఆకాంక్షించారు. దాతల సహాయం కోసం కషి చేసిన ఉపాధ్యాయుడు భాస్కర్, రోటరీ క్లబ్ ప్రతినిధులను పాఠశాల ఉపాధ్యాయ బందం అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కష్ణ, సురేష్, రమేష్ బాబు, భాస్కర్, అమర్, విద్యార్థులు పాల్గొన్నారు.

డోర్నకల్ లో కాషాయ జెండా ఎగరవేయడం ఖాయం



నవతెలంగాణ-నరసింహులపేట/దంతాలపల్లి

డోర్నకల్ లో కాషాయ జెండా ఎగరవేయడం ఖాయమని డోర్నకల్ నియోజకవర్గ భాజపా అభ్యర్థి బానోతు ప్రభాస్ నాయక్ అన్నారు. గురువారం దంతాలపల్లి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ యూత్ విభాగం నాయకులు భాజపా పార్టీలోకి డోర్నకల్ నియోజకవర్గ ఆశావాహ అభ్యర్థి బానోత్ ప్రభాస్ నాయక్ ఆధ్వర్యంలో సుమారు 20 మంది కార్యకర్తలను మహబూబాబాద్ బిజెపి జిల్లా అధ్యక్షుడు వద్దిరాజు రామచంద్రరావు పార్టీ కండువా కప్పి, పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. వీరందరినీ పూర్తిగా భారతీయ జనతా పార్టీలోకి సాదరంగా ఆహ్వానిస్తున్నామని చెప్పుకొచ్చారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ మోడీ నాయకత్వంలో, అన్ని రంగాలలో దూసుకుపోతున్నామని పేర్కొన్నారు. అనంతరం భాజపా నియోజకవర్గ బాధ్యులు బానోతు ప్రభాస్ నాయక్ మాట్లాడుతూ.. రాబోయే ఎన్నికల్లో డోర్నకల్ అసెంబ్లీలో, తెలంగాణలో భారతీయ జనతా పార్టీ జెండా ఎగరవేయడం ఖాయమని తెలిపారు. ఈ రాష్ట్రంలో జరుగుతన్న అవినీతి-అక్రమాలు, భూ కబ్జాల, గుండా రాజకీయాల ప్రభుత్వాన్ని కూకటి వేళ్లతో పెకిలించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ప్రతి కార్యకర్తను తాము అన్ని విధాల ఆదుకునేందుకు సిద్ధంగా ఉన్నామని, కార్యకర్తలు భయపడవలసిన అవసరం లేదన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి చీకటి మహేష్ గౌడ్, డోర్నకల్ అసెంబ్లీ కన్వీనర్ తాడ పూర్ణచందర్ రెడ్డి, దంతాలపల్లి మండల ప్రధాన కార్యదర్శి దుండి మురళి, నాయకులు అల్లం సాయికుమార్, రాణి రెడ్డి, బీజేపీ మోర్చాల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం గుడిసెలలో ఘనంగా తీజ్ ఉత్సవాలు

నవతెలంగాణ -మహబూబాబాద్



మహబూబాబాద్ పట్టణంలో కొరివి రహదారులు సిపిఎం ఆధ్వర్యంలో వేసిన పేదల గిరిజన గుడిసెలలో గిరిజనుల పండుగ తీజ్ ఉత్సవాలు ఘనంగా నిర్వహించినట్లు గిరిజన సంఘం జిల్లా నాయకులు భానోత్ వెంకన్న నాయక్,భానోత్ సీతారాం నాయక్, మలోతు కిషన్ తెలిపారు గురువార జరిగిన కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా నాయకులు, భానోత్ వెంకన్న నాయక్ పాల్గొని మాట్లాడుతూ, మానుకోట పట్టణంలో గిరిజనులు వేసుకున్న గుడిసెలకు పట్టాలు ఇవ్వాలని, గహలక్ష్మి పథకం అమలు చేయాలని, గిరిజనులకు ఇల్లు ఇళ్ల స్థలాలు ఇచ్చి ఆదుకోవాలని వారన్నారు మానుకోట జిల్లాల్లో అత్యధికంగా గిరిజన నివసిస్తున్నారని అటువంటి గిరిజన ప్రాంతంలో కనీసం గిరిజన సమస్యను పరిష్కారం చేయడంలో స్థానిక అధికారులు ప్రజా ప్రతినిధులు విఫలమయ్యారని వారన్నారు ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు మలోతు కిషన్ నాయక్, భానుతు అనిల్, విట్టల్, దేవత్ శివ, భానుతు బుజ్జి బాయ్, ప్రమీల,రాందాస్, ప్రసాద్, అచ్చమ్మ,తదితరులు పాల్గొన్నారు.

అట్టడుగు వర్గాలకు నాయకత్వం ఇచ్చిన మహెూన్నత వ్యక్తి చందులాల్

నవతెలంగాణ-కొత్తగూడ

అట్టడుగు వర్గాలకు నాయకత్వ లక్షణాలను అలవర్చిన మహెూన్నతమైన వ్యక్తి దివంగత మాజీ గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అజ్మీర చందులాల్ అని టిఆర్ఎస్ మండల అధ్యక్షులు కొమ్మనబోయిన వేణు కొనియాడారు. దివంగత మాజీ గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అజ్మీర చందులాల్ జయంతిని పురస్కరించుకొని గురువారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ములుగు జిల్లా ఏర్పాటులో తనదైన ముద్రను వేసి ప్రతిపక్షాలకు ఊహకందని రీతిలో జిల్లాను అభివద్ధి పథంలో నడిపించిన నాయకుడు చందులాల్ అని కొనియాడారు. అనంతరం ఏజెన్సీ మండలాలకు చందులాల్ చేసిన సేవలను స్మరించుకుంటూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో మండల అధికార ప్రతినిధి బానోతు జవహర్ లాల్ నెహ్రూ, మండల పార్టీ నాయకులు ఆంగోతు నరేష్, బోడ స్వామి నాయక్, దారం సమ్మయ్య, పసుల గట్టయ్య, సిరిగిరి సురేష్, పొగుళ్లపల్లి ఎంపిటిసి సదానందం, పోగులపల్లి మాజీ సర్పంచ్ బానోత్ వీరన్న, తదితరులు పాల్గొన్నారు.

ముచ్చటగా మూడోసారి ముత్తిరెడ్డికే

నవ తెలంగాణ-బచ్చన్నపేట

వర్గాలుగా చీల్చి బచ్చన్నపేట మండల బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేయవద్దని సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు గంగం సతీష్ రెడ్డి కోరారు. గురువారం మండల కేంద్రంలోని వేడుక మందిరంలో మండల పార్టీ నాయకులు కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడుతూ 2001 నుండి మండలంలోని టిఆర్ఎస్ కార్యకర్తలు నాయకులు ఒక కుటుంబం గా మెదిలారని రేపు జరగబోయే జనరల్ ఎలక్షన్ లో కూడా ఒకే కుటుంబం లాగా ఉండి అధిష్టానం నిర్ణయం మేరకు నడుచుకుంటామని తెలిపారు. కానీ కొందరు ఇక్కడి కార్యకర్తలకు నాయకులకు ఫోన్లు చేసి తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని అలా ఎవరు కూడా ఇక్కడి నాయకులకు గాని కార్యకర్తలకు గాని ఫోన్లు చేయడం ఆపాలన్నారు. 2009 నుండి ఇక్కడి నియోజకవర్గ బాధ్యతలు నిర్వహిస్తూ పార్టీని బలోపేతం చేసిన ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి రెండు దఫాలుగా పిసిసి అధ్యక్షుడిని 30 వేల నుండి 50 వేల ఓట్ల మెజారిటీతో మట్టి కర్పించారని గుర్తు చేశారు. ఈసారి కూడా బచ్చన్నపేట మండల పార్టీ అతనికి పూర్తి బాధ్యత ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు ఎంపీటీసీలు వార్డ్ మెంబర్లు కార్యకర్తలు పాల్గొన్నారు.

కార్మిక వర్గాన్ని వంచించిన మోడీ

నవ తెలంగాణ-మహబూబాబాద్

కేంద్రం లో ఆర్ ఎస్ ఎస్, బీజేపీ మోడీ ప్రభుత్వ తొమ్మిదేళ్ళ పాలన,ప్రజలను, కార్మిక వర్గాన్ని నిత్యం కష్టాలు,కన్నీళ్లు,బాధలకు గురి చేసి వంచిందని,మోడీకి అత్యంత సన్నిహితులు, ఆప్తులు బడా కార్పోరేట్ లేనని ఐ ఎఫ్ టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.జనార్ధన్, జిల్లా ప్రధాన కార్యదర్శి హెచ్.లింగ్యా లు ఆరోపించారు. గురువారం మహబూబాబాద్ జిల్లా కేంద్రం బట్టు అంజయ్య (సురేష న్న)భవన్ లో ఐ ఎఫ్ టి యు జిల్లా కమిటీ సమావేశం జిల్లా అద్యక్షులు పర్వత కోటేశ్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జనార్ధన్, లింగ్యా మాట్లాడుతూ,(, ఐ ఎఫ్ టి యు జాతీయ కమిటీ ఇచ్చిన పిలుపు లో భాగంగా ఆగస్టు 21 నుండి 27 వరకు పెద్ద ఎత్తున ప్రచార క్యాంపెయిన్ నిర్వహించాలని.ఆగస్టు 29 నాడు హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద జరిగే, ఐ ఎఫ్ టి యు మహా ధర్నాను, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్,స్కీమ్ వర్కర్ లు,అసంఘటిత రంగ కార్మికులు,ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు ఎండి జబ్బర్ జిల్లా నాయకులు తెల బోయిన లక్ష్మయ్య సయ్యద్ నిజాముద్దీన్ పిన్నోజుచంద్రమౌళి తేలబోయిన కష్ణ సజ్జనపుసరస్వతి తదితరులు పాల్గొన్నారు.

సమాన పనికి సమాన వేతనం చెల్లించాలి

నవతెలంగాణ-కొత్తగూడ

కస్తూర్బా పాఠశాలల ఉపాధ్యాయులను రెగ్యులరైజ్ చేస్తూ సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని టిఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ కే యాకుబ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం టిఎస్ యుటిఎఫ్ మండల కమిటీ ఆధ్వర్యంలో పోగులపల్లి, ఓటాయి, వేలుబెల్లి, పోలారం, సాదిరెడ్డిపల్లి, ఎదుల్లపల్లి, కొత్తగూడ పాఠశాలలను సందర్శించి సభ్యత్వ క్యాంపెయిన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిఆర్సి కమిటీ వేసి ఐఆర్ ప్రకటించాలన్నారు. సిపిఎస్ విధానాన్ని తక్షణమే రద్దు చేయాలని, ఉపాధ్యాయుల బదిలీలు వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలని లేనియెడల టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో దశల వారి ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మల్కం వీరస్వామి, గౌరవ అధ్యక్షులు ఈసం నరసింహారావు, టిఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షులు తురుస శ్రీరాములు, ప్రధాన కార్యదర్శి వజ్జ సుభాష్, కోశాధికారి పూనెం రామచందర్ తదితరులు పాల్గొన్నారు.

విధుల్లో చేరిన తహసీల్దార్

నవతెలంగాణ-నెల్లికుదురు



నెల్లికుదురు మండల నూతన తహసిల్దార్ గా గురువారం విధుల్లో చేరినట్లు నూతన తాసిల్దార్ కోడి చింతల రాజు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనుమకొండ జిల్లాలోని వేలేరు మండల లో డిప్యూటీ తాసిల్దారుగా విధులు నిర్వహించి పదోన్నతి పై ఈ నెల్లికుదురు మండలానికి తహసిల్దారుగా విధులు చేపట్టినని తెలిపారు కార్యాలయానికి వచ్చే ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరించే దిశగా ముందుకు సాగుతాను అని అన్నారు ఈ మండల ప్రజలు మండల అభివద్ధికి కషి చేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ఆఫీస్ సిబ్బంది ఉన్నారు.

మధ్యంతర భృతిని ప్రభుత్వం వెంటనే ప్రకటించాలి

నవతెలంగాణ-మహబూబాబాద్

మధ్యంతర భృతి 20 శాతం ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని టీఎస్ యుటిఎఫ్ జిల్లా ఆడిట్ కమిటీ సభ్యుడు బి హరినాయక్ కోరారు , గురువారం స్థానిక గర్ల్స్ హైస్కూల్లో మండల కమిటీ అధ్యక్షులు జి సంజీవ అధ్యక్షతన సమావేశము జరిగినది. ఈ సమావేశములో పెండింగ్ డి ఏ లను ప్రకటించాలని, నూతన పిఆర్సి కమిషన్ను వెంటనే నియమించాలని, టీఎస్ యుటిఎఫ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినది, ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి, కే శ్రీనివాస్, కుమార్, రాంజీ, పి ప్రసాద్, షబ్బీర్, జే ప్రసాద్, పి లక్ష్మయ్య పాల్గొన్నారు.

వేంకటేశ్వర చారికి ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

పి ఆర్ టి యు ఎస్ కేసముద్రం మండల అధ్యక్షులు బీరం జనార్దన్ రెడ్డి ప్రధాన కార్యదర్శి గోపాల శ్రీధర్ ఆధ్వర్యంలో ఎంపీపీ ఎస్ ఇనుగుర్తిలో పనిచేస్తున్నటువంటి ఉపాధ్యాయుడు వెంకటేశ్వర చారి అనారోగ్యానికి గురైన సందర్భంలో అతని వైద్య ఖర్చుల నిమిత్తం కేసముద్రం పిఆర్టియు మండల ఉపాధ్యాయుల సహకారంతో అతనికి 92,500 ఆర్థిక సహాయాన్ని వైద్య ఖర్చులు నిమిత్తం అందజేయడం జరిగినది. ఈ సహకార కార్యక్రమంలో భాగస్తులైన ప్రతి ఒక్క ఉపాధ్యాయునికి మండల శాఖ పక్షాన ప్రత్యేక కతజ్ఞతలు తెలియజేయడమైనది. ఈ కార్యక్రమంలో మండల నోడల్ అధికారి వివిధ స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎంలు జగన్మోహన్ రెడ్డి , వెంకటేశ్వర్లు ,శాంత కుమారి , విజయ సుశీల ,యాదగిరి , ఫారుక్ , రాజేందర్ మండలంలోని ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది భవిష్యత్తులో కూడా పిఆర్టియు సంఘం నిర్వహించే ప్రతి కార్యక్రమంలో పాలుపంచుకోవాలని మండల అధ్యక్షులు బీరం జనార్దన్ రెడ్డి ప్రధాన కార్యదర్శి గోపాల శ్రీధర్ కోరడం జరిగింది.

ఓటరు ఐడీ కార్డు కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేస్తున్నారా తస్మాత్ జాగ్రత్త

ఎస్పీ శరత్ చంద్ర పవార్

నవ తెలంగాణ-మహబూబాబాద్

ప్రస్తుతం ఓటర్ ఐడీ కార్డు కి సంబంధించిన మోసాలు వెలుగులోకి వస్తున్నవి అని ఎస్పీ శరత్ చంద్ర పవర్ తెలిపారు భారత ఎన్నికల సంఘం వెబ్సైట్ ప్రకారం ఓటరు %క్ష్మీణ% కార్డుకు సంబంధించిన ఆన్లైన్ దరఖాస్తును సమర్పించేటప్పుడు ప్రజలు ఎటువంటి ఛార్జీలు చెల్లించాల్సిన అవసరం లేదు. కానీ కొన్నిఅనధికారిక ప్రైవేట్ వెబ్సైట్లు డబ్బులకు బదులుగా ఓటర్ ఐడీకార్డు సంబంధిత సేవలను అందుబాటులోకి తెచ్చాయి అన్నారు . ఈ వెబ్సైట్ ద్వారా ఓటర్ ఐడీకార్డులను తయారు చేసి, రెన్యువల్ చేస్తాననే సాకుతో ప్రజలను మోసం చేస్తున్నారు అన్నారు. కాబట్టి ఓటరు కార్డులకు సంబంధించిన ముఖ్యమైన మరియు అధికారిక సమాచారం కోసం ఎన్నికల సంఘం ఈసీఐ యొక్క అధికారిక వెబ్సైట్, (ఈసీఎల్.జీవోవి.ఇన్) సందర్శించగలరు లేదా ఓటరు హెల్ప్లైన్ నంబర్ (1950) కి కాల్ చేయగలరు అన్నారు. ఓటర్ ఐడీ కార్డు పేరుతో మిమ్మల్ని ఎవరైనా మోసం చేసి డబ్బులు అడిగితే వెంటనే వారు చేసిన అనధికారిక పోస్టులు లేదా ప్రకటనల లింక్స్ స్క్రీన్‌షాట్ తీసి 1930 కి ఫోన్ చేయడం ద్వారా గాని లేదా డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.సైబర్‌క్రైం.జీవోవి.ఇన్ వెబ్సైట్లో లాగిన్ అయ్యి గాని లేదా సైబర్ క్రైమ్ పోలీసులకు సమాచారం ఇచ్చి మీ ఫిర్యాదు నమోదు చేయగలరు అని తెలిపారు.

డాక్టర్ సుధాకర్‌రావుకు ఆరోగ్యశ్రీ ట్రస్ట్ చైర్మన్ నియామకం పట్ల హర్ష వ్యక్తం

నవతెలంగాణ- నెల్లికుదురు

నిస్వార్ధంగా వైద్య వత్తిలో సేవలు అందించడమే కాకుండా నాటి నియోజకవర్గమైన చెన్నూరు ప్రజలకు ఎమ్మెల్యేగా సేవలందించిన డాక్టర్ నెమరుగోమ్ముల సుధాకర్ రావును సీఎం కేసీఆర్ గుర్తించి రాష్ట్ర ఆరోగ్యశ్రీ ట్రస్ట్ చైర్మన్ గా నియామకం చేయడం పట్ల ప్రజలు హర్ష వ్యక్తం ప్రకటిస్తున్నారని ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు. వ్యక్తిగత సహాయకులు బత్తిని అనిల్ గౌడ్ అన్నారు డాక్టర్ నెమరుగమ్ముల సుధాకర్ రావు చైర్మన్ గా నియామకమైన సందర్భంగా హైదరాబాదులోనిఆయన స్వగహంలో గురువారం కలిసి పూల బొకే అందించి శాలువాతో ఘనంగా సత్కరించే కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ తెలంగాణ మలిదశ ఉద్యమంలో వైద్యులను ఏకతాటిపైకి తీసుకువచ్చి ఉద్యమంలో మమేకం చేసిన ఘనత ఆయనకే దక్కిందని అన్నారు. ఈ నియోజకవర్గమే కాకుండా ఇతర ప్రాంతాల నుంచి వైద్యపరంగా ఏం సహాయం కావాలన్నా హైదరాబాదులో ఉండి ప్రతి ఒక్కరికి తన వంతు కషి చేశారని అన్నారు అంతేకాకుండా ప్రజల సమస్యలు ఏమున్నా తన దష్టికి వస్తే వెంటనే పరిష్కారం అయ్యే దిశగా కషి చేసిన వ్యక్తి అని అన్నారు. పార్టీ అభివద్ధికి ఆయన ఎంతగానో కషి చేసి ఈ నియోజకవర్గంలో నిలబడ్డ అభ్యర్థికి పూర్తిస్థాయిలో మద్దతు తెలిపి ఆయన గెలుపు లక్ష్యంగా ముందుకు సాగినందుకు మరియు వైద్యరంగంలో పార్టీ అభివద్ధికి కషి చేసినందుకు సీఎం ఆయన గుర్తించి ఆయనకు ఆరోగ్యశ్రీ ట్రస్ట్



పదవి కట్టబడడం పట్ల మా ప్రాంత ప్రజలు మరియు మేము హర్ష వ్యక్తాన్ని తెలుపుతున్నామని అన్నారు ఆ సేవలు ప్రతి ఒక్కరికి ఇంకా పూర్తి స్ధాయిలో అందేలా కషి పార్టీ అభివద్ధికి ఇంకా మా వంతు కషి చేస్తామని అన్నారు.

సర్దార్ సర్వాయి పాపన్న ఆశయాలను ప్రతి ఒక్కరు కొనసాగించాలి



నవ తెలంగాణ- నెల్లికుదురు

బహుజన నాయకుడు శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న ఆశలను ప్రతి ఒక్కరు కొనసాగించాలని కల్లుగీత కార్మిక సంఘం మండల అధ్యక్షుడు రాగి పల్లి వెంకన్న ప్రధాన కార్యదర్శి శీలం సత్యానారాయణ సిపిఎం మండల కార్యదర్శి పెరుమాండ్ల తిలక్ బాబు మాజీ సిఐటియు మండల అధ్యక్షుడు పెరుమల్ల బాబు గౌడ్ అన్నారు మండల కేంద్రంలోని సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహానికి కేజీకెఎస్ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న 373 వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బహుజన చక్రవర్తి శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న బహుజనను అందరిని ఏకం చేసి ఒక తాటిపై తీసుకువచ్చి మన సామ్రాజ్యాన్ని సాధించి మన హక్కులను మనమే కాపాడుకోవాలంటే ఆనాడు పోరాటాలు చేశారని అన్నారు అలాంటి గొప్ప వ్యక్తి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు ముందుండి పోరాడాలని తెలిపారు మనం చేసిన పోరాటాల ఫలితం వల్ల ప్రభుత్వం జయంతి ఉత్సవాలను నిర్వహిస్తుందని అన్నారు గౌడ కులస్తులమంతా ఐక్యమత్యం ఉండి మన అభివద్ధికి మన హక్కులను పొందేందుకు కషి చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో కేజీకేఎస్ నాయకులు సుధాకర్ పెరుమాండ్ల వెంకన్న పెరుమాండ్ల శంకర్ మల్లేశం వెంకట స్వాములు గోపగాని యాకన్న గుండ్లపల్లి రాములు సుధాకర్ శ్రీను వివిధ గ్రామాల సొసైటీ అధ్యక్షులు వివిధ గ్రామాల సభ్యులు పాల్గొన్నారు

జిల్లా మైనార్టీ సెక్రటరీ ఆర్గనైజర్‌గా యాకుబలి ఇస్మాయిల్

నవ తెలంగాణ- నెల్లికుదురు

మండలంలోని కాచికల్. గ్రామానికి చెందిన మహమ్మద్ యాకుబ్ అలీ మరియు బ్రాహ్మణకొత్తపల్లి కి చెందిన. మహమ్మద్ ఇస్మాయిల్ కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ సెక్రటరీ ఆర్గనైజర్లుగా నియమించినట్లు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జన్నారెడ్డి భరత్ చంద్రారెడ్డి తెలిపారు గురువారం గురువారం మహబూబాద్ నియోజకవర్గ నాయకుడు డాక్టర్ మురళి నాయక్ తో కలిసి మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఖలీద్ అహ్మద్ వారికి నియామక పత్రాలను అందించే కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభివద్ధికి కషి చేయాలని అన్నారు దీంతో మీకు మరింత బాధ్యత పెరిగిందని ప్రతి ఒక్కరిని కలుపుకొని కాంగ్రెస్ పార్టీ అభివద్ధికి కషి చేయాలని తెలిపారు పార్టీలో చురుకైన వ్యక్తులుగా ఉన్నందున ఈ పదవులను మీకు కట్టబెడుతున్నట్టు తెలిపారు నూతన సెక్రటరీ ఆర్గనైజర్లు మాట్లాడుతూ పార్టీ అభివద్ధికి కషి చేస్తామని అన్నారు గ్రామాలలో ప్రతి ఒక్కరి కలుపుకొని ఏ సమస్య వచ్చినా తక్షణమే అక్కడ ఉండి వారి సమస్యను పరిష్కారం అయ్యేంతవరకు పోరాడుతామని అన్నారు మా నియమకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కతజ్ఞతలు అని తెలిపారు ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని సత్యపాల్ రెడ్డి జిల్లా సెక్రెటరీ కాసం లక్ష్మారెడ్డి పిఏసిఎస్ డైరెక్టర్ బాలాజీ నాయక్. పిఏసిఎస్ డైరెక్టర్ సతీష్. గ్రామ పార్టీ



అధ్యక్షులు. పెరుమాండ్ల మల్లేశం ఇట్ట దేవేందర్ రెడ్డి. సింగారపు సుధాకర్. గుగులోత్ భాస్కర్. చెన్నబోయిన శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

కుష్టు వ్యాధి గ్రస్తుల గుర్తింపు సర్వే

నవతెలంగాణ- తొర్రూర్ రూరల్

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో నిర్వహిస్తున్న లెప్రసీ కేసు డిటెక్షన్ క్యాంపెన్ (యెల్.సి.డి.సి) నాంచారి మడురు లో జరుగుతున్న ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని తొర్రూరు డివిజన్ డిప్యూటీ పారా మెడికల్ ఆఫీసర్ వనాకర్ రెడ్డివిజయ్ కుమార్ సి.హె.చ్.ఓ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూకుష్టు వ్యాధి ని సకాలంలో గుర్తించి నట్లు అవుతె అంగ వైకల్యం రాకుండా కాపాడుకోవచ్చునని తెలిపారు. బహుళ ఓషధ చికిత్స (యం.డి.టి) తో నూటికి నూరు శాతం తక్కువ అవుతుందని జిల్లా వ్యాప్తంగా ఈ నెల 31 వరకు ఇంటింటి సర్వే నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ యన్ యం లు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.



ఎమ్మెస్సార్ ఆశయాలను కొనసాగించాలి



నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

సిసలైన ఉద్యమాల వీరుడు. పోరాటాలకు నిలువెత్తు రూపం ముద్దం శ్రీనివాస్ రెడ్డి అని ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కషి చేయాలని ఎంఎస్ఆర్ ట్రస్టు వ్యవస్థాపకుడు ముద్దం విక్రం రెడ్డి అన్నారు.ఎంఎస్ఆర్ ట్రస్టు, ఏఐటీయూసీల ఆధ్వర్యంలో గురువారం దివంగత కమ్యూనిస్టు నాయకుడు ముద్దం శ్రీనివాస్ రెడ్డి 8వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు.శ్రీనివాస్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం స్ధానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ట్రస్ట్ వ్యవస్థాపకుడు విక్రమ్ రెడ్డి మాట్లాడుతూచివరి శ్వాస వరకు కమ్యూనిస్టుగా బతికిన శ్రీనివాస్ రెడ్డి కార్మికులు, యువత హక్కుల కోసం కడగా పోరాడారని గుర్తు చేశారు.ఆయా రంగాల్లో పనిచేస్తున్న కార్మికులకు వేతనాల పెంపుకై యాజమాన్యాలను ఎదిరించి పోరాడారని, కార్మిక ఉద్యమాన్ని నియోజకవర్గంలో బలోపేతం చేశాడని తెలిపారు.సమాజంలో మార్పు కోసం నిరంతరం పరితపించిన ఉద్యమ నేత ఎంఎస్ఆర్ అన్నారు.శ్రీనివాస్ రెడ్డి జీవితాన్ని అధ్యయనం చేయాలని.. ఆయన చూపిన మార్గంలో రాజకీయాల్లో నూతన ఒరవడిని సష్టించాలని కోరారు.స్వార్థంతో కూడిన నేటి రాజకీయ వ్యవస్థలో నిజాయితీగా రాజకీయాలు చేసి కడిగిన ముత్యంలా ఆయన నిలిచారని గుర్తు చేశారు. ఎన్నేళ్లు బతికామన్నది ముఖ్యం కాదని ఎంతమంది హదయాల్లో స్థానం సంపాదించుకున్నామన్నది ముఖ్యమని, శ్రీనివాస్ రెడ్డి చిన్న వయసులోనే అమరుడైనప్పటికీ ప్రజల గుండెల్లో ఆయన స్థానం పదిలమని తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్మిక నాయకులు విజయ్, లక్ష్మణ్, వీరన్న, మల్లన్న, మహేందర్, సురేష్, ఎల్లయ్య , వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

విద్యా రంగ సమస్యల పరిష్కారం చూపడంలో ప్రభుత్వం విఫలం



నవతెలంగాణ - నర్మెట్ట

జిల్లా వ్యాప్తంగా ఉన్న విద్యా రంగ సమస్యల పరిష్కారం చూపడంలో ప్రభుత్వం విఫలం అయిందని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ధర్మభిక్షం అన్నారు... విద్యా రంగ సమస్యల పరిష్కారం కోసం జిల్లా వ్యాప్తంగా సైకిల్ యాత్ర నర్మేటా కు చేరుకోవడంతో స్థానిక చౌరస్తాలో విద్యార్థులతో ఏర్పాటు చేసిన మీటింగ్ లో పాల్గొని మాట్లాడుతూ యాత్రలలో వచ్చిన సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 21 నా జిల్లా కలక్టర్ కార్యయలయాల ధర్నాలు రాస్తారోకోలు చేపడతాం అని అన్నారు తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు అన్నారు అదే విధంగా ప్రభుత్వం కి విద్యా రంగ సమస్యల పట్ల చిత్త శుద్ది లేదని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు సందీప్ జిల్లా నాయకులు పొదల లవకుమర్ యకాన్న రంజిత్ ఉత్కురి సందీప్ మోహన్ తదితరులు పాల్గొన్నారు